Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

వేంకటశివకవి, గూడూరు

తారాచంద్రీయము

వేజండ్ల, 1923

Record no. 522

Vēṅkaṭaśivakavi, Gūḍūru

Tārācandrīyamu

Vējaṇḍla, 1923

Record no. 522

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

వేంకటశివకవి, గూడూరు.

తారాచంద్రీయము : ఐదంకముల నాటకము / గ్రంథకర్త గూడూరు వేంకటశివకవిగారు.- 1. కూర్పు.- వేజండ్ల : గూడూరు ప్రచురణాలయము, 1923.

4, iii, 91, 3 p. ;23 cm.

Record no. 522

Vēṅkaṭaśivakavi, Gūḍūru.

Tārācandrīyamu : aidaṅkamula nāṭakamu / granthakarta Gūḍūru Vēṅkaṭaśivakavigāru.- 1. kūrpu.- Vējaṇḍla : Gūḍūru Pracuraṇālayamu, 1923.

4, iii, 91, 3 p. ;23 cm.

Record no. 522

35 mm microfilm
Image placement: IA IIA IB IIB
Date filming began:

సారస్వత నికేతనము
వేటపాలెం
పుస్తకము పేరు
గ్రంధకర్త
పుస్తకము సంఖ్య 5671 వర్గ సంఖ్య

8/31
5671

సారస్వత నికేతనము, వేటపాలెము.

గ్రంథ సంఖ్య తరగతి సంఖ్య.

ఇందుక్రింద కడపటిదిగ యున్న తేదీలోపల నీ గ్రంథమును వాపసు చేయవలెను.

16.7.56

6.6.60

894.8181
M3

5671

5671

5671

SREE
TARA CHANDREEYAM.

తారాచంద్రీయము

[ఐదంకముల నాటకము]

5671

గ్రంథకర్త:

బ్రహ్మశ్రీ వైద్యరత్న:

గూడూరు వేంకటశివకవిగారు.

మొదటికూర్పు 1000 ప్రతులు

కృతిభర్త:

శ్రీమాన్ శ్రీమద్గుదిమెళ్ల తి. నలనాచార్యుల అయ్యవార్లంగారు,

శ్రీరంగపురము.

Saraswata Niketanam. Acc. No. Vetapalem.

పబ్లిషర్సు:

గూడూరు ప్రచురణాలయము,

జి. టి. ఆర్. వేజండ్ల,

రజత ముద్రాక్షరశాల, తెనాలి.

1923.

రిజిష్టర్డు కాపీరైట్. వెల రు. 0-14-0.

శ్రీ

శా॥ శ్రీనారీమణి నీలపుష్కరదరాశిన్ వ్రేల్మిన్ గ్రొమ్మించుచం
దానన్ వ్యామదిరన్ బ్రదీప్తమగురత్నస్ఫూర్తిశోభిల్లెడిం
దానన్ భాస్వరముదళ్కులొత్తఁ ద్రిజగత్త్రాణుండు రంగేశుండ
త్యానందంబిగురింప నెప్డుసలనాగ్యాభిఖ్యునిం బ్రోవుతన్ ॥

మత్తకోకిల॥ ఫుల్లపంకజపత్రలోచనుముద్దుపట్టపుదేవియు
త్ఫుల్లపంకజపత్రవైరికిఁ దోడఁబుట్టి వెలుంగు స
త్ఫుల్లపంకజ సౌధరాజిని బొల్పెసంగఁ జరించుసం
ఫుల్లపంకజగంధి నల్లనఁ బ్రోచునిల్లెడ నాయకన్

ఉ॥ శ్రీలుఁడు! ధీమదుజ్జ్వలనశీకృతఖేలుఁడు! వన్యవాక్సుధా
జాలుఁడు! శ్యామతటీకట విశాలుఁడు! శైలవరేణ్యపుత్రికా
బాలుఁడు! శుభ్రవిగ్రహుఁడు! బాలశశాంక కళావతంసుఁడ
శ్లీలవచఃప్రవృత్తిఁ బరిశీలన మాకొసగున్ముదంబునన్ ॥

ఉ॥ కంజదళాయతాక్షి! శుచికంజదళోపమ గాత్రి శుభ్రమా
కంజదళాధిరోహిణి సుకంజదళాయత వక్త్రిసచ్ఛుభో
త్కంజదళోద్భవాస్య వనకంజమునొందిన వాణినాదుహృ
త్కంజమునందునిల్చి పలుకంజను వీయఁగఁ బ్రస్తుతించెదన్ ॥

ఉ॥ ఈయవనీస్థలంబున నహీనయశంబగు భారతంబు రా
మాయణము ప్రచించినమహాత్ముల వ్యాసుని వల్మికోద్భవున్
భాయనిభక్తితోఁ గవితపాదవచోమృత ధారఁ జిల్కఁగాఁ
జేయుమటంచుఁ జిత్తమున శీఘ్రమెసన్నుతులేనొనర్చెదన్ ॥

ఉ॥ వ్యాసనిభుండు సంస్కృతమయామృతరాశికి నీశ్వరుండనా
భాసిలు గాళిదాసకవి వర్యునకున్ బ్రణమిల్లి యాధ్రవి
ద్యాశతపత్రజాతులను. ధన్యులనన్న యసోమయాజులన్
నీసరఁబోననీకఁ బదివేల విధంబులఁ బ్రస్తుతించెదన్ ॥

చం॥ నళినదళాక్షుగీరనగు నాముగవిత్వముఖంబు లోపముల్
గలిగిన సత్కవుల్ గణుతిగా మదినెంచ కుశంచు వేడెదన్
అలిఁగుముదాప్తబంధుఁడు గళంకుడునై యమృతాడ్యుఁడౌటమిన్
గలభువనంబులందునఁ బొగడ్తకు నెక్కి, న చొప్పెఱుంగరే ॥

వ॥ అనియిష్టదేవతాప్రార్థనంబును పూర్వకవిజనస్తోత్రంబును జేసి తారా చంద్రవిలాసంబు నాటకంబుగా నిర్మాణంబుజేయఁదలంచు సమయంబున సమస్త మహీచక్రపాలన కోమలపదారవిందచింత నానువృత్తుండును గుణపకందర్పుండును. శౌర్యకుమారుండును. గాంభీర్యసముద్రుండును. అరికుంజరసింహుండును. ఆక్రాంత సుకవిప్రకరపోషకుండును. వైష్ణవాశీర్వాదప్రవర్ధిష్ణుండును. భారద్వాజగోత్రసంకలితుండును. శ్రీమద్గుదిమెళ్ళ వంశపయఃపారావారరాకాసుధాకరుండును నగు నల నాచార్యుండు.

తే॥ గీ॥ లచ్చితోఁ గల్గినెచ్చెలియెచ్చటుండు?
గాలితో భీమనాముఁడెక్కడఁ జరించు?

వాణితోఁ గూడి బ్రహ్మ నివాసమెచట?
నట్టి శ్రీరంగపురినొక్క యవసరమున ॥

శా॥ గీర్వాణాంధ్రకవిత్వ నైపుణులు నొక్కేనంక నొప్పారభూ
గీర్వాణావళిదీవనల్ సలుపుచొక్కేవంకరంభాదులం
ఘర్వా సేయని వేశ్యలొక్కెడరణ ప్రావీణ్యులొక్కే యెడన్
సర్వజ్ఞుల్ స్వజనాదులొక్కయెడ సాష్టాంబునందుండగన్ ॥

తే॥ గీ॥ ఒకతె వింజామరము వీవ నొకతె విడె
యంబులందివ్వ వేరొక యంబుజాక్షి!
కలపమలద గరాజసకలితుఁడగుచుఁ
గొల్వు దీరెనలన దేశికుఁడు ముదమున ॥

కం॥ అత్తఱిఁ బౌరాణికుల
త్యుత్తమగతి, బహుపురాణసూక్తులు దెల్పన్
జిత్తంబలరఁగ వినుచును.
దాత్తతనొకయుక్తిఁ బన్నిదవ్యతసందన్ ॥

వ॥ అదిరెయ్యద్దియన.

ఆ॥ వె॥ తొంటిరాజులెల్లఁ దొలఁగని కీర్తిని
గృతిముఖంబుచేతఁ దులితముగ
నందిరంచు డెందమానందమింపొందఁ
బిలువఁబంచినన్ను బలికెనిట్లు ॥

సీ॥ అమలచారిత్ర! భోధాయనసూత్ర భారద్వాజగోత్ర సర్వజ్ఞవినుత
పాత్రగూడూరి సుక్షేత్రిమల్లయపుత్ర। చిత్రమాధుర్య కవిత్వనిపుణ
వేంకటశివయాఖ్య వినుమిరలొగిఁ జేయు। తారాశశాంకంబుదనరనిష్ఠ
మాకంకితమొసంగి మహినిశరశ్చంద్రచంద్రి కహారికరిసమయశంబు

తే॥ గీ॥ నెగడఁ బరిమళయుతమయి నెగడుబసిఁడి
రత్నమును గూడురీతి విరాజితముగఁ
గృతికి కర్తవునీవు, నే గృతికిపతిని
గానమాకొక్కఁ గొనసాగఁగా నొనర్చు.

వ॥ అనిబహుమానపూర్వకంబుగా గంధాక్షతలనొసంగి స్వర్ణరత్నభూషణాంబరంబులఁ గట్టనియమించి కర్పూరయుతంబుగాఁ దాంబూలంబొసంగి గారవంబు సేసి నేనపరిమితానంద చిత్తకమలుండనై మదీయవిరచిత కావ్యకాంతామనోహరుండగు గుడిమెళ్ళ నలనాగ్యాభిధానునివంశ క్రమంబభినర్ణించెద.

వంశానుక్రమణిక.

తే॥ గీ॥ శ్రీకరంబగు రంగపురీవిహారుఁ
డైన రంగేశ్వరుని కృపనందియున్న

5671

వైష్ణవులయందు గుడిమెళ్ళ వంశమందు
నల్లనాచార్యుఁడు దయించెనుల్లమలర ॥

కం॥ కీర్తిప్రతాపుఁడెరి సమ
వర్తి సుగుణములకు, నాట పట్టయిమఱిస
ద్వర్తనమున ధరణీస్థలి
వర్తించిన సత్యకీర్తిభావజసముడున్ ॥

కం॥ ఆ తిరుమల నలనార్యుఁడు
పాతివ్రత్యంబునందు భాగ్యమునందున్
సీతారత్నమునకు సరి
యాతరుణీ మణిని జోగమాంబను బొందెన్

తే॥ గీ॥ ఆవధూటికిఁ బెంప్రపారసమితసుగుణ
నిధులు బురుహూతవైభవు లధికయశులు
ప్రేమనిర్వురు బొడమిరి రామదేశి
కుండు, లక్ష్మీనృశింహగురుండు, జగతి ॥

కం॥ ఆమహిములలోనయశ
స్కాముండతి వితరణములఁ గర్ణుఁడు, గాంతిన్
దానునసవైరి, భుజబల
భీముఁడనా రామగురుఁడు ప్రేముడినెగడెన్ ॥

సీ॥ అణిమాదికైశ్వర్యమందుఁ జూడఁగఁ బదిరెండవ రజితగిరీశమూర్తి
ఘనభాగ్యసంపదలను బొడఁగాంచఁగా। విలపిల్లెరెండవవిష్ణుమూర్తి
ధర్మమధర్మంబు నిర్మలమతినెంచి। దాఁజెప్పరెండవధర్మమూర్తి
సత్యవాగ్వైభవసమితికిరెండవ। సత్యహరిశ్చంద్ర చక్రవర్తి

తే॥ యనుచు భూమండలింగల యఖిల జనము
లమితముగ నివ్విధంబుగానను దినంబు
బొగడఁ దీనులయెడఁ గల్పభూజమనఁగఁ
బ్రకటమతితోడ రామదేశికుఁడు వెలసె ॥

వ॥ ఆతనితమ్ముఁడగు లక్ష్మీనృసింహాచార్యుండు

సీ॥ అఖిల వేదాంత విద్యావివేకి పురాణకోవిదుండుత్తమగుణయుతుండు
నాటకాలంకార నైపుణుండసమానుఁడు భయభాషాకవితోజ్వలుండు
పరమార్థముల కొటపట్టగుధర్మశాస్త్రిప్రవీణుఁడు పంచశరసముండు
హరిపద పద్మసేవాపరహృదయుండు బుధజననుతపుణ్యపూరుషుండు

తే-గీ॥ పరమ వైష్ణవమార్గతత్పరుఁడు గీర్తి
ధనుఁడు, వినయసమన్విత ఘనమనీషి,
సుకృతి లక్ష్మీనృసింహదేశికుఁడు, జగతి
వెలసి పెంపొందె పురజనుల్ వినుతిసేయ ॥

సీ॥ ఆరామదేశికుండా రామమతితోడ । భాగ్యసంపదను గోపాలురాణి
వాగ్విశేషములకు వాణిబంభరవేణి । నరశోభనముల కుమారునిరాణి
రూపవిలాస నిరూఢిమన్మథురాణి । శీలమందున నన్వశిష్ఠురాణి
కోమలంబున నలభూమీశ్వరునిరాణి । కల్యాణి! సుశ్రోణి! కంజపాణి! ॥
తే॥ యనఁగ వంశోనభూమణియైనతాయ
మాంబ నింపెందఁ బొంది సహర్ష లీల
నిరువురంతట రంగపురీశుఁ గొల్చి
యతనిదయచేత నిర్వురసుతులఁ గనిరి ॥
తే॥గీ॥ నారసత్కీర్తికాముఁ డారితముగ
నగ్రజన్ముఁడు నల్లనార్యాహ్వయుండు
దీన జనపోషకుండిల దా కర్ణుఁ
డనఁగ, బేరొందెఁ గృష్ణమాచార్యుఁడరయ ॥
చ॥ ఇరవుగధైర్య సంపదన హీనతఁ బెంపగు హేమశైలమున్
నరబలవిక్రమప్రకర । భాగ్యముగల్గిన బాహులేయునిన్
బరమవివేకశీలమునఁ బ్రస్తుతికెక్కు విదేహభూపతిన్
బరిభవమందఁ జేయఁగల పావన శీలురు వీరలిర్వురున్ ॥
సీ॥ అవలీలజయలక్ష్మినందిపెంపొందిన గుదికొళ్ళతిరుమల కులులకెల్లఁ
దలమానికంబన వెలసెనుగుదిమెళ్ళ । కస్తూరిరంగాఖ్యనిస్తులయశుఁ
డుభయభాషాకవితోక్తులందఖిలార్థ । కోవిదుండుత్తమగుణనిధిజయగు—
అఖిలమౌ వేదవేదాంగశాస్త్రపురాణ । కావ్యనాటకములఁగఱపు మేటి
తే॥ అట్టిమహిమునివంశమ్మునారవిశశి
తారకముగాగ వర్ధిల్లఁ దలఁనియచట
దత్తుఁడై నల్లనార్యుండు ధర్మబుద్ధి
రశికశేఖరుఁడను పేరయశముగనెను.
తే॥ వాసవునిచేతి కులిశంబు వాడి పడిన
భోరుకొల్పుచు వారిధి మేరఁ జనిన
ధారుణీదేవితనదగు తాల్మివిడిన
నాడిదప్పడు నల్లనార్యాహ్వయుండు ॥
కం॥ కులశీలములంబుట్టిన
యిలుజారబడినట్టి యింటి కెక్కుడునన్నెన్
జెలువొందఁ దగదే జాలిన
కులసతియగుజానకమ్మఁ గోరి వరించెన్.
కం॥ ఇమ్మహితలమునఁ గలబల్
కమ్మనిగుదిమెళ్ళ వంశఘని సద్గుణబృం
దమ్ముగల నల్లనార్యగృ
హమ్మునసిరిలీలనుండె నతిహర్షముగన్

శ్రీ శ్రీ శ్రీ

పీఠిక

నేరచించిన నాటకములలోని "తారాచంద్రీయము" నాల్గవయది. నా నాటకములన్నియు స్వకీయ నాటకసభవారు బలుమారులు ప్రదర్శించిరి. ఇట్లు కొంతకాలము జరిగినది. ఇప్పటికి నా నాటకములన్నియు క్రమముగా ముద్రింప తగు ప్రయత్నము లొనర్చుచున్నాడను.

పాఠకులగు నో సోదరులారా! బహుకాలముక్రిందటనే రచించియు యింతవరకు ముద్రింపనైతిని. ఏమన? స్వకీయసభవార లంగీకారము లేమింజేసియే సుండీ. నావిరచిత నాటకములందు ముద్రణమైన వాటియందిది రెండవది. ఈ నాటకమునందు గలపాటలనుఁ జివర నే ననుబంధముగ జేర్చినాడను. మరియు రంగస్థలముల కనువుగ నుండు నట్లేభాగమైన మార్చవలసినచో నటకులు దయతో చెల్పిన ద్వితీయ ముద్రణమున సవరించుకొందునని విన్నవించుచున్నాఁడ.

వేజండ్ల,
20—2—23.

ఇట్లు,
గ్రంథకర్త.

ఈ నాటకమునందలి ముఖ్యపాత్రలు

పురుషులు

చంద్రుఁడు
సుమంతుఁడు-చంద్రుని ప్రధానమంత్రి
ఇంద్రుఁడు-ఉపేంద్రుఁడు-దిక్పాలకులు
బృహస్పతి
బ్రహ్మ
అత్రిమహాముని
నారదుఁడు
విజయుఁడు
విధేయుఁడు
చతురుఁడు
వికటచతురుఁడు } విద్యార్థులు.
సేవకుఁడు
రాక్షసులు

స్త్రీలు

తార
మదనసాయక-తారదాసి
మోహనాంగి

ప్రదర్శకులకు సూచన.

లిఖితరూపకముగు నా యనుమతిని పొందనివారు

ఈ నాటకమును ప్రదర్శింపఁగూడదు,

అట్లుగాక స్వతంత్రించినవారలు దావాకు పాత్రులగుదురు.

వేజండ్ల, గుంటూరుజిల్లా. — గూడూరు వేంకటశివకవి, గ్రంథకర్త.

శ్రీ

తారాచంద్రీయము.

నాంది.

ఉ॥ శ్రీరమణీమనోజ్ఞ సర ♦ సీరుహ మిత్రుఁడు సన్మునీంద్ర హృ
త్సారసరోజ బంభరుఁడు ♦ దారగుణుండు వినీల నీరదా
కారుఁడనాది పూరుషుఁడ ♦ కల్మషచిత్తుఁడు వేణుగాన వి
ద్యారశికుండనారతము ♦ ధార్మికుఁడౌ నలనార్యుఁ బ్రోవుతన్॥

(ప్రవేశము:సూత్రధారుఁడు.)

సూ--(సభవంకఁజూచి) ఆహా! యేమినా పూర్వపుణ్యము.

చ॥ సకలకళాప్రవీణులగు సజ్జనులార! ధరిత్రిలోన నా
టకము లనేకరీతుల దృఢంబుగ నొప్పుచునుండెనైన నే
ప్రకటితమైనయుక్తిఁ బరిపాటిగ నొక్కటియాడఁబోని యిం
చుకభయమోదముల్ బొడము చొప్పునసమ్మతిఁదోఁసిలొగ్గితిన్॥

ఈ నాటకరాజము నృత్యగీతాభినయ ప్రయోగములతో నాడఁదలంచిన నాకనుజ్ఞ నీయవలసినదిగాఁ గోరినాఁడ. (ప్రినుట నిభినయించి) ఆ. సభ్యుల వాక్యంబులేయివి. యేమని? ఆర్యా! ఆనాటకరాజమతిత్వరితగతిఁ బ్రదర్శనంబు గావించి మాకు గన్నులపండువుగావింపుమనియా? ఆటులైనసరే. (యోచించి) నేనీ సభికులానందించునట్లిప్పని నెరవేర్పఁగలనాయని సందేహముఁగల్గినది. ఎందుకన.

తే॥ వేదముల బ్రహ్మసదృశులౌ ♦ విప్రవరులు
వివిధశాస్త్రపురాణ కో ♦ విదులుగాన
పరులచేనొప్పు నీసభా ♦ భ్యంతరమున
నిట్టి నాటకమెటులాడ ♦ బుట్టుబుద్ధి.

ఆయినను నాప్రియురాలింబిలుపించి యోచించెదను. ప్రేయసీ! ఇటురము.

(ప్రవేశము:నటి.)

నటి—ఆర్యా! ఏమి శెలవు.

సూ—ఇచ్చట నవరసములు విరజల్లఁజాలు నొక్క నాటకరాజమాడు దురనివిని సభ్యులందరు సావధాన చిత్తంబులతో మనలఁగారవించుటకు విజయముచేసియుండిరి. ఇక్కార్యంబు నాచే నెరవేరునా? లేదా? యని నాకు సహాయముగా నుండుటకు నిన్నిందు రప్పించినాఁడ.

నటి—నాథా! నాటకములెన్నెన్నో పరిపాటిగానున్నవి. ఇప్పుడిచ్చట బ్రదర్శించెడి నాటకరాజము పేరేమి?

సూ—తారాచంద్రీయము.

నటి—దీనిని రచించినవారెవ్వరు?

సూ—

శా॥ భారద్వాజసగోత్రపావనుఁడు! విద్వత్పూర్ణ వేద్యుండు వి
స్తారోదారుఁడు! గీర్తికాముఁడు! మహాధర్మస్వరూపుండు! గూ
డూరీవంశపయోధిపూర్ణశశి! సుశ్లోకుండు! మల్లయ కిం
పారంగల్గె ఘనుండు! వేంకటశివాఖ్యానుండు వ్రాసెంజుమీ॥

నటి—ఆర్యా! యిప్పండితోత్తముల సమ్ముఖంబున నవీన కృతనాటకరాజంబు బ్రదర్శించి గౌరవమందుట చాల కష్టతరము.

సూ—ప్రేయసీ! గీర్వాణాంధ్ర కవిపుంగవులచే రచింపంబడిన యభిజ్ఞాన శాకుంతలాది మహానాటకాలంకార ప్రవీణులగు విద్వత్సమూహంబుల కానందమొసఁగు నటుల మనమీనాటకమును బ్రదర్శింపలేమని తలంచవలదు. ఎందుకన?

తే॥ గుణములెంచును విబుధుండు ♦ కూళయెపుడు
దోషములనెంచు, నెట్లన ♦ భాసురముగ
సంచక్షీరనీరముల గ్ర♦హించుకరణి
నీగదేహమువిడిపుండు ♦ నెఱుఁగుకరణి॥

మన యత్నమునకు దైవయత్న మనుకూలమయ్యెనేని యెట్టి దుష్కరంబగు కార్యములనైన నెరవేర్చగలము.

నటి—ఆర్యా! మీరుశలవిచ్చిన సాదృశ్యముచే నామనోహర్షమైనది. కాని! మనమిట్లు కాలయాపనముజేయుచున్న మనలఁ గౌరవింప విజయముజేసినసామాజికులు తాలిమినుంచజాలరు. ముందు నేజేయదగిన కార్యమెద్ది?

సూ—సఖీ! ముందు నీసభ్యులవీనులకువిందుగా వసంతఋతువును గురించి గానానందరసంబును విరజల్లుము.

నటి-ఉ॥ చంద్రుడు మింటఁదేజరిల ♦ జారులు మన్మథబాధనొందని
స్తంద్రితమందమారుతము ♦ సాగఁబికధ్వనులుప్పతిల్లఁగా
సాంద్రనికుంజముల్ విరుల♦సంతతిఁ గ్రాలఁగఁదేటిఝాంకృతుల్
తంద్రజెలంగ మన్మథుఁడు ♦ తల్లె వసంతున కీడుజోడుగన్.

సూ—తే. కాంత! కమ్మని నీకల ♦ కంఠకంఠ
రవముచేనేమొ మోదులు ♦ రహిఁజిగిర్చి
మరియు నానందభాష్ప స ♦ మాజములను
మంచుబిందుల నెపముచే ♦ నించెననఁగ ॥

కావున నిప్పుడే శిష్యబృందముతో సురగురుండీసభకు వచ్చున్నాఁడు. మనమిచట నిల్చుట కార్యముగాదు.

నటి—అవునవును. మనముకర్తవ్యం బాచరింతము. రండు.

(ఇర్వురు నిష్క్రమింతురు.)

(ఇది ప్రస్తావన.)

—:o:—

శ్రీ

తారాచంద్రీయము

[ప్రథమరంగము. బృహస్పతి పాఠశాలాగృహము]

(ప్రవేశము: విధేయుఁడు. విజయుఁడు. చతురుఁడు వికటచతురుఁడు)

విధే-విజయా! గురువుగారు వచ్చులోగాఁ బాఠచింతనఁ జేయుదము రమ్ము.

విజ—బాఠచింతన నటుండనిమ్ము. కొంతదనుక మనమందరముగూడి బంతు లాడుకొందము రండు. (అని లేవదీయును.)

విధే—నాకు బాఠము రాదేని గురువుగారు నన్ను బట్టి కొట్టయత్నించును. అదియటుండ మన అయ్యవారు వచ్చువేళ సమీపించినది. ఛీ. నేను నీతో నాడుకొనరాను. నీవంటి కొంటెవాండ్రతో నేమి పని ? నేనుఁ జదువుకొనవలయును.

(పుస్తకము చేతఁబట్టి చదువును.)

విజ—చతురుఁడా! మనమెద్దియైన నాడుకొందము రమ్ము.

చతు-మిత్రమా! గురువుగారువచ్చెడిలోగాఁ బాఠచింతనఁ జేసితిమేని యొంట దెబ్బలుండవు, లేదేని వారాగ్రహపడి మనలనేమి చేయజూతురో ?

విజ—ఛీ! మీయంత తెలివిహీనులీ లోకమందెవ్వరుగలరు? అహా రాత్రిములు చదువు చదువను కలవరింతయేగాని చదివినట్టు లేదు. వచ్చినట్టు లేదు.

విక—విజయుఁడా? వంజగొడ్డున కడలెక్కువయ్యనునది వినియెరుఁగవా?

విజ—అవునవును. అట్లనేయున్నది వికటచతురా! మనము గూడ మణిక్రీడ నాడుకొందమా ?

విక—ఆ. నాకు వారువీరివలె గురువువచ్చులోఁగాఁ బాఠము రాదను చింత లేదు. కానిమ్ము. (పిల్లియాట నాగుచున్నారు.)

(విజయునిచేతమణి వికటచతురుఁ డొడసికొని.)

విక-విజయా! గూఢమణి నాచేతికందినది. నేనే గెల్చితిని.

విజ—మిత్రమా? గెల్చినది నిజముగా నేనుగాని నీవుగాదు. నాచేత నుండు మణిని యొడసిదీసుకొని నేనే గెల్చితినని పల్కెదవా? యింక చాలింపుము. నీసంగతి నెరిఁగియేకాఁబోలు మన చతురుఁడు, విధేయుఁడు నీతో నాడుకొనరాక జదువుకొను చున్నారు. నేనను వారిఁగలసి చదువుకొనియెద.

(అని మెల్లగా బోవుచున్నాఁడు.)

విక—(బిగ్గరగా) ఓరీ! విజయా॥ యెక్కడికిపోయెదవు? నాయాట జెట్టి మరీపొమ్ము. (అనికొట్టి యీడ్చును.)

[ప్రవేశము:బృహస్పతి.]

బృహ-(తనలో) ఏమి యీ వికటచతురుని దర్పము. వీడు పాఠశాలకు బ్రవేశించినదిమొదలు నోరుబెట్టుకొని బ్రతుకుచున్నాఁడు. కానిమ్ము. యింక వీడేమిచేయునో చూచెదఁగాక.

(అని పొంచిచూచును.)

చతు-ఓరీ! మన అయ్యవారు వచ్చుచున్నారు.

విక-ఏరీ! ఎటునుండి?

చతు-ఇటునుండియే.

విక-విజయుఁడా! నామణి నిచ్చెదవా లేదా?

బృహ-(చాటుననుండి చూచుచుండును)

(వికట చతురుఁడు మణి నొడిసికొనిపోయి కూర్చుండును)

బ్రహ-(తనలో) నేనిప్పుడేమియు నెరుంగనివానివలెపోయి వీరివల్ల నిజము దెలిసికొనియెద. (అని ప్రకాశముగా)వికటచతురా! నీవును విజయుఁడును లేచిరండు.

విక—[మెల్లగా]విజయుఁడా! మనముచేసిన వెల్లఁనయ్యవారు చూచిరి కాబోలు.

బృహ-లేచిరారేమి? (యిర్వురువచ్చి నిల్చుందురు)

బృహ-వికటచతురా! మీరేమిటి చేయుచున్నది?

విక—ఏమిలేదు. మేము చదువుకొనుచుంటిమి.

బృహ-నిజముగాఁ జదువుచుంటిరా?

విక—ఇంతమాత్రమునకే నబద్ధమాడనూ-

బృహ-[తనలో] వీడు పాఠశాలకీనెలలో బ్రవేసించుటయు, వెంటనే తోడిబాలునిఁబట్టి యింతపనిచేయుటయు, చూడగా నీ బాలు వెంతకైనను సాహసుఁడేయగు. [ప్రకా] విజయా! యింతకు మున్ను మీరందరుగలసి యేమిటి చేసినది.

విజ—ఏమియున్నది? మేము చదువుకొనుచుంటిమి.

బృహ-నిజముగానా?

విజ—అబద్ధమేమియున్నది.

బృహ-[తనలో] ఈయిర్వురఁబట్టి గొంతుగోసినను నిజముజెప్ప వారు గారు విధేయా! నేనువచ్చెడివరకీ వికటచతురుఁడు విజయుఁడు జదువుచుండిరా?

విధే-లేదు లేదు.

బృహ-లేక నేమిచేయుచుండిరి?

విధే-ఆడుకొనుచుండిరి.

బృహ-ఏమియాట?

విధే-గూఢమణి.

బృహ-ఆటయేనా? యింకనేమైన జరిగినదా?

విధే-ఆటలో కలహము జరిగినది.

బృహ-కలహమందు ముందు తప్పెవరిది?

విధే—[తనలో] అక్కటా! నే నేమనిచెప్పుదు. యీ నెలలో బడికివచ్చిన చిన్నివాడెన్నినెలలనుండియోయున్న విజయునిబట్టి కొట్టె గదా! వీడెంతసాహసుఁడు. నిజముగా వికటచతురునిదే తప్పని యంటినేని గురువుగారు లేనప్పుడు నన్నుమాత్రమున్నించునా? వీడు సామాన్యుఁడుగాడే? (యోచించి)ఐనను వీనికిజడిసియుబ

ద్ధమాడి యందలిఫల మనుభవించుటకన్న, యీ మూర్ఖునిచే లభించు వంచనల ననుభవించుటయే మంచిది. [ప్రకా] ఆచార్యా! తప్పు వికటచతురునిదే.

బృహ-చతురుఁడా! విజయునకును వికటచతురునకును గలిగిన కలహమును గురించి నీవేమి యెఱుఁగుదువు?

చతు-ఈవిధేయుఁడు చెప్పినదంతయును

బృహ-[తనలో] ఆహా! వీరిద్దరును సత్యసంధులనుట కిసుమంతయును సందియంబులేదు. పువ్వు బుట్టఁగనే బరిమళించును. [చూచి] యీ వికటచతురుం డేండ్లకుచిన్నయైనను మూర్ఖమునకు చాలా పెద్దయగును. ఐనను వీనినిప్పుడే శిక్షించితినేని నన్నుఁగూడ నలక్ష్యముగా జూచునేమో? (యోచించి) వీనికిఁ జదువుజెప్పుచు శిక్షించినమేలగు. [ప్ర] వికటచతురా!

విక—ఎందుకు?

బృహ-చదువుకొనుటకు.

విక-చదువు మాకెవ్వరికి నచ్చిరాదు.

బృహ-ఎందుకని?

విక—మాయబ్బకు, మాయన్నకు, జదువు నారంభించినప్పుడే యిద్దరయ్యవారలీ లోకమును విడిచినారు.

బృహ-[తనలో] నేను వీనిని మూర్ఖుఁడని తలంచినందులకు నితఁడు సంభాషించినందులకు సరిపోయినది. [ప్రకా] ఛీ. ఛీ. చెడ్డకూతలు గూయక యీముఖముగా గూర్చుండుము.

విక—ఏముఖముగా?

బృహ-తూర్పుముఖముగా.

విక—ఎందుకు?

బృహ-నీ శ్రేయస్సుకొరకు.

విక—మీరా ముఖముగాఁగూర్చుని శ్రేయస్సుగా నుండిరేని మాకు విద్య లెస్సగావచ్చును. లేక మీకేదైన కీడుమూడితే మాకు

విద్యవచ్చునెట్లు?

బృహ-శుంఠా! కొంటెకూతలుఁ గూసెదవేమి?

విక-శుంఠా! కొంటె! యని యంటిరేని మెడబట్టి గెంటెదరు.

బృహ—(తనలో) వీఁడుమేరమీరినాకేమాటుమసలుచుండెనే! నేనులేని యెడనీబాలురనుఁబట్టి యెంతక్రూరకృత్యమైననుఁజేయఁగలఁడు. ఐనను వీనినింతట వదలి వేయఁదగదు. కొంతదనుక బెదిరించి యుపిమ్మటగట్టిగాఁశిక్షించియుఁజూచెదను. (ప్ర)వికటచతురా!

(అనుబంధము 1.)

ఉ॥ కొంటితనంబుబూని మదిఁ ♦ గొంకక ప్రేలఁగఁజొచ్చితౌర, ఛీ!
తుంటరి భక్తియుఁ భయము♦దోసి యలక్ష్యముగాఁ జెరించెదా
బంటుతనంబుచేత నిను ♦ బట్టి చెటాలున దౌడపండ్ల నేఁ
గంటకమూని గొట్టెదఁ జౌరా ♦ కాటముగా నొకసారెరాలఁగన్॥

(అని శిగబట్టి కొట్టయత్నించును.)

విక—(భయముతో) స్వామీ! నేనీదినముమొదలుకొని మీయాజ్ఞ దాటకనుండువాఁడ గావున నాతప్పు క్షమించి జడవదలుడీ. మీకువందనములు జేసెద.

బృహ-మంచిబుద్ధిగల్గి చదువుకొందువా?

విక-ఆ. ఆ. (జడవదలుచున్నాఁడు.)

[ప్రవేశము: అత్రిమహాముని-చంద్రుడు.]

బృహ-(లేచి నిలచి) అత్రిమహామునీంద్రా! ఈ యుచితాసనంబుపై వసింపుము.

అత్రి-అలాగే వశించెద. (కూర్చుండును)

విక-మునీంద్రా! వందనములు.

అత్రి-శుభమగుగాక.

విక-బృహస్పతులవారు

బృహ-ఏమి?

విక-ఏమున్నది. (అని అత్రిమహామునిదెసఁజూచి నవ్వును.)

బృహ-ఛీ. వెధవ, నవ్వెదవేమి ? నీవు చెప్పదలంచినదానిని చెప్పుము.

విక——ఏమిలేదు. ఈయయ్యగారియొద్ద తెల్లనినార కొల్లగానున్నది. మన పుల్లపెయ్యకు త్రాళ్ళు వేసికొనవచ్చును. కొంచెమడిగి పుచ్చుకొందునా ?

బృహ-ఓరీ తుంటరీ ! వీరు మహామునులుగనుక గడ్డము పెంచుకొని యుండిరి.

విక——సరే ! నేనది నారయనుకొంటిని. అది యటుండనిమ్ము. యీ యయ్య నెత్తినబెట్టిన చుట్టకుదురు మన దొంతికుండలక్రింది కక్కరకువచ్చునేమో చూడుడి.

బృహ-కుంకా ! అది చుట్టకుదురుగాదు. వారు మహాజటిలులుగనుక జడలు ధరించియున్నారు.

విక——స్వామీ ! కుంకయంటె వంకరేమిగలదు ? వీరిచేతినున్న కుండ నడుగుదునా ?

బృహ-అది కుండగాదు కమండలము. నీవిట్టి దుర్భాషలాడక నూరకుండుము.

(అని కొట్టబోవుచున్నాఁడు.)

బృహ-ఆ॥ మునివరేణ్యామీర ♦ లనఘులిత్తరి నరు
దెంచినంత నన్న ♦ దీయగృహము
పావనంబుజెందె ♦ మీవలసినపనుల్
దెలియబల్కుఁడయ్య ♦ తెల్లమిగను॥

అత్రి——దేవగురు ! ఆకర్ణించుము.

తే॥ గీ॥ మాకుమారుని రూపర ♦ మాకుమారు
నెల్లవిద్యలఁజదివించి ♦ యుల్లమలరఁ
బండితునిజేసి కీర్తి భూ♦మండలమున
నిండఁగాఁజేయుమయ్య మ♦నీషిముఖ్యా !

తే॥ గీ॥ ఇదియటుండగ నెండ క♦న్నెరుఁగడింక
నొకటికి నోర్వఁగాజాల ♦ డీకుమారుఁ

డట్లుగాన, దయారసం ♦ బతిశయిల్ల
బోధింపవే, నిర్జరాచార్య ♦ నీవు వీని॥

బృహ-మంచిది. నేనీ చిన్నవాని నెల్లవిద్యలయందతినిపుణునిగాఁ జేసెదఁగాని యీతని నిచ్చోవిడచి మీర లాశ్రమంబునకు వేంచేయుడి.

అత్రి-అలాగే బోయివచ్చెద. కుమారా ! నీవిచ్చోనుండుము.

చంద్రు-తండ్రీ ! అత్తిబుసీంద్రా !:-

విక-అయ్యా ! అది తుడుచుకొను.

అత్రి-అదేమిటి ?

విక-అదే. అదే. ఆయబ్బనడుగండి.

అత్రి-ఛీ.ఛీ. భ్రష్టా ! వదరకు.

విక-అయ్యా ! భ్రష్టుఁడంటే నష్టముగద్దా ?

అత్రి-ఈతూరి నోరెత్తితివేని తగినంతశిక్షఁ జేసెదఁ దూరముగాఁ బొమ్ము. (అని కొట్టబోవుచున్నాఁడు.)

చంద్రు-నాన్నగారూ ! నన్నయ్యావారు పత్తుకొని తిత్తునో ! కొత్తునో ! కోదండము బత్తించునో. నేనొంతిరిగానీపాతశాలలోనుండలేను.

విక-ఓహో హో. పాతశాలగాదు. ఇదిక్రొత్తశాలేనండి. చూడండి.

అత్రి-ఓరీ ! పాతశాలగాదు. పాఠశాలయని చెప్పుచున్నాఁడు.

విక——స్వామీ ! యింతమంది వినునట్లీతండు పాతశాల యనుటయు, మీరు పాఠశాలయనిచెప్పుటయు, సరసముగా నేయున్నది. మీ మాటలు వినినవారందరు సంతోషించుచుండిరి.

అత్రి-పలుకాకీ ! అట్లుగాదు.

విక-ఇంకెట్లు ?

అత్రి——ఈచంద్రుఁడు చిన్నవాఁడగుటచే చిలుకపలుకులరీతి ముద్దు మాట లాడుచుండెను.

విక-అటులనా ? సరే.

అత్రి——చంద్రా !

చంద్రు-ఏమినాన్నగారూ.

అత్రి- సీ॥ మాపుత్రరత్నమా ♦ మర్యాదగానీవు
నేడెల్పునీతులు ♦ నెమ్మివినర
సొమ్ములలోన ని ♦ జమ్ముగా విద్యా ధ
నమ్మును మిగిలిన ♦ సొమ్ముగలదె?
గనపసిండికి చెఱ ♦ కునకు వాసనచిత్ర
మునకు ప్రాణముపోల్కి ♦ మనకువన్నె
దెచ్చుగావున, నీవు ♦ హెచ్చుగాదేవుని
సేవించినటు గురు ♦ సేవఁజేసి
తే॥ గీ॥ సకలవిద్యల శ్రద్ధతో ♦ సంగ్రహించి
గురువుచే దీవనలబొంది ♦ పరమహర్ష
మానసుఁడవయి సెలవంది ♦ మందిరమ్ము
జేరఁగారమ్ము సత్కీర్తి ♦ జెందతండ్రీ!

(అనుబంధము 2.)

చంద్రా! మేమప్పుడప్పుడువచ్చి నీపైఁదప్పులెన్నకుఁడని యిప్పలుకులవెలది పతితోఁ జెప్పెదముగావున నీవిప్పలుకులకొప్పి యొప్పుగా నిప్పురంవిరాచార్యుచెంతనుండి దండిపండితుండవుగమ్ము.

చంద్రు-తండ్రీ! మీయాజ్ఞ దాటక నుండువాఁడ-

అత్రి-కుమారా! నేనుపోయివచ్చెద నికనిల్వుము.

చంద్రు-చిత్తము. (అత్రి నిష్క్రమించును.)

బృహ-చంద్రా!

చంద్రు-ఏమి గురువరా?

బృహ-నిన్నుబదునెనిమిది విద్యల నతిత్వరితగతిఁ జదివించి యీధగామండలంబున నిన్నెదురించ బదులులేరనుపించుటయగాక నాయంత వానిగాఁ జేసెద నికఁ జదువుకొందువురమ్ము.

చంద్రు-చిత్తము. (అని సమీపించి కూర్చుడుడు)

బృహ- శ్లో॥ "శుక్లాంబరధరంవిష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనంధ్యాయే । త్సర్వ విఘ్నోప శాంతయే "
(ఇది చంద్రుడు చెప్పకొనవలయును)

బృహ-(స్వ) ఆహా! యీచంద్రుని బుద్ధికుశలత యెంతని బొగడుదు. నానోటిమాట బెదవి దాటకమున్నే గ్రహించి బహురచనగా జదువుచుండెను. ఏమి! వీని తెలివి. (ప్ర) చంద్రా! నేను వచ్చునంతకు నీవీగ్రంధంబులెల్ల సాంగమ్ముగాఁ జదివి యందలి సంగతులనెల్ల సంగ్రహించుము.

చంద్రు-ఆలాగేచదువుకొనియెద. (అనిగ్రంథంబులుగైకొని చదువును)
(బృహస్పతి నిష్క్రమించి కొంతసేపటికి మరల ప్రవేశించి)

బృహ-చంద్రా! గ్రంథంబులఁగల సంగతుల సంగ్రహించితివా?

చంద్రు-ఆ. గ్రహించితిని.

బృహ—అటులైన అబ్జశబ్దమునకెన్ని యర్థములు గలవో బహుజాగరూకతతో వినిపింపుము?

చంద్రు-వక్కాణించెద శ్లో॥ "అబ్జప్పద్మేర్జునే హేమ్నా । మానేచంద్రే ప్రభాకరే" ఇతివిజయః॥ "అబ్జప్పద్మే సుధాయాంచ । నవనే పావకేధనే స్కంద్రే చంద్రేశ్వేతవాహే । సముద్రేకనకేనిధౌ। అబ్జస్సుధాయామిందౌచ నిశాశక్తి ధరేనవ । ఇత్యుత్పలమాలాయాం ॥ అబ్జశబ్ద మిన్నింటియందు వర్తించును.

బృహ-(సంతోషముతో) చంద్రా! నీవు నాయంత చదువరివైతివి. గావున నేనుకొన్ని ప్రశ్నంబులిచ్చెద వాటికిఁ దగు సమాధానంబు జెప్పుము?

చంద్రు-గురువరా! మీప్రశ్నంబులకు సమాధానంబిచ్చుట కేనెంతవాఁడను. ఐనను నాకు దోచిన తెరంగున నుత్తరంబు లిచ్చెద. సెలవొసంగుడు.

బృహ-చంద్రా! ఈభువనమున కేదిదిక్కు?

చంద్రు-సత్పురుషులు,

బృహ-సర్వలోక సమ్మతుండెవ్వడు?

చంద్రు-గర్వహీనుఁడు.

బృహ-మృత్యుజీవుఁడెట్టివాఁడు ?

చంద్రు-(యోచించి)

తే॥గీ॥ సప్తసంతతులందు బ్ర ♦ శస్తిగాంచు
వాఁడు! ఘనవిద్యనేర్చిన♦వాఁడుసుకృత
మందువాఁడు! సు! గృతి ♦ జేసినట్టివాఁడు
నీతిదప్పనివాఁడు! సూ ♦ భూతలమున.

బృహ-ఈలోకమందు నమ్మదగిన వారెవరు ?

చంద్రు-తే॥గీ॥ భర్తదాపున నీవద్దై ♦ వంబటంచు
నావలకు మోముద్రిప్పంగ ♦ నాగ్రహంబు
దాలెనని వాదిబోనాడి ♦ తగుదునంచు
దిరుగుస్త్రీలను, నమ్ముట ♦ ధీమతంబె ?

బృహ-ఇఁక నెవ్వరైన నుండిరా?

చంద్రు-తే॥గీ॥ భూతలంబుననగలయట్టి ♦ భూపతులకు
శ్రోత్రములె నేత్రములుగానఁ ♦ జూచిశిక్షఁ
జేయబూనక నెవరేని ♦ చెప్పుమాట
నమ్మిశిక్షించు నృపతిని ♦ నమ్మదగునె ?

బృహ-బళా! మంచిగానున్నవి. యీలోకమందు హాలాహలమును మించినదేది ?

చంద్రు-బ్రాహ్మణోత్తముల ధనము.

బృహ-చంద్రా! నాప్రశ్నంబులకు దగు నుత్తరంబులుజెప్పి నన్ను పరితోషమంద జేసితివి. నీకు శుభమగుగాక.

చంద్రు-గురూత్తమా! మీదయారసంబుగల్గ నాకేమికొఱంత?

బృహ-వత్సలారా! యిప్పటికి చాలవేళయైనది. గాన మీరందరు నిలయములకుంజని సాదంబు మెసవిరండు. నాకును యనుష్ఠానకాలమైనది. చంద్రా! మనముఁగూడ పోవుదమురమ్ము.

(అందరు నిష్క్రమింతురు) అవనికజారును.

శ్రీ

తారాచంద్రీయము

ద్వితీయాంకము-

ప్రథమరంగము - బృహస్పతిగృహము.

[ప్రవేశము:-వికటచతురుఁడు, బృహస్పతి కూర్చునియుండ] సేవకుఁడు

సేవ-బృహస్పతులవారు నమస్కారములు.

బృహ-జయమగుగాక. నీవిపుడిచ్చటి కేతెంచిన కార్యమేమి ?

సేవ-కం॥ సురపతి జన్నమొనర్పఁగ
దిరమతినిదలంచితోడి ♦ తెమ్మనె మిము స
త్వరితగతి, వెడలి సవనము
బరువడి నెరవేర్చిపూజఁ♦బడయఁగవలయున్॥

(అనుబంధము 3)

బృహ—సరే మంచిది. నీవు నగరున కరుగుము. నీవెంట నేనును వచ్చెదను.

సేవ-చిత్తము (నిష్క్రమించును)

బృహ-వికటచతురా! తారాసతిని యిచ్చటికిఁదోడ్కొనిరమ్ము.

వికట-చిత్తము (నిష్క్రమించును)

[ప్రవేశము:- తార, మదనసాయక]

తార-నాథా! వందనములు.

బృహ-మంగళాంగీ! మంగళమగుగాక.

తార-మీరునన్నిచటికి బిలుపించిన కార్యమేదియో శలవొసంగ వేడెద.

బృహ-(కొంచెమూరకుండి) సఖీ! ఒక కఠినమగువార్త నీచెవినివేయ వలసి వచ్చినది.

తార-(తొందరగా) అంతకఠినమగువార్త యేది ?

బృహ-ఏమియున్నది. నేను నిన్నెడబాయవలసిన కార్యమొకటి తటస్థించినది.

తార-[స్వ] నాకోరిక నేటికి చేకూరివచ్చినది. [ప్ర] నాథా! అది యెద్దియో శెలవీయ వేడెద.

బృహ-దాపరమేల? శతరాయుధుండు సవనంబు సంఘటించదలంచి సత్వరంబుగా నన్నుఁ దోడ్కొనిరమ్మని సేవకునిబంపియుండె. గాన నేనచ్చటికరిగి త్వరితగతి దిరిగివచ్చెదను.

తార- [సిగ్గభినయించుచు] (దీనత్వముతో)

(అనుబంధము 4)

సీ॥ ఇంటనేనుండ మీ ♦ వెంటనేవచ్చెదఁ
బంచాస్త్రుడిటుకంట ♦ గించెనకట
గొంటితనముబూని ♦ తొంటిప్రేమల నడు
గంటఁజేయుట న్యాయ♦మగునె? యకట
ముమ్మరంబైన మో♦హమ్ము గ్రమ్మెనుమిమ్ము
బాసిన క్షణమైన ♦ బ్రతుకనకట
పాపిష్ఠియాబ్రహ్మ ♦ పగబూనియిర్వుర
నెడఁబాపఁగామది ♦ నెంచెనకట
తే॥ గీ॥ ధాటిగా నెన్నుదుటిగీత ♦ దలఁగదకట
యెన్నిజెప్పిన రుచిగల్గ ♦ దేలనకట
కఠినమౌ మీమనంబింక ♦ గరుగదకట
ఏటికీకంఠశోష? నాకేల? నకట!

బృహ-[స్వ] ఏమీ! యీతార ప్రణయకలహారంభ సంభాషణ సూచించుచున్నది? [ప్ర] (అనుబంధము 5)

ఉ॥ ఇంతిరో చింతయేల? మన ♦ యింట శశాంకునినుంచి నేశచీ
కాంతునిజేరియజ్ఞము చొ♦కాటముగానెరవేర్చి యిప్డు కా
సంతలో నాతనిన్బరమ ♦ హర్షమునన్దగఁదేల్చి గౌరవం
బెంతొగ నందివచ్చువర ♦ కీతని బ్రోచుచునుండు మిచ్చటన్॥

నేను తిరిగివచ్చువరకు నీవీ వియోగరుజకు లోబడక సంతోషంబుగా నుండుము.

తార-నాథా! ఒంటరిగా నీయింట నుండలేను. మీవెంట వచ్చునట్లాజ్ఞాపించుటకు మీకాభావజుం డభిప్రాయంబు గల్గించుగాక

బృహ-అవును నీసంగతి నేనెరుంగనా? నీవభము సుభంబెఱుంగనిదానవగుటచే నిట్లు బల్కితివికాని! నేనొక్కసంగతిఁదెల్పెద.

సీ॥ వినుము సత్కీర్తిని ♦ విపులంబుగాఁగను
ఘనవేణిచిత్తవై ♦ కల్యమువిడి
మగడింటలేని స♦మయమందు భామిను
లగణితమగుసౌఖ్య ♦ మందగోరఁ
దగదు, కురులుదువ్వి ♦ తగబూలుదురుమంగఁ
దగదు, మృష్టాన్నంబు ♦ దగదుదినఁగఁ
దిలకంబు సొగసుగాఁ ♦ దిద్దరాదదిగాక
కలపంబుబూయరా ♦ దలరుచల్వ
తే॥ గీ॥ చీరలను గట్టరాదట్టి ♦ చిహ్నములను
ఘనపతివ్రతలుందురు ♦ కౌతుకమున
గనుక ననుభగవంతుని ♦ గానెనీవు
మనమునందున నెప్రొద్దు ♦ మరువకుండు॥

ప్రియా! నీవీ పతివ్రతా లక్షణంబుల నతిక్రమించక నారాకకెదురుఁజూచుచు నీయింటియందెంతో సంతోషముతో నుండవచ్చునే సంశయించెదవేమి? యిదిగాఁక,

గీ॥ వనితచంద్రుడు వయసున ♦ బాలుఁడయ్యు
పరువమగు దెల్విలోఁబెద్ద ♦ భవనకృత్య
వర్తనలనను మరపించు ♦ వాఁడు నీనిఁ
బ్రియునిగానెంచి బ్రోవవే ♦ భీతనేత్రి!

విక-ఐహి. హి. హి. హి. (వికటముగ నవ్వును.)

బృహ-ఎమిరా ఇకిలించెదవు.

విక-ఏమిలేదు. ప్రియుఁడనగా మగఁడుగదా? మీరిట్లేల బల్కితిరనే?

బృహ-ఓరీ! ప్రియశబ్దము ప్రేమగలవానియందుఁ జెల్లును. గనుక నేను చంద్రుని ప్రేమగల శిష్యునిగా నెంచి బ్రోవుమంటినిగాని యొం డుగాదు.

విక—గురువరా! ఒక్కొక్క శబ్దమున కనేకయర్థంబులుండును. ఐన ను మీరీ శబ్దంబున కిట్లూహించి పల్కితిరిగాని మనయమ్మ గారి యభిప్రాయము వేరొక యర్థంబుపై బోవునేమో?

బృహ-ఛీ. ఛీ. వదరకు మా తారాసతి పరమపతివ్రత యగుటచేఁ గలలోనైనఁ జిత్తముచెదిరి చెడుపనులఁ జేయ నోడంబడదు.

విక-అమ్మగారిసంగతి అయ్యవారికే యెఱుక. ఇతరులకెఱుకయగునా

బృహ-నిజము. (తార భయమభినయించుచు తలవంచుకొని)

తార- ద్విపద.

ఏమనుదాన నే | నెట్లుసహింతు
నోమనోహర! మీవి | యోగసాగరము|
నేలాగుసీదు దు | నెవరు దిక్కరయ|
నోలగమనతలం | పొక్క టెగాన|
విరహామగ్గలమయ్యె | వినుము స్త్రీపురుషు
లరయక్షీరోదక | న్యాయంబురీతిఁ
గలసి మెలసియుంద్రు | గద మీరలెపుడు
చెలిమిసంపదలం | చెడువారుగాదె
యేనుజేసిన తపం | బేమకోగాని
జానుగా యజ్ఞదీ | క్షల గొన్నినాళ్ళు
నిక్కమౌ తీర్థాల | నే కొన్నినాళు
లొక్కప్రొద్దులచేత | నొగికొన్నినాళ్ళు
ఋతుదినంబులటంచు | నెంచి కొన్నాళు
లలితశయతపముల | నట కొన్నినాళ్ళు
సరవిగాఁబన్ను వే | సటఁగొన్నిఁనాళు

పసుపంపుప్రాయ మి | ప్పగిదిగానేగె
నెన్నడు మీఁకౌగి | లెరుగంగనైతి
జెన్నుగానిపుడు మీ | చెంతనుండుటకు
దిన్నగా నోచనై | తినిగదా మరుని
జన్నమునకు సాటి | జన్నమున్నదియె॥

నాథా! నామనవి నంగీకరించి మీ రిచ్చటనే యుండవలయునని కోరుచుంటిని.

బృహ-కాంతామణీ! సురవరుని శాశనం బతిక్రమించి నేనిచ్చట నుం డుట ఘనమగునా? నామాటవిను. నీకేమి భయము? నేను దిరుగ వచ్చువరకు నీవీ మునికుమారుని "నీ కుమారునిగా" నెంచి పోషించుచుండుము.

విక—బాగు బాగు. ఎక్కువచదునరులకు మిక్కిలి చపలముండునన్న సామెత నూటికి దగిలివచ్చినది సుమండి.

బృహ-ఏమిటీ! తగిలివచ్చినది, తిరిగిచెప్పుము?

విక—స్వామీ! కోపమువలవదు. నీ కుమారునిగా జూడమంటిరి గదా! యీయయ్య మనయమ్మకు మన్మథుండనియెంచియేనా? మీరు శెలవిచ్చినది.

బృహ-ఓరీ శుంఠా! నీయొక్క కుమారునిగాఁ బోషణసేయుమంటిని గాని వేరుగాదు.

విజ—స్వామీ మంచికార్యమేయగు. దెలియక బల్కితిని. చెంపలువేసి కొనవచ్చును.

బృహ-ఛీ. వెధవా! వదరకుము. (అనికొట్టబోవుచున్నాఁగు.)

బృహ-ప్రాణకాంతా!

సీ. ముల్లోకములఁగడు ♦ జల్లనిచూపులఁ
జల్లబ్రోచెడు దేవ ♦ వల్లభుండు
పిలువనంపుటచేత ♦ వెడలుచుంటిని నిన్ను
విడిచిపోవుటకు నా ♦ కడుగుబడునె?

నీరూపుజూడని నిమిషము ♦ తార తా
ర, యటంచు మదిగల్వ ♦ రపడునట్టి
యేనచ్చటికి బోయితేని ♦ నా ప్రాణంబు
లిరవుగా నీమేని ♦ సరసియందు

తే॥ కీ॥ నిలచియుందును లేకున్న ♦ నిలువగలనె?
యంతవరకెట్టనోయట్ల ♦ నతిథిపూజ
బరగసల్పుచునగ్నులే ♦ మరకయుండు
శిష్యుడగుజంద్రుబ్రోవు ♦ రాజీవనేత్రి!

తార- ప్రాణేశ్వరా! నేను మిమ్మెంత వేడుకొన్నను జాలిబొందరేల? [యోచించి] మిమ్ముబాసిన నేనెట్లు బ్రతుకగలను? మీరిలు వెడలిపోవుట నేనుజేసికొన్న పురాకృత కర్మముగాబోలు.

బృహ-ప్రియకాంతా! నిన్నువిడిచి క్షణకాలమైన యుండలేసిది యుండ గల్గినది నీవెరుంగవా? నాకుదడవగుచున్నది నామాటకు మరు మాటలాడక నీవీయింటనుండుమీ వెంటనే తిరిగివచ్చెద నీసం గతి నాకుదెలియదా?

తార--నేనీముసలివాని నుండవలసినట్లెక్కుడు బలవంతముఁ జేయదగదు [స్వ] నాథా! పతివ్రతలు పతిశాసనం బతిక్రమించుట బాడిగా దనునది నాకెరుక లేదనుకొంటిరా? తెలిసియుండియు మీ పైగలిగియున్న మోహమున నన్నిట్లుయ్యేలలూపుచున్నది. ఐనను మీమాటఁ జవదాటలేక నుంటిని. (స్వ) కానిమ్ము. నేనాత్మ కుమారునివలె నీ యత్రికుమారుని భావించుకొనిభావజ తాపం బపనయించుచు పోషించుకొనియెదగాక.

క॥ ఇదిగాక నేటినుండియు
సదమల చారి ♦ త్ర! విధుఁడు జక్కని ప్రియుఁడౌ
గదనీకుఁ బ్రియుకు ♦ మారుని
ముదమొదవగఁ దలపుచుండు ♦ మునిజనవంద్యా॥

నాథా! మీరలిచ్చట విచారంబులుమాని యచ్చటికిఁజని క్రతువు

నిర్వర్తించి తిరిగి త్వరితముగాఁ దయచేయవలయునని కోరిక.

బృహ-మంచిది. పోయివచ్చెదను నీవు గృహంబునకేగుము.

తార-చిత్తము. (అనుబంధము 6) (నిష్క్రమించును)

బృహ-చంద్రా!

తే గీ॥ మున్నుజదివిన శాస్త్రంబు ♦ లన్ని మరల
నిరతమును బఠియింపుచు ♦ నేర్పుమీర
నాదు సాంగత్యమెడలిన ♦ నాతి నీవు
గావు, మస్మద్వియోగ దుః ♦ ఖంబుదీర॥

విక-బళా. బళా. బాగుగా శెలవిచ్చితిరి సుమండీ.

బృహ-ఏమిటి. నేనేమంటిని?

విక—ఏమిలేదు. మగనికొరకు వగలఁబడు మీ మగువనుఁ జంద్రుని బ్రోవవలసినట్లుగా మీరన్న వెంటనే చంద్రునికి సంశయముఁదీ రియుండును.

బృహ-సంశయమేమిటి?

విక—అయ్యా! మీరింటనుండరని మీకుజేయు పనులన్నియు మన యమ్మగారిని గూర్చుండబెట్టి యీ చంద్రియ్యనుజేయమన్నట్లు స్పష్టమగుచున్నది.

బృహ-ఓరీ! పోకిరీ! పలువకూతులు గూసెదవేమి?

విక-మరేమియుగాదు. పని. పని. లెండి.

బృహ-ఓరీ! తుంటరీ! దానియర్థమదిగాదు.

విక-ఇంకనేదో శెలవీయవేడెద?

బృహ-తారచిన్నదిగనుక నేను లేనని దుఃఖపడకుండునట్లుగా జూచు చుండవలసినదని నుడివితినిగాని. యిందుగాదు.

విక-స్వామీ! మాటలునేర్చినవారితో మాట్లాడగలవారెవ్వరు?

బృహ-ఛీ, వదరకుము. చంద్రా! నేనుపోయివచ్చెదను.

చంద్రు-చిత్తము. మీయాజ్ఞ దాటక నుండువాఁడ.

విక-నీవట్లనే జేయుము. (అందరు నిష్క్రమింతురు)

తారాచంద్రీయము

తృతీయాంకము-

[ప్రథమరంగము - తారమందిరము లోభాగము]

[ప్రవేశము:-తార కూర్చుని కన్పట్టును]

తార--[స్వ] నాపీడ వదలినది. నూరుగజముల యెడముగానుండ ముసలికంపుగొట్టు సురగురునకు రూపవయోవిలాసాది శుభలక్షణములచే నొప్పెడి నేను కపటవృత్తిఁబూని "మిమ్మెడబాసియుండఁజాలననఁగా" నామాట నిజమని నమ్మిపోయెను. ఏవారైన నూరికిపోయిన వాని నూరేగునట్లు జేసిరేని వారిని నేనొక దేవునిగ భావించుకొని చంద్రునితోఁ గలసిమెలసి సుఖముగా బ్రతికెదను. (యోచించి) ఆహా! నేడు మొదలు పంచశరుని బరిహసించు హిమాంశుని దైవంబుగాఁదలంచి బద్ధానురాగనై యాతనితో యథేచ్ఛగానుండ నోమినపుణ్యా మింతయంతయని కొనియాడశక్యమా? [ప్ర] మదనసాయకా!

మద-[ప్రవేశించి] ఏమిశలవు

తార-పాఠశాలలోఁజదువుచున్న చంద్రునియొక్కసారి యింటికిరమ్మని చెప్పుము.

మద-ఎందుకు?

తార-ఆడుకొనుటకు

మద--[స్వ] ఈమె పతివియోగంబుచే నీయింటియందొంటరిగానుండ భయముజెందికాబోలు! చంద్రుని యాడుకొనుటకు పిల్చుకొని రమ్మని శలవిచ్చినది. (యోచించి) ఈ యింట దానొంటరిగా

నుండలేకున్న నేనుంటినిగదా? నన్ను సహాయముగాఁ గోరుకొనఁదగదా? నాతో నాడుకొనఁదగదా? (కొంచమూరకుండి) కాదు. కాదు. యీతార కాతారా పతియందు భ్రమదగిలియుండి యీపన్నుగడఁబన్నినదని తోచుచున్నది. (ప్ర) పోయి వచ్చెద. (నిష్క్రమించును)

[పునఃప్రవేశము:-మదనసాయక చంద్రునితో]

తార-చంద్రా! రమ్ము. యీపీఠ మలంకరించుము.

చంద్రు-(కూర్చుని) అమ్మా! నన్నుఁబిలచిన కారణమెయ్యది?

తార-చంద్రా! చెప్పెదను. నన్నమ్మాయనకుము.

చంద్రు-మరెట్లు బిలువవలయును?

తార-కొమ్మాయని.

చంద్రు-(కొంచమూరకుండి)తల్లీ! నన్ను బిలచినకతంబు శలవీయవేడెద

తార-(చిరునగవుతో) చంద్రా! తెలుపవలెనా?

(అనుబంధము 7)

సీ॥ ముచ్చటాడరప్రేమ ♦ ముప్పిరిగొనెసుమా
పచ్చవిల్తుండెద ♦ బగులునట్లు
పద్మబాణంబుల ♦ బట్టిగొట్టగఁజొచ్చె
నిదొజూడు తమిహెచ్చె ♦ గదరనేటి
కొంటిగనబ్బితి ♦ వోరినాకెమ్మోవి
పంటితొనొక్కుచు ♦ జంటితేనె
నంటఁగ్రోలితివేసి ♦ తుంటరిమరుఁడడు
గంటిపోవటులగా ♦ కుంటెప్రాణ
తే॥ ములను, దోడఁగబూను ని♦ప్పుడువిధాత్రు
కతుణమనపయిరంజిలె ♦ గాన త్రిదశ
పరగురుండూరికేగె ని♦ప్పట్లరాడు
నామనోరథ మీడేర్పు ♦ నాణెగాడ!

మదనసాయకా! యీచంద్రునికొక్క పీఠంబుదెచ్చియుంచుము
(పీఠిక దెచ్చి వేయుచున్నది-)
తార-ముద్దుసామి! యిమ్మదనసాయక పచ్చలగద్దియనొద్దికగా దెచ్చి
యుంచినది పెక్కుసుద్దులతో బనియేల? ప్రొద్దుబోవుచున్నద.
నీవీపీఠంబుపై గూర్చుండుము. (చంద్రుడు సంశయించును)
తార-సంశయం బేటికి? కూర్చుండుము.
చంద్రు-చిత్తము. (కూర్చుండును)
[ప్రవేశము: మోహనాంగి] (ఒక వైపునుండి)
మోహ-మదనసాయకా! మదనసాయకా! తార లేద టే?
మద-ఉన్నది.
మోహ-ఏమిచేయుచున్నది.
మద-కొంచెము నిదానించితివేని బయలునకువచ్చును.
మోహ-చెలీ! తలుపుదీసితివేని తారతోనొకసంగతిమాట్లాడిపోయెద.
మద-ఉండుముండుము. తొందరించకు.
మోహ-నీపుణ్యముగాని నేను తొందరగా పోవలెనే.
(మదనసాయక తలుపుం దీయుచున్నది.)
మోహ-(యోచించి) చెలీ! లోపలమాట్లాడు వారెవ్వరు?
మద-ఎవ్వరుండిరి?
మోహ-ఎవ్వరులేరా? అటులైన నేనువెళ్ళవచ్చునా?
మవ-(నిరుత్తరయగును)
మోహ-చెప్పవేమి?
మద-(నిరుత్తరయగును)
మోహ-(స్వ) ఇది నామాటకుమాఱుమాట జెప్పకున్నది. ఇదంతయు
నేదోయొక మాయగానున్నది. ఐనను మెల్లగా లోతుదీసెదను.
(ప్ర)మదనసాయకా! నీచెలికత్తెనగు నాయొద్దనా నీదాపరము
నిజముచెప్పక.
మద-దాపరమేటికి?

మోహ-దాపరములేనిచో లోపలికివెళ్ళి తారతో మాట్లాడివచ్చెదను.
మద-ఏమిమాట?
మోహ-ఏదోయొకటి. నీకెందులకు?
మద-అటులైన నిప్పుడు వీలుగాదు.
మోహ-ఇంకెప్పటికివీలు?
మద-ఒకగంటాగితివేని
మోహ-గంటవరకు తారకు నీకును తీరియుండునుగాని నాకుతీరదు.
మద-తీరక నీవేమిచేసెదవు?
మోహ-ఇకచాలు సరసము. నీతోనాకేమిపని తారతోగాని.
(అని సాగమకించును.)
మద-పోకు పోకుము. కొంచెమోర్చియుంటివేని తారయేవచ్చును.
మోహ-నేను వెళ్ళవలెనే. మదనసాయకా! లోపలికిపోనిమ్ము.
(అని గడ్డముపట్టుకొనును)
మద—సరిసరి. గుట్టుగలదాని వెల్లడి చేసుకొనుట న్యాయమా
యేమి? మాట పెదవిదాటిన కోటదాటును (యోచించి)ఎద్ది
యైనను కార్యారంభమునకు ముందే యోచనజేయవలయును.
మోహ-అవును నాకుంజెప్పుటకింతగా సంశయించెదవేల? గూఢముగా
నున్నదాని వెల్లడి జేయుటకు నేనంత వెర్రిదాననా?
మద—నీవును నావలెనే గుట్టుగలదానవని యెరుంగుదును. ఐనను చె
ప్పుటకు సంసయమొకమూల వేధించుచున్నదే?
మోహ-ఎందుకువే? చల్లకనివచ్చి ముంత దాచుకొన్న లాభమగు
నా? నిజముంజెప్పుము. నీవు నిజముచెప్పవేని లోపలికివెళ్ళి
సంగతిగ్రహించకుండ వెళ్ళను.
మద—(స్వ) ఈపీడ నిజముం జెప్పుదనుక వదలునట్లులేదు. (యో.)
చెప్పినమాత్రిమేమి?][ప్ర] మోహనాంగీ! అలాగే చెప్పెదను
గాని యీసంగతి నొరులచెవిని బడనీయనని వాగ్దానముం
జేసెదవా?

మోహ-యీసంగతి నాచెలికత్తెలకైనను జెప్పను.

మద-నిజము? చేతిలోఁ జేయివేయుము.

మోహ-నిజము. (అని చేతిలోఁ జేయివేయును.)

(అనుబంధము 8.)

మద-సీ॥ శిరమునంటుచునుండె ♦ సరసిజారికిదార
కరకంకణాల్ ఘల్లు ♦ ఘల్లుమనఁగ
నలుగుబెట్టెఁగపోల ♦ ముల పయిఁగమ్మలు
తళతళకాంతులు ♦ దళుకులెత్త
నభిషేకమొనరించి ♦ యాతని నెజేకురుల్
దడినొత్తి చిక్కొల్ల ♦ సడలఁజేయఁ
దిరముగు గస్తూరి ♦ తిలకంబు దాఁదిద్ది
వరభూషణంబు లిం ♦ పలరఁజెట్ట
గీ॥ వేడ్క శిగకును విరజాజి ♦ విరులుజుట్ట
నతిదుకూలాంబరములు స ♦ మ్మతిగఁగట్ట
సొగసుగులుకెడి పనుల నా ♦ సుదతిచెట్ట
డెందమునఁ జేసెనాతని ♦ శీకుముట్ట॥

తార, చంద్రుని యనేకవిధంబుల నలంకరించి సరస్నానంబులు బసిండిగిన్నెలోనుంచి కరకంకణక్వాణమెసఁగునట్లు విరజాజిసురటిచే విసరుచున్నది. వారేకాంతంబుగా నెంతెంతపనులు సేయుబూనెదరోఁ గుట్టుగలదాని బట్టబయలు జేసితిని. యిది రాద్ధాంతముఁ జేయఁదగదు సుమీ.

మోహ-నాసంగతి నెరుంగనట్లు బల్కెదవేమి? నేనిది వెల్లడిసేయుట కంతతప్పెదెలియని దానిననుకొంటివా?

మద-నీవు తప్పుతెలియనిదానవని చెప్పనగునా?

(తెరలో)

తార-మదనసాయకా! మదనసాయకా!

మద-ఏలనమ్మా!

తార-ఏమిచేయుచుంటివి. ఇటురమ్మా.

మద—ఇదిగో! వచ్చెద. (రహస్యముగా) మోహనాంగీ! నీవు వెళ్లుము. తారనన్ను బిల్చుచున్నది. నేను లోపలికి వెళ్ళెదను.

(నిష్క్రమించును)

తార-మదనసాయకా! పరమాన్నంబుల బంగరుపళ్ళెరమందుంచుము?

మద-ఉంచివచ్చితిని.

తార-[చూచి] పీఠికయేది?

మద-ఇదిగో. (అని లోపలికిఁదీసికొనిబోవును.)

తార-చంద్రా! నీవీ పీఠంబుపై గూర్చుని పరమాన్నంబుల భక్షణ సేయుము.

చంద్రు--చిత్తము.

తార-(కొంచెమూరకుండి) ఈతాంబూలంబు గ్రహింపుము. (అని చేతికిచ్చును,

చంద్రు- (తాంబూలము వేసికొనును)

తార-చంద్రా! కొంతదనుక శృంగారచేష్టల ప్రొద్దుబుచ్చుకొందమా?

చంద్రు-శృంగారచేష్టలన నెటువంటివి?

తార--ముందు నోటవచియించి పిమ్మట ననుభవముఁ జేసెదలెమ్మా.

చంద్రు-అటులనేకానిమ్ము. (అనుబంధము 9)

తార- సీ॥ కందుకక్రీడను ♦ కౌశలమతినాడ
బోదమా? యుద్యాన ♦ భూములకును

చంద్రు- ఉద్యానవనమునకేల? నొప్పుగా నీయింట
నాడుకొందము మన ♦ మేడపైన

(కొంతసేపు బంతులాడుదురు)

తార— బంతులాడితిమింకఁ ♦ బ్రౌఢిమీరఁగ రాస
కేళులాడఁగరమ్ము ♦ మేలెరింగి

చంద్రు— రాసకేళులనేటి ♦ రాచకార్యంబింత
దనుకనాడి యెరుంగఁ ♦ దరుణినేను

తార— నీవెరుంగవేనిఁ జూపించెదలెమ్ము రాసకేళీలాడుట

గీ॥ ప్రౌఢతనము వెలయజోడు ♦ బాయకుండ
గూఢమణి నాడుకొందమా ♦ రూఢమతిని
చంద్రు—— గూఢమణియననెట్టిద ♦ గోచరంబు
గామనంబుకు దోచె ♦ నిక్కముగదల్లీ !

గూఢమణియనిగూఢముగాబల్కుటయేగాని పిల్లియాటయేగదా?

తార--నీకు దెలియనిదేమున్నది. (పిల్లియాట యాడుదురు)

చంద్రా! ఇంక నేమి యాడుకొందము?

చంద్రు-తల్లీ ! నేనాటలచే గాలయాపనఁ జేసితినేని చదువువ్యర్థమగును. గాన యారామమునకుబోయివచ్చి చదువుకొనియెద.

తార--ఎల్లప్పుడును నొకటేచదువు. ఎంతచదివినను అంతె. (తనలో) నామనోరథ మీడేరు సమయము సంఘటిల్లినది. యీచంద్రుని ముందు నుపవనంబున కరుగ నియమించి వెంటనే తగు ప్రయత్నముతో నేను బోయెదగాక. (ప్ర) చంద్రా! పోయిరమ్ము, (నిష్క్రమింతురు చెరియొక వైపున) (అనికజాగును)

——:o:——

[ద్వితీయ రంగము: ఉద్యానవనము]

—••o••—

[ప్రవేశము: చంద్రు.]

చంద్రు-(ఆశ్చర్యముతో) (అనుబంధము 10)

మ॥ ఘనతం బల్లవ పుష్పకేశరములం ♦ గళ్యాణ మొప్పింబిక
ధ్వనులం గన్నులఁ బండువై పరిమళ ♦ వ్యాప్తిన్వెలింగెన్వ సం
తుని మాహాత్మ్యముచేత, నివ్వవము నెం ♦ తో నింపుసొంపారె నీ
జనసందోహ మనీష లీతతిమహా ♦ సంతోష మయ్యెంజుమీ ॥

[ప్రవేశము: తార] (ఒక వైపునుండి)

చంద్రు-(విచిత్రముగా జూచుచు, (తనలో)

గీ. కలికి! గాదిది చిలుకల కొలికి! గాని
కొలికి! గాదిది యలరుల ♦ ములికిగాని
ములికిగాదిది క్రొమ్మించు ♦ తళుకుగాని
తళుకుగాదివి జేజేల ♦ పొలతి! గాని॥

ఉ॥ కంబుగళంబు లంబుయమ ♦ కంబుగజంబు నభంబుకొను చ
క్రంబుకుచద్వయంబల శు ♦ కంబువచోర రచనంబు విద్రుమా
భంబధరంబు దర్పణ ని ♦ భంబు ముఖంబుస్మితంబు చంద్రికల్
భంబునఖంబుడంబు కర ♦ భంబుల బోల్గొడలంబు జాక్షికిన్ ॥

ఆహా ! యీమూడు లోకంబులలో నీ చేడెకునీడగు పూబోడినియిదివరకు చూచియుంటిమా? ముందుజూడబోవుదమా? వహ్వా! ఈ చెక్కెళ్ళ తళ్కులు, ఈ నేత్రంబుల బెళ్కులు, ఈమట్టియల గిల్కులు, ఈనిక్కులు, ఈసొక్కులు, ఈతక్కులు, నవ్వివరించికైన నెంచవశమా ? పరవశముగాని (మరల దిలకించి)

క॥ చూడక నుండగరాదీ
చేడెసొబగుఁ జూచినంతఁ జెదరును మనముల్
నేడేమిటికివ్వనిఁజెర
లాడఁ దలచివచ్చెఁ దెల్ప ♦ దప్పనినాకున్ ॥

(తార సమీపించును)

చంద్రు-(వెలవెలబోవుచు తనలో) ఆహా ! నేడు నాపాలిటనెంతపాపిష్టిదినము. గురువుభార్యను గుర్తించనేరక నెవ్వరోయని దలంచి విరహావేశంబుచే నెన్నెన్నో వచింపదగని వాక్యంబు లీనోట వచించి యెంత పాదిత్యము సంపాదించుకొంటిని ? (ప్ర) తల్లీ! నమస్కారము.

తార-ఆహా ! ఇదియేమి ? మనమొక వయస్కులము గదా ? నాకేల నమస్కారము. (స్వ) ఈ చంద్రుండిది యనుచితమని తలంచక తల్లీ! యని బిలచి భయభక్తితో నమస్కరించు చున్నాడు. (యోచించి) నేను యోచించక ముందుగా నిది తప్పుపనియని యూహించితి. నేనెంత తెలివిమాలిన దానను? విటీ విటులకుఁగూడ నప్పుడప్పుడిట్టి మర్యాదలుండుట కద్దుగదయేకాబోలు.

నీతడిట్లు చేసినది? నేను గ్రహించనైతిని. ఐనను ఈతని సాంగత్యము చేతనైన కొన్ని రహస్యముల గ్రహించెద. (సందియముతో) తల్లీ! యని బిలచెనే? ఏకారణముచేతఁ బిలచెనో? (ఆకాశము దెసఁ జూచి) ఇతరులు సంశయించకుండునటుల పగలెల్లఁ దల్లియని బిలచుచు, ప్రొద్దుగ్రుంకిన వెంటనే భార్యగా నెంచి కౌఁగిలించుకొని మరుకేళిఁదేలుట కాముకులనైసర్గికము గదా? దీనికంతగా యోచించనేల? (ప్ర) చంద్రా! నీకు శుభమగుగాక!

చంద్రు- క॥ ప్రకటితగతి నారామము
నకు నొంటిగవచ్చు ♦ టొప్పునా, నాకడ నీ
విక నున్న లోకులూరక
పకపక లాడుదురు ♦ గేలిబట్టుదురుబలే॥

తల్లీ! సద్గుణకల్పవల్లీ! నీవీ సరణి సిగ్గువిడచి నాసరస జేరుట నీ సరివారెవ్వరేనిఁ జూచిన మోసము చేకూడును.గావున నీవిక గుట్టుగ గృహంబునకు పొమ్ము.

తార-(చిరునగవుతో)

గీ॥ వచ్చినానుర పనిగల్గి ♦ వచ్చితేమ
రేమి రా, రాజవనుచు నీ ♦ కీయ రెండు
నిమ్మపండ్లను దెచ్చితి ♦ నెమ్మి జేరఁ
బట్టి చేపట్టకను వెళ్ళ ♦ గొట్టఁదగునె?

చంద్రా! నేనొక్కసంగతిదెల్పెద. సది యెద్దియన దేవతల సన్నిధికిని గురువుల సన్నిధికిని రాజుల సన్నిధికిని నారీమణుల సన్నిధికిని రిక్తహస్తములతోఁ బోవుట దగదను సామెత యెల్లవారలకుయెరుకయేగదా?

చంద్రు-అవును

తార—నీవు రాజవని కానుకగా నేనీ గజనిమ్మపండ్లదెచ్చితిని. యిట్టి ఘనతరంబగు గజనిమ్మపండ్లను నీమృదుకరకమలంబులంబట్టి నా

మనోభీష్టమును నెరవేర్పఁ దలంచక తిరిగిమందిరంబున కరుగుమని యతికఠినంబుగాఁ బల్కుట నీకొప్పిదమేయగును. కాని నాదేతప్పకాబోలు. ఆహా! నేనెంత తప్పొనరించితిని.

చంద్రు—అమ్మా!

గీ॥ తగదు తగదిక నీకింత ♦ తెగువమాగువ
జగతిఁగలవార లిదివిన్న ♦ నగరె,యపయ
శంబుమగనికిగాదె, క్షీ ♦ రంబువంటి
కులమునకు వన్నె క్రుంకదే ♦ కువలయాక్షి!

తల్లీ! సాధ్వీమతల్లీ! నీవింక నెట్టిపనిఁజేయుమన్నను నేయొప్పెదగాని యీక్రూరకృత్యమున కేనొప్పజాలను.

తార-మనోవల్లభా! నీవప్పల్లవాస్త్రుని కేళికి నొల్లనియెడ నేనీ మగని నొల్లను. కాపురము నొల్లను, కులమునొల్లను, మానమొల్లను చుట్టపక్కముల నంతకుమున్నే యొల్లను. నాయుల్లము నీయందే జల్లుజల్లుమని పల్లవించుచున్నది. నన్నేమి చేసెదవు?

చంద్రు-అమ్మా! నీవాడినవెల్ల నొల్లనని పట్టుగాఁబట్టి జరుపుకొనుట బాడియగునుగాని నాయొద్దనుండుట యొద్దికగాదు. లేచిపొమ్ము. నాచిత్తమెరుంగక నిట్లుబల్కుట నీకుభావ్యమా? ఐనను ఇంత మాత్రమునకే నేనిట్టి కట్టడిపని కొడిగట్టి పాపమును మూటగట్టుకొందునా?

తార-మనోరమణా!

ఉ॥ నీ నెరనీటు నీసొగసు ♦ నీరసికత్వము నీదుప్రాయముల్
నీనవమోహనాకృతియు ♦ నీదువిలాసము నీసుగోష్ఠియుల్
మానకజూచిచూచి ♦ యభిమానముచే భ్రమదాచిదాచి నా
నేనలమారుబారికి స ♦ హించగలేను గృపన్వహించరా॥

తారాపతీ! (అనుబంధము 11)

సీ॥ నమ్మితి నీశరీ ♦ రమ్ము నమ్మితినీకు
గమ్మవిల్తునికేళి ♦ గలయుజుమ్ము

మానరా! వగలింక ♦ నానరా! మోవి నీ
దాసరా! నీపాద ♦ మానజుమ్మీ
రార పూవాన్పుపైఁ ♦ జేరి మనోరథ
మారసి దీర్చుట ♦ మేరజుమ్మీ
చాలురా! చలము జాగేల చేసెదవురా!
బేలను నన్వీడ ♦ మేలెజుమ్మీ
గీ॥ వేవిధంబుల నను బ్రోచు ♦ వేళజుమ్మీ
పరుల కంటనెబడకఁ గా ♦ పాడుజుమ్మీ
గుట్టు బయలయిపోయిన ♦ రట్టు జుమ్మీ
దేహియన నాస్తియుండిన ♦ దేనిజుమ్మీ.

చంద్రు–(తొలఁగి చెవులుమూసికొని) హరిహరీ! ఈమెకా పరమేశ్వరుండు మంచితలంపు గలిగించుగాక. అమ్మా! ఈ దుర్నీతి నీకెట్లు పట్టువడెను? చాలు. చాలు. ఎంతమాటాడితివి? ఎంత క్రూర ముగ్గడించితివి? తగునా?

తార–ఓరీ! నాయింగిత మెఱుంగవైతివిగదా? నేనవ్వంచశరుని వంచనల కోరువలేక నెంచరాని తమిమించి నిన్నింతగా వేడితినే? వన్నెకాడా! నిన్ను చిన్నటనుండి పెంచి పెద్దనుఁ జేసినందుకు నిన్నుగూడుటకు నాకిసుమంతయైన స్వాతంత్ర్యములేకబోయినదే? కానిమ్ము, పంచపలవ! యీవంచనలేల? నామాటవిని యొక్కసారి నీబిగి కౌగలిమ్ము. (అని దగ్గరకుబోవును.)

చంద్రు–(దూరముపోయితనలో) నేనెన్నినీతులు బోధించినను ఈమెనా చిత్తంబెఱుంగక నానీతులం బెడచెవిని బెట్టుచున్నది. (ప్ర) తల్లీ! కన్నయింటికిఁగొన్నయింటికి వన్నెఁ దేవలయునుగాని మున్నున్న మన్ననను సున్నజేయుపనిని దలఁపెట్టుట బాడియగునా? యోచించుకొనుము. నీవొకరిచేతఁ జెప్పించుకొనదగినదానవా?

తార–ఔరా! యేమి నీ నేర్పరితనము.

కం॥ గిరికుసుమ మడవివెన్నెల

సరసులు, ధీరులును, లేని ♦ సభమన్నమునఁ
బురుషుండు లేనియౌవన
మరయగ నిష్ఫలముగాని? యమరునె ఫలముల్?

చంద్రా! తడవుసేయకు. నామనవిని కానిమ్ము. సిగ్గువిడిచి నోటితోఁ జెప్పుకొనుచుంటిని. ఐనను మావంటి యతివల మతులనరశి రతులఁదేరని మీవంటి చతురుల యౌవనంబు వింత యేగదా? నాయందంతఃకరణయుంచి నీస్వాంతంబునం దావంతసేపు యోచనసేయుము.

చంద్రు–(చెవులుమూసికొని) శివాశివా!

ఆ॥ వె॥ సరసజాక్షి! వికల ♦ చరితుడైనను, వెఱ్ఱి
యైన, మఱి కురూపి ♦ యైన, ముసలి
యైన, మగఁడె దేవుఁ ♦ డని పతివ్రతలెద
నెంచు చుంద్రు గద? ప్ర ♦ పంచమందు.

అట్టి పరమధర్మంబు నొకమూలఁ బాఱిపెట్టి పతిశాసనం బతిక్రమించుట మీబోటి పరమ పతివ్రతలకుఁ బాడియగునా?

తార—కాదుకాదు. తొగలరాయడా! నామాటవినుము. మగఁడు మగఁడనగాఁ గంటికి గంటికితగిలిన వగకాడు మగడుకాని, పుస్తెగట్టినవాడు మగడగునా? అదియట్లుండ నీవంటి వగకాని వగజేసికొని బ్రతుకునది మగువయగునా! అది యగచాట్లమారి ఖగముగానిఁ బాగుగ యోచించుము?

చంద్రు–ఆహా! నీవెంతదానవు.

తార–నీచెంతకు జేర్చుకొనవేని చింతకు లోఁబడుదాననే!

చంద్రు– గీ॥ ఏలనే మనకీలాటి ♦ గోలలేల?
బేలతనమున బల్కెదు ♦ చాలుచాలు
సురగురుం డిది విని నను ♦ జూచి యాగ్ర
హంబుమదిబూని శపియించు, ♦ నంబుజాక్షి! ॥

తల్లీ! నీవెంత క్రూరకృత్యంబున కొడిగట్టితివి?

తార—మనోహరా! నేనుగాదు.

గీ॥ పటిక దీర్చిన బంగరు ♦ పైని ఘటిత
మైన, మణివలె వెలిగెడి ♦ యౌవనంబు
బొందువారికినే ప్రొద్దు ♦ మోహచింత
బొందుగాని వేరొక్కటి ♦ బొందగలదె?

చంద్రు-ఇట్టి విపరీత కార్యంబు దలపెట్టు టెంతయు నపయశంబని యెఱుంగవో?

తార—నీకిటువంటి నీతులేల? (అనుబంధము 12)

చం॥ సరసిజవైరిమారురతి ♦ సౌఖ్యముబొందుము నన్నుఁ బ్రోవు మీ

చంద్రు-
పరులను జేరవెట్టివలెఁ ♦ బల్కెదు మన్మథబాధ కోర్వక

తార—
కరము గురుండు నిన్ను బ్రియు ♦ గాఁగనుమన్నది నీవెరుంగవే?

చంద్రు-
హరహర! మద్గురుండిటుల ♦ నాడెనె? సందియమొందకం బళా!
తారా! ప్రియశబ్దమున కపార్థముఁజేసి చెప్పుచుంటివా!
ఔరా! వింత.

తార-అపార్థమా? సరియైన అర్థమె యిది?

చంద్రు—తల్లీ! తనమానస మెట్లుండునో లోకమంతయు నట్లేయని తలంచుట నెల్లరకు సహజ పాండిత్యమేయగును ఐనను

గీ॥ పరుల భామామణులపయిఁ ♦ బరధనములఁ
పైని భ్రమనొందు చెనటులు ♦ బహువిధముల
నరక కూపంబులోబడి ♦ పొరలుదురని
బుధులు తెల్పంగ వినలేదె ♦ పూవుబోణి!

ఆహా! నేనీరోజు నిదుర లేచినవెంటనే నెవరిమొగముఁ జూచితినోగాని కర్ణకఠోరంబగు వాక్యంబులు చెవులార వినవలసివచ్చెఁగదా?

తార—ప్రియా నీవు కలువలరేడవు. నేను కలువకంటిని. నీవు తారాపతివి నేను తారను. నీవమృతాకరుడవు. నేనమృతాధరిని.

ఇట్టి సంబంధముండ నేనునీకుఁ బెరదాన నెటులనైతిని? నీకును నాకును చుట్టరికమిదివరకే వదలక బొదలుచున్నది. నీమది యొక్కింతదనుక యోచించి యిదినిజమైనయెడ మదనుని కదనంబున కదనిదియని గదియుటకు గ్రక్కున లేచిరమ్ము. లేదేని యిట్లనే శ్రీరంగ నీతులతోఁ గొంత ప్రొద్దుబుచ్చుము.

చంద్రు—తల్లీ!

కం॥ వలుగాకి మారుబారికి
నిలువగలేనట్టి నీవు నిలకడతోడన్
నిలచెదవే యమునిబారికిఁ?
బలుదెఱగుల నిటుల బల్కఁ బాడియె తల్లీ.

అమ్మా! ననుగన్నతల్లికిని నీకును ఆవంతయైన భేదముండెనా? యింతపాపకార్యముఁ జేయ సమకట్టుమని పట్టుగాఁ బల్కుటకెట్లుబుద్ధి బొడమెను? ఐనను నన్నిట్లు జేయుమనుట నీకు న్యాయమా? యీ మాటవిన్నవారెల్లరు నన్ను ఛీ! యని చీవాట్లుబెట్టరా? నీవిట్లుధర్మమును బూని యభిమానమువీడి మోహపాశమునకులోబడిపల్కుట బాడిగాదుసుమీ? నీవు తప్పుదెలియనిదానవా?

తార-ఔను! కాకిముక్కునకు దొండపండు గట్టినట్లు నావంటి యౌవనాంగికా శతవృద్ధు లభించినందుకు నాచిత్త మెంతసంతాపము నొందుచున్నదో నీవే కాసంత సేపు యోచించుము?

చంద్రు-తల్లీ! యిట్టిబుద్ధులతి దూష్యంబులని యెరుంగవో? నీకు దెలియనిదెద్దిగలదు? నీవిట్టి చెడుబుద్ధిబూనుట యెంతతప్పు? ఎంత సాహసము? ప్రాణంబు లస్థిరంబులగునపుడు కాయంబులు స్థిరంబులా? యీనాల్గు దినంబులు మర్యాదగా జీవించిదాటిపోవుట కీర్తిగాని? (అనుబంధము 13.)

తార—చంద్రా!

సి. ఖ్యాతిగా శ్రీరంగ ♦ నీతులు దెల్పెద
వేల? నాతో రతి ♦ దేలగాదె?

కన్నపుత్రికయని ♦ యెన్నకవాణిని
గూడువాక్పతికది ♦ గూడదనిరె?
దాశకన్యాకేళి ♦ తప్పుగానెంచి ప
రాశరముని వెలి ♦ జేసినారె?
మేనకసంబంధ ♦ మూనిన యగ్గాధి
సూనుని కులములో ♦ హీనుడనిరె?
గౌతమిసతిపొందు ♦ గాంక్షఁ జెందిన నింద్రు
స్వారాజ్య మేలనీ ♦ రైరె సురలు?
మేనత్త రాధతో ♦ మెలఁగెడి కృష్ణున
కిది దూష్యమని యెవ్వరేనియనిరె?
గీ॥ వారికన్నను నీపరిభా ♦ వంబు ఘనమె?
మున్ను మునులంతవారలు ♦ ముదితలిండ్ల
సేవకులుగారె, యీరిత్తభావమేల?
నాకుగాఁ గల్గెనా నీకు ♦ పోకలెల్ల.

నిర్దయుడా! దిరిశన పువ్వుకన్న మృదుతరంబగు గాత్రంబునకు వజ్రమువలె నతి కఠినచిత్తము దాపరించినందుకు నా స్వాంతంబెంత సంతాపబడుచున్నదో మీబోంట్లకేమి తెలియును,

చంద్రు—(స్వ) ఆహా! యేమియీవింత. (ప్ర)

కం॥ ఈపాండిత్యము నెక్కడఁ
జేపట్టితొ గాని దీనఁ జేటగునింకన్
బాపసమీహితమగు రతి
యే పుణ్యంబనెద వెంత యిచ్చకమమ్మా!

మేలుమేలు నీవంటి చదువరిని యింతవరకు నాగన్నులతో కని యెరుంగను. ఐనను మీవంశపరంపర మోక్షమార్గమునకిట్టి పనులే యాధారముకాబోలును? నాకొకరితో సాటియా? అది యటుండ పరసతీరత్నంబుకన్న పాపంబు వేరొకటి కద్దా? మనమెరుల కంట బడకుండ నీపాపంబు జేయగలముగాని దైవము కంటబడకుండఁ జేయఁ

గలమా? చాలుచాలు, నేనిట్టి యధర్మకృత్యంబులుసలిపి పలువురిచే దూషింపబడి పాపమును మూటగట్టుకొని మోయఁజాలను.

తార–ఓరీ! సంభోగజ్ఞానహీనుఁడా!

చంద్రు—ఏమీ ఇంతీ! నన్నింతమాటంటివి? అనిననేమిలే.

తార—(చిరునగవుతో) మనోహరా! దరహాసచంద్రికచే నీమనశ్శశికాంతామణిని వెన్నవలె గరఁగఁజేసి నాకున్న ఖిన్నతను వెన్నుదన్నువరకు నిన్నెన్నిమాటలన్నను గన్నులు మూసికొని నా కన్నులయెదుట నూరక వదరకనైన నుండుము.

చంద్రు—ననబోణీ! నీవనదలచిన వెల్ల నొక్కటియైన బీరుపోనీక యని యాఘనంబు నీవేయనుభవించుము. ఇంతమాత్రమునకే నాఘనతకు ముప్పురానేరదు. నీవు గురుసతి వగుటచే నీవన వచ్చును. నేనుఁ బడవచ్చును తప్పుగాదు.

(అనుబంధము 14)

తార–సీ॥ కలహమేలర కనుల్ ♦ గల్గినందుకు గాంచ
వలసిన నీరూపు ♦ వలచిగంటి
వలపులు నిలుపలేను ♦ తళుకుచెక్కులముద్దు
లిడుకొమ్మటని మరీ ♦ యడుగుచుంటి
మొలక నవ్వులముద్దు ♦ గులుకుచు నొకమాట
కిలకిలలాడుచు ♦ బలుకుమంటి
అల కృష్ణుడా బృందఁ ♦ గలసి సుఖించిన
ట్టుల, నీవు ననుగూడఁ ♦ గలయుమంటి
గీ. చాలుచాలింపు మీనీతు ♦ లేలనంటి
నడరు గ్రీష్మంగఁ దత్తర ♦ పడుచునుంటి
సమ్మతిగ నొక్కసారి కా ♦ నిమ్మటంటి
కోర్కెదీర్చితో మఱిమఱి ♦ కొసరనంటీ.

చంద్రు-(తలవంచి నిరుత్తరుఁడగును)

తార—(స్వ) ఇంక నీసరసహీనుని వేడదగదు. నా యిచ్చవచ్చినట్లు దూలనాడి చూచెదను.

(ప్ర) కాంతా!

గీ॥ నీదు శృంగారమును నెర ♦ నీటుగాంచి
భ్రాంతి నొందితి నీవింత ♦ బంటవనుచుఁ
గాననైతిని, మగరూప ♦ మూసినట్టి
బొమ్మవని తోచె నోర ♦ నిర్మోహి యిపుడు.

కఠినుఁడా! నీవనంగుఁడవైన మాబోటి కాంతారత్నంబుల కిసుమంతయైన జింత సంఘటిల్లదుగదా? నీవెంతవాఁడవురా! (స్వ) వీని నెంతో ఘనముగా వేడ సంతోషమును దూపించుటచే రోషము నులేక మానస విహీనమగు రాతి బొమ్మవలెఁ జూడనొప్పెను. మీద జేయవలసినదేమి? బెదరించికూడ చూచెదను. (ప) ఓరీ! నామాట విననైతివా? నీగురువు వచ్చినతరువాత నీపడుపాట్లుచూడుము.

చంద్రు—నేనికార్య మధర్మమని యొప్పనైతిని. యీ సంగతినెల్ల మద్గురూత్తమునకు నీవు విన్నవించినంతనే యమ్మహాత్ముఁడు నమ్మునా? యమ్మహాత్ముడు నమ్మినను నాదైవము నమ్మ వద్దా? కానిమ్ము.

తార—ఓరీ! పాయసంబుకన్న ప్రాణంబు తీపియనునది యెఱుంగవా?

చంద్రు—ఎరుగకనేమి? నాకు ధర్మహానికన్న ప్రాణహాని యెక్కుడు కాదు. నేనిక పాఠశాలకేగెద.

చంద్రు—ఔనా! పోయెదవా? స్త్రీలు సాహసింపఁ దొడఁగెనా జేయ నికార్యమే లేదు. నాకున్న బాళియంతయు వెలిబుచ్చితిని పొమ్ము.

(తలనూపును) (చంద్రుడు నిష్క్రమించును.)

(ద్వితీయరంగము: ఉద్యానము.)

[ప్రవేశము: తార-మదనసాయక]

తార—(స్వ) నామనోహరుండు కంటికి కరవైనవెంటనే మదనుండద యొండై యదను నిదియని పదునుగలబాణంబులచే నా యెద బగు

లునట్లు కొట్టుచుండెనే. నాకేదియుఁ దోచకున్నది. నేనిమి సేయుదును?

మద—అమ్మా! నీవింతగా చింతిల్లకు మనమా మన్మథుని కరుణకుదగిన నవారము. ఒక్కింతదయారసంబుంచి రక్షించుమని కొనియాం డితివేని యాతండు మనఃకాఠిన్యము దొరంగక కంఠముఁ గత్తి రించు నా యేమి?

తార—అవును. (అనుబంధము 15)

చ॥ మరుఁడ! మొరాలకించు సుమ ♦ మార్గణబాధలకోర్వలేక నే
శరణనియంటి, నన్విడచి ♦ చయ్యన బొమ్మటు పోకయున్న మ
మ్మిరువుర రెండుగన్నులుగ ♦ నిష్టముగాఁ గని పుష్పబాణముల్
బరపుటధర్మ మార్గమగు ♦ బాడియె నన్నొకదాని నేచుటల్॥

గీ॥ హరిహరాదులకైనను ♦ సరకుగొనని
ధీరుఁడవు నీవు, సతులెంతవారు ♦ కినుక
మాను, పిచ్చుకపై బ్రహ్మ ♦ బాణమంద్రు
బాలలోర్తురె నీయట్టి ♦ ప్రౌఢగతికి.

(కోపముతో) కం॥ వనితల నేచుట ఘనమా?
వినుమా, నిన్నే మనందు ♦ వేడుకతోడన్
గొనియాడిన ఫలమించుక
యును లేకన్బో యెగదరఁ ♦ యోరిద్రోహీ!

కఠినుఁడా! నిన్నెంత వేడుకొన్నను కాసంతయైన దురంతంబు నంతంబునొందించవైతివి. నిన్నేమని కొనియాడుదు? నెంతనిదూషింతు?

కం॥ దోసమటంచని యెన్నక
భాసురముగ సతులఁబట్టి ♦ బాధించెడిని
న్గాసిలిగఁజేసి, రూపము
నాశము జేయంగరైరి ♦ నాకసదీరన్॥

దుర్మతీ! పాపముదలంచక మావంటి పాంథులఁ బట్టి బాధిం చెడి నీరూపము నేపుణ్యుఁడైన మాపిన పిమ్మటగాని వధూవరుల కష్ట

ములన నెట్టిపో యెరుంగక హాయిగ నుందురు.

తే॥ చపలచిత్తుఁడ ♦ చెడు పిశాచములరీతిఁ
జెట్లపాలై నక్కడుబంట్లఁ జేర్చుకొనిన
చెడుగవౌ నీవు పాంథుల ♦ జేరి బాధఁ
బెట్టకుందువె పలుగాకి ! చెట్టవగుచు ॥

తుంటరీ ! మంటలో బడుమిడుతకైవడి యమ్ముక్కంటి కంటి మంటచే నడుగంటి మంటిపాల్గాక మావంటి వాల్గంటుల నేడ్పించుట కుంటివా ? (చెట్లదెసఁజూచుచు)

తే॥ కోకిలామావిచిగురుల ♦ గ్రొవ్వుదలకు
నెక్కెనటే, లేకయున్న నీ ♦ నిక్కులేల ?
నీకుదోడుగ నాపలు ♦ గాకి చిలుక
లగ్గువగఁ గూయసాగె నే ♦ సిగ్గువిడచి.

క॥ అల మధుపానులకును బలు
చులకని గుణములగుఁగాని ♦ సుగుణముగలదె ?
యళులార ! గనుక నే మి
మ్ములఁ సంపఁగి జేరనీయదు మోదముమీరఁగ॥

సఖీ ! మనమివ్వనంబునందుండి యేమి సుఖ మనుభవింపను ? మెల్లమెల్లగా గృహంబున కేగితిమేని కొంతవరకు మేలుగానుండు.

మద--అవును నిజమే. (ఇరువురు నిష్క్రమింతురు.) (అవనిక జారును)

—•••0•••—

తృతీయరంగము పాఠశాలాగృహము.

——:o:——

[ప్రవేశము:చంద్రుడు]

చంద్రు——(స్వ) ఆహా! స్త్రీలెంత సాహసులు. నేనధర్మమున కొప్ప నని గట్టిగా జెప్ప నత్తారాసతి కోపముఁ దెచ్చుకొని మీగురువుగారు వచ్చినపిదప నీపడుపాట్లు జూడు"మని స్ఫుటముగాఁ బల్కినదే? అక్కటా! అగ్గురూత్తముం డరుదెంచినవెంటనే

యాతరుణీమణి కలవిలేనివికల్పించి చెప్పి నన్నేమిజేయించునో గదా? (యోచించి) యిప్పుడే నాకొక యూహ బొడమినది గురువరుండు గృహంబు జేరకమున్నే నేనచ్చటికేగి యాసరసిజాక్షిని నాస్వాధీనంబు జేసికొని ప్రాణంబునిలుపుకొనియెదగాక.

——:o:——

చతుర్థరంగము——తారఅంతిపురము

[ప్రవేశము:చంద్రుడు.]

——:o:——

చంద్రు--తారా! తారా! తల్పుదీయుము.

తార——తల్పు. నీవెవ్వఁడవు ?

చంద్రు——నేనుచంద్రుఁడను.

తార——ఐననేమి ?

చంద్రు——ఏమిలేదు, తల్పుదీయుము. నీపుణ్యముగాని.

తార-పుణ్యములేదు, పాపములేదు. తల్పుతీయుటకిది సమయముగాదు పొమ్ము. నీతోఁగావలసినదేమి ?

చంద్రు- (అనుబంధము 16.)

సీ॥ తల్పుదీయుటకేల ♦ తడవుజేసెదుతార
నిలచియుండగలేను ♦ నిమిషమైన
తార- తల్పుగడియదీసి ♦ యిలుజొరనిచ్చిన
యలివేణులపహాస్య ♦ మాడరటర
చంద్రు-ఈలాగురిత్తగా ♦ కాలయాపనసేయ
నేలాగు, తాళుదు ♦ నే లతాంగి
తార- చాలు చాలోర్వ నీ సరసము దెలసె నీ
యాలోచనలు సేయు ♦ టాడికలెర
చంద్రు—— గీ॥ అక్కటా ! కఠినముబూని ♦ యన్యరీతిఁ
జిక్కులిటుబెట్టి చేసెదా ♦ చెట్లపాలు

తార—   ఔర ! మితిమీరి వెక్కస ♦ మూడుమెల్లఁ
జూడ, నేనక్కరగలట్టి ♦ జాడలేదె?

చంద్రు-తారా! నీవునాకక్కరగల్గియే యుంటివిగాని నేను నీకక్కర బట్టినట్టువేదు.

తార-నిజమేపో.

చంద్రు-అబద్ధమా?

తార-అటులై తల్పుదీయుచుంటిని. (అని తల్పుదీయును)

చంద్రు-(యెందరగా)   (అనుబంధము 17)

ఉ॥ తాళఁగఁజాల వందనము ♦ దాకొని జేసెదనో! లతాంగి! జా
గేలనె మేలిమోవి సుధ ♦ నీయెడఁ గ్రోలఁగ నీక నేరముల్
జాలగ నెన్నితో మరుని ♦ సాయకధార పరంపరల్వోసఁ
గ్రాలుచువచ్చి నన్గదసి ♦ కారియబెట్టుచు జంపబూనవే॥

సీ॥ మదిరాయతాక్షి ! నీ♦ మది రాయిజేయుట
మర్యాదగాదు నా ♦ మాట వినవె
యెదురాగ్రహము మాను ♦ మెదురాడగాఁజాల
నదిగాకఁ దలదాకె ♦ నంబుజాక్షి !
నీదు మానసమును ♦ నే గాంచగాఁగోరి
వాదించితిని రిత్త ♦ వాదమిదియ
కాంతరో! నీబిగి ♦ కౌఁగిలి నాకిచ్చి
సంతాపమార్చిన ♦ సంతసముగ
గీ॥ అతివ ! మీదట నీమాట ♦ నడుగుదాట
నమ్మునామాట యీతప్పు ♦ నడతగోటఁ
జిమ్మితోయిట ప్రాణ ధ ♦ నమ్ము మూట
గట్టిదాఁచుటగాదె, మో ♦ హమ్ముబాట.

తార—నీమాటలను నిన్నును నమ్మినట్లే యున్నది.

చంద్రు—నీవెన్ని మాటలన్ననునాకిష్టమేయగు.

తార-   కం॥ పురుషుల పలుకులు నమ్మిక

ధర నక్కరదీరు నంత ♦ దనుక నెగాదా?
అతుడు గదలిన సిగయును
సరవిని మఱిదగులకున్నఁ ♦ జరణమగుబలే॥

చంద్రు—ఇట్టి మాటలననేల? నెమ్మదిగానామనఃపరిశీలనఁజేయరాదా? నిదియటుండ

ఆ॥ వె॥ నెనరు లేనిపొందు ♦ నిద్రకుచేటగు
భక్తిలేనిపూజ ♦ పత్రిచేటు
మనసుదగుల నపుడు ♦ మమతకుచేటను
సామ్యమెరుఁగ వటవె ♦ సారసాక్షి!

తార—ఎఱింగిననేమి?

చంద్రు—నీకుఁ దెలియని దేమున్నది?

తార—   గీ॥ రమణుఁడా నీకు నింత యూ ♦ రాటమేల?
పిల్లి కనుమూసి పాల్ద్రావు ♦ పెల్లవార
లెరుఁగరే? సంగవలెవచ్చి ♦ యిపుడుమరల
వగలబన్నిన ఫలపోమి ♦ పొగలరాయ!
వన్నెకాడా! యీవగలింతకు మున్నెక్కడబోయెనో?

చంద్రు—తన్వీ! గీ॥ మున్ను బల్కిన నాపల్కు ♦ లన్నినిల్పి
నన్నుమన్నించి రతి నేలు ♦ సన్నుతాంగి!
బోటి! నీమాటకును జవ ♦ దాటననుచు
బాసఁ జేసెద, నీదుపై ♦ నాసచేత॥

తార-మదనమోహనా! మనకు బాసలతో నేమిపని? మదనుని కేళి కిది మంచిసమయమురమ్ము.

చంద్రు—(తారచేయిబట్టుకొని)

శా॥ రావే పన్నగవేణి! కుందరదనా! ♦ రావే సరోజేక్షణా!
రావే పూర్ణిమచంద్రమండలముఖీ! రావే తోరస్తనీ!
రావే చిల్కలకొల్కి! కల్కి! యిటవే ♦ రావే జగన్మోహినీ!
రావే నీబిగి కౌఁగిలిచ్చి! కృపమీ ♦ రం బ్రోవవే మ్రొక్కెదన్.

చంచలాక్షీ! యెంచరాని తమిమించిన నావంటి దీనునిపై నేటికి దయారసముఁగల్గి పంచశరుకేళి నేల దలంచినందుకు నామది సంతసించినది. మన మిర్వురమిక బూపాన్పునందు చిత్రవిచిత్రమగురతుల నతులగతులఁ బెనగులాడుదము రమ్ము.

తార – నాతలంపుగూడ నింతకు మూడురేల్లెక్కుడుతొందరగల్గియే యున్నది. ఇంక నూరకఁ గాలయాపన జేయకరమ్ము.

చంద్రు — కాలయాపనతోఁబనియేల? పోవుదమురమ్ము.

(నిష్క్రమింతురు.) అవనికజారును.

తృతీయాంకము సంపూర్ణము.

తె.నా. 211
5671

శ్రీ

తారాచంద్రీయము

చతుర్థాంకము

(ప్రథమరంగము:బృహస్పతిగృహము.)

[ప్రవేశము:బృహస్పతి, వికటచతురుఁడు.]

బృహ – వికటచతురా!

విక — ఏమి స్వామి!

బృహ – ఏమిలేదు. మీాయమ్మ యెక్కడనున్నది?

విక — అయ్యా! మనయమ్మనడుగుచున్నారా! చూచిచెప్పెదనుండుడి

బృహ – ఓరీ! నీకమ్మయైతే నాకును అమ్మయేయగునా?

విక — అయ్యా! నేనెరుంగక జెప్పితి. మనభార్యనుఁజూచిచెప్పెదనుండండి.

బృహ — ఓరి పలుగాకీ! నాకుభార్యయైతే! నీకును భార్యయేనా?

విక — అటులైన నీభార్య నాకేమిగావలయును?

బృహ – నీకు అమ్మగావలయు.

విక — మాయమ్మ మీాకేమి గావలయును?

బృహ – నాకుభార్య.

విక — మీారయ్యవారైనప్పటికి యీతూరి యామాట నంటిరేని శిగకు త్రాడుగట్టి యింటి దూలమునకు వ్రేలాడదీసెదను.

బృహ – ఛీ! భ్రష్టా! ఊరక ప్రేలక శృంగారవతితార యెక్కడ నున్నదో చూచిచెప్పుము?

విక — ఆ. నేనొక మనవిఁ జేసికొనియెద.

బృహ – ఏమది?

విక— కం॥ గురువర మీరిలు వెలువడి
పురుహూతుని కడకుజనిన ♦ ప్రొద్దాదిగ నీ
వరకు మన తారమొగమే
నిరువుగఁ గని మెఱుఁగ మీర ♦ లిప్పుఁడు గనుడీ.

ఇకమీఁదు దివ్యదృష్టిని గనుఁగొనవచ్చును?

బృహ-మంచిది. గనుఁగొనియెద. (యోచించును)

[ప్రవేశము: తార కనక కలశంబులతో జలంబులుగొని]

తార-నాథా! మీపాదకమలంబు లిందుంచితిరేని శుద్ధి జేసెదను.

బృహ-మంచిది. (పాదంబులుకడిగియజ్జలంబులుశిరముపైఁజల్లుకొనును)

తార-(స్వ) నాపూర్వపుణ్యంబుచే సారంగధరునిపొందు సంప్రాప్తమైనది. ఇక నీ ముసలివానితో గావలసినదేమి? ఆహా! నేనెంతపొరబడితిని. మగనిదూషించుట మగువలకు దగవుగాదు. ఐనను కొంతదనుక నిట్టే కపటచేష్టలతోఁ గాలము వెళ్ళదీసెదను. (ప్ర) నాథా!

ద్విపద.

అంచితంబుగనింద్రు ♦ యజ్ఞంబు నిర్వ
హించితిరే, సుఖ ♦ మే మీకుమరియు
నతనిచే బహుమతు ♦ లందివచ్చితిరె?
హితమతి నిన్ని నా ♦ ళ్ళింటనొంటిరిగ
నన్నుంచి యెటునుం ♦ డగ మనసొప్పె
సన్నుతగతిఁదెల్పు? ♦ సదమలచరిత.

మీసాధ్వి యింటియందింతవరకు సుఖముగా నుండియున్నదను తలంపుగల్గియేగాబోలు మీరింత తొందరగా విజయముచేయుటలు.

(దీనత్వముజూపును)

బృహ--తారా! ఊరడిలుము. విపరీతములాడకుము. నీయాజ్ఞదాటక వేగముగనే వచ్చితినిగదా. (స్వ) ఇవ్వన్నెలాడి యింటియందొంటిరిగానుంచిపోయిన కారణంబుచే నాపతి యింతరాతిగుం

డగలవాఁడు గదాయని తలంచి రిక్తభావంబుచే యిట్లు బల్కుచున్నది కానిమ్ము. (ప్ర) మదగజగమనా! నీవీసమయంబున భయపడక పరమానందంబుగా నుంటివా?

తార—ఆ. మీరచ్చట నెంతసుఖముగా నుంటిరో నేనిచ్చట నంతగా నేయుంటిని.

బృహ—నేనచ్చట నెంతో సుఖముగనే యుంటినైనను లాభమరవీసమంతయును లేదు.

తార—ఎందుచేత?

బృహ—నీకుదెలియదా?

తార-నేనంతదెలివియేసంపాదించినట్లైనమీపొందుబాయనోముదునా?

బృహ—తారా! మిగిలినదియేమి? నేనును నిన్నుగాంచు భాగ్యమెప్పుడోయని కలవరించుచుంటిని.

తార-అవును మీరిచ్చటకు విచ్చేసియు మాటలచే గాలమువెళ్ళబుచ్చుట నట్లనేయున్నది. మీరచ్చటి పనులనెల్ల నెరవేర్చివచ్చితిరా? తిరుగ వెళ్ళవలెనా?

బృహ-పనిలేదు.

గీ॥ క్రతువుజేయించి యద్దేవ ♦ పతినయముగ
నొసగు మణిభూషణాదుల ♦ నొప్పిదముగ
గొంటి సుఖముంటి నొక్కంట ♦ కొరఁతలేదు
కాంత!నీపొందులేని కొ ♦ ఱంతదక్క॥

తారా! నే సేయుమన్న కార్యంబులెల్లఁ జేయుచు సంతోషముతో నీయింట నుంటివిగదా?

తార—భగవదనుగ్రహముచే మీరలు బాసిపోయినది మొదలు మీయనుమతి నతిక్రమించక నెంతో సంతోషముతోనుంటిగానినొక్కకొరంతతో.

బృహ—నీకేమి కొరంత?

తార—మీ కొరంతయఁటిదే నాకొరంతయు.

బృహ-ఆ కామభగవానుడు మనల నేకీభవింపఁ జేసె. నింక నేమి కొ
రంతగలదు ?

తార—అవును (స్వగ) ఊరుపొమ్మన్న కాడురోయు ముసలి వా
నికే యింత భ్రమయుండెనే? నాకెంతయుండవచ్చును? దైవ
మా! నేనేమి సేయుదు? నేనా చంద్రునితో బద్ధానురాగనైనై
యిట్లే కపట చేష్టలతో నమ్మిక చెడకుండునట్లు కొంతదనుక
నటించెదను. (తార లోనికిబోవును.)

[ప్రవేశము:చంద్రుఁడు]

చంద్రు—ఆచార్యా! వందనములు.

బృహ—శుభమగుగాక. చంద్రా!

కం॥ ఎంతయు శాస్త్రాదుల బహు
చింతన గావించినావె? ♦ శృంగారపు నా
యింతి నిను బ్రోచుచుండెనె?
సంతసమున నగ్నులన్వి ♦ చారించెదవే?॥

చంద్రా! మాతార "తనకుమారునిరీతి" నిన్ను బరిపోషణ జేసినదా?

చంద్రు-అయ్యా! మీవన్నెలాడి నన్నన్ని విధంబులఁ దిన్నగానే పో
షించినది. నేను సకల శాస్త్రంబులు బఠింపుచు సుఖగోష్టి చే
యుచు నతికామముతో గ్రీడించుచుంటిని.

బృహ—మంచిది. సంతసించితిని. (అవనికజారును)

———:o:———

(ద్వితీయరంగము:బృహస్పతిగృహము)

—•• o ••—

[ప్రవేశము:తార, బృహస్పతి.]

బృహ-(కోపముతోఁదారనుబట్టుకొని)ఓసీ!మోసకారీ!యెంతదానవే!

(అనుబంధము 18.)

ఉ॥ వాసవుఁడాదిగాగ సుర ♦ వర్యులలోఁదగువాసివన్నెన
న్బాసెనె, సాహసీ! కులట! ♦ నాతిగఁజేసిన పాపుడెంత వాఁ

డీసరి నీవచించినవి ♦ యెల్ల నిజంబని మోసబోతినే?
నీసరిబోంట్ల నక్కమల ♦ నేత్రుఁడు బట్టుకఁదాట వల్వడే!॥

గద్దరిముద్దియా! పెద్దలులేని సమయమందు నొద్దికగా మిమ్మి
ద్దర నింటనుంచి పోవుటచే నాపెద్దతనము మొద్దులయి పోవుటయగాక
నాబుద్ధి పెడతలఁబట్టినది. యిఁదు కేమి చెప్పెదవు?

తార—(తలవంచి నిరుత్తరయగును.)

బృహ—కం॥ చంచలగాత్రి! శిరంబును
వంచెదు, తలవంపుమాకు ♦ వచ్చెను బితవీ
వంచుక జదువులఁ జదివి జ
యించితినని విధుఁడు కుటిలుఁ ♦ డెదనిటు బన్నెక॥

మీకపటచేష్టలుదాఁగుననుకొంటిరికాబోలు?అవిదాగునవికావు.

గీ॥ అతివ మీనడవడినెల్ల ♦ నరశిదివ్య
దృష్టిచే గాంచినాడ వి ♦ స్పష్టముగను
ముందు మీలోనఁజెనకిన ♦ మూఢచిత్తు
లెవ్వరో దెల్పు? శిక్షింతు ♦ నెక్కుడుగను॥

ఇమ్మహీస్థలియందిమ్మగువలమాటనమ్మ జనమ్ముల మనమ్ము
లెంత తెలివిమాలినవి ? నేనును మీచరిత్రమెల్ల దివ్యమ్ముగఁ గన్ను
దమ్ములఁగంటి. నెమ్మదిగా నిజమ్ము దెల్పుము ?

తార—(నిరుత్తరయగును)

బృహ—చెప్పుటకిష్టము లేకనాయేమి తలవంచుకొనుట?

తార-(స్వ) ఇమ్ముసలివాఁడు సామాన్యుఁడుగాఁడు. నిజమును దీసె
నే? నేనేమని బొంకుదును? ఇంకమీద నాబొంకులుసాగవు?
అయినను నామాటను నమ్మజాలడు. నమ్మకున్న నేమి? (ప్ర)
నాథా! నేనబద్ధమాడను. అమ్మునికుమారుని చిన్నటనుంచి
పెంచి పెద్దనుజేసిన స్వతంత్రముచేఁ గలసిమెలసి యుండుటే
గాని యింతకువిన నేనేమియు యెఱుంగను. మీసాక్షిగ పైన
మీచిత్తము.

బృహ—నీవేమియు నెరుంగవా ?

తార—(నిరుత్తరయగును)

బృహ—ఏమి నిరుత్తరంబంగీకార సూచకంబుగాదా ?

తార—కాదుకాదు. నేనే పరమ పతివ్రితనగుటచే మీమాటకెదురు బల్క దోషమొదవునని యూరకుంటిని. అదియును మీసంశయంబునకు సహాయముగ నూతయిచ్చినది. నిజము నిక్కడ మీదఁ దెలియదా ? ఇంతయేల ?

(అని కన్నీరు గార్చుచు బొటనవ్రేలు నేల వ్రాయుచు)

సీ. ఏమనియుత్తరం ♦ బేనీయగలదాన
మామాట నమ్మక ♦ మా దలంప
నెందునదీరు మీ ♦ కీ సందియంబింకఁ
గ్రందుగా నాపయిఁ ♦ గనికరమెటు
గలుగును, మీకు ని ♦ క్కము గల్గకుండిన
నిలనాదు జన్మ మిం ♦ కేల మనలఁ
బాపవిధియెడ ♦ బాపఁగామదినెంచి
ప్రాపుమీరంగ నీ ♦ పక్కఁబన్నె
గీ॥ తలనువ్రాసిన యావ్రాలు ♦ తప్పబోనె ?
వికటముగ మీరలీవేళ ♦ విచ్చలవిడి
తప్పజేసిన వారిపైఁ ♦ దామసించి
దండనముజేతుమని రిది ♦ ధర్మమహానె?

తమ్మికంటి యగు యహల్య తమకంబుచేత నమరపతితోఁ గలయదా ? యదియొక తప్పజేయుటగాదా ? యీధరిత్రివలయంబుపైఁ దప్పజేయనివారెవ్వరుగలరు ? ఐనను అబముసుబంబనునది యెరుంగని మాబోటి యబలలు తప్పజేసినను మీబోటి ప్రౌఢులోర్చవలయునుగాని యిట్లాగ్రహంబుబూని చర్చజేసి నల్గురిలో నన్నల్లరి జేసి తిరిగదా ? హా నాథా! యీహీనపు బ్రతుకునాకేల.

(పాదంబులపైఁబడి నేడ్చును)

బృహ—తారా ! లేలెమ్ము. నీవంటి కప్పురగంధిలభ్యంబగుట నబ్రింబగుటచే నిది ప్రథమాపరాధంబుగానెంచి మన్నించితి. ఇక మీద నిట్టి తుచ్ఛబుద్ధి దిద్దుకొని యొద్దికగా నంతఃపురంబు నందుండుము. పొమ్ము.

తార—(స్వ) నేను దుర్మార్గమునకు లోబడియు సన్మార్గురాలివలె నటించుటచే మాయిర్వురయందును దొల్లింటివలె నమ్మకము గలుగజేసితిని. మీద నేనేది చెప్పినను అది యాముదుసలి విని తీరును. ఇక భయము రానేరదు ? నేనా చంద్రునితో గలసి మెలసి సుఖముగా నుండ నోమితిని. (నిష్క్రమించును.)

బృహ—వికటచతురా ! చంద్రుని యిచ్చటికి దోడ్కొనిరమ్ము ?

విక—ఇదే తోడివచ్చెద. (నిష్క్రమించును)

[పునఃప్రవేశము వికటచతురుఁడు చంద్రునితో]

చంద్రు—గురువరా ! నమస్కారము.

బృహ—(కోపముతో) ఓరీ ! గురుద్రోహీ ! ఖలమతీ !

గీ॥ చిఱుతబాలురు నీపలె ♦ సేయగలరె ?
నీదుభక్తికి నామది ♦ మోదమందెఁ
జదివినాడవు సకల శాస్త్రంబులెల్లఁ
బెక్కునాళ్ళాయె నిటవచ్చి ♦ నిక్కవముగఁ
దల్లిఁదండ్రులఁగనఁ జను ♦ తారకేశ !

చంద్రు—శలవాసంగితిరేని పోయివచ్చెద.

బృహ—పదపద నీభక్తికి మెచ్చితి. నింక జాగుసేయకతరలిపొమ్ము.

(బృహస్పతి నిష్క్రమించును)

చంద్రు—(స్వ)

సీ. అక్కటా యాసుంద ♦ రాంగి పొందెడఁబాయ
జేసిన విధిజేతఁ ♦ జెప్పదరమె
చిత్తజుబారికి ♦ జిక్కిసొక్కితి నడు
గిడలేని వాఁడనై ♦ తిప్పడిందు

సాల, రసాల; త ♦ మాల, హింతాల, మా
లూర, ఖర్జూర ♦ జంబీర, వకుళ
మందార, కుంద మా ♦ కంద, చందనవృక్ష,
బృందాన్వితంబయి ♦ పిక, శుకాళి
గీ॥ శారికాకీరకలకంఠ ♦ సంగతంబు
నగుచు వాసంతి కోత్సవంబైనయట్టి
గొప్పయారామసీమను ♦ కుంజగర్భ
మందు నేనుండు గొన్ని నా ♦ ళ్ళతివ కొఱకు॥

హా! తారా! నీశృంగారచేష్టల నెన్ని విధంబుల మరువజూచి నను గన్నుల గట్టినట్లుండుకతంబున మరపునకు రాకున్నవి? నాకంట బడు సర్వంబును నీవుగాఁ దలంపుచుంటినిగదా?

(అనుబంధము 19)

ఉ॥ ఆవనజాక్షి గబ్బిచను ♦ లా సుకుమారి శిరోజ సంచయం
బావగలాడి మోవి రుచు ♦ లాచెలి తళ్కు మిటారిచూపు మీ
లావనితా శిరోమణి న ♦ యప్రియయాభినయప్రియోక్తులా
హా! వనజోదరుండు చతు ♦ రాస్యతఁజూపిన నెన్న నేర్చునే?

ద్విపద.

కలకండములును, శ ♦ ర్కరయమృతంబు
వలజుంటి తేనెయు ♦ నరఁటిఫలములు
క్షీరాన్నమును నారి ♦ కేళంబులోని
నీదు పానకమును ♦ నేటగుగుడము
కమలాఫలములాది ♦ గాఁ గలవన్ని
కమలాక్షి మోవితో ♦ గలనైనసాటి
రావట్టి యామోవి ♦ రా జిల్కురీతి
గా వేగనొక్కెదు ♦ కలువరమతిని
కం॥ ఆచెలినేర్పులు! మహిమలు
వాచాలతవగలనెంచ ♦ వశమానా? నా

లోచనములకా తారగఁ
దోచినవిధిఁ దొరలసాగె ♦ దొల్లిటివలెనే.
తే॥ ఇందుబింబాస్య నేను నీ ♦ పొందుబాసి
యెందుజొత్తునే యిపుడు నీ ♦ యందమైన
పాదములచెంత నలుగుల ♦ పాన్పుపైని
యొరగ కాసంతచోటిచ్చి ♦ యొదుగనిమ్మ.

(అనుబంధము 20.)

సీ. పూర్ణచంద్రునిబోలు ♦ పూబోడిమోము క
న్దోయితో గనుగొన ♦ నోమనొక్కొ
రహిమించునానఖా ♦ గ్రములతో బిగివగు
చన్నులపైనాటు ♦ చెన్నడొక్కొ
మధురసమూరెడు ♦ మానినివాతెరఁ
దిన్నగానేనాను ♦ చెన్నడొక్కొ
దనరఁజౌసీతిబం ♦ ధనములఁ దేల్చెడి
పన్నుగడలఁబన్ను ♦ చెన్నడొక్కొ
గీ॥ సకలకాంక్షలు నేటితో ♦ సమసెనొక్కొ
పాపచిత్తుఁడు గురుఁడెడ ♦ బాపెనొక్కొ
యెంతవాఁడు విధాతృఁడి ♦ ట్లేర్చెనొక్కొ
చూడనిచోటఁ జావుచే ♦ కూడెనొక్కొ.
అహో! తరుణీ!

సీ. పంచలోహములెన్ని ♦ భంగులఁ బెనఁగిన
మేలికడానితోఁ ♦ బోలనగునె
పక్షులుశుకపిక ♦ ప్రకరంబులెన్నైన
వాసియా హంసతో ♦ పాటియగునె?
యాతతంబుగనెల్ల ♦ యలరులు మందార
పుష్పంబుతోసరి ♦ పోలనగునె?

ఘనమగు నెన్ని వృ - క్షములైనగాని శ్రీ
చందన ధ్రుమముతో ♦ సామ్యమగునె?
తే॥ గనుక నారీతి భామినీ ♦ జనములెల్ల
వనితసీగోటితో సాటి ♦ వత్తురటవె?
యెన్నగానేరఁగోర్కెలె ♦ న్నెన్నోయుండె
నన్నికోరిక లడుగంటె ♦నంబుజాక్షి!

ఆహా! తారాసతీ! పరసతియు గురుసతియును కూడనగునట్టి దానిని గురించి యింతగాఁ జింతసేయుట బరిశీలన జేయ నేనెంతో వ్యర్థుండనని ధృఢపడినది. యికనైనను నన్నుగ్రమ్మియున్న మోహాంధకారమును సూర్యోదయంబుచే మొదలంట దున్నించివేసి గురుకాంతపై భ్రమను విసర్జించి యంచితగతి బ్రివర్తించి కీర్తి కాంతను సంపాదించ బూనెద. (అని రిచ్చవగుచు) యింతకుమున్ను తెలిసియో తెలియకయో యొకతప్పు జేసితి. నది యెద్దియో? (యోచించి) స్మృతి దప్పినట్లున్నది? అయిన మరల జ్ఞప్తికి దెచ్చుకొనియెద. (యోచించి)

కం॥ తలఁపగులాంగనరతమును
విలసిత సౌఖ్యంబులేమి ♦ వేశ్యలతోడన్
గలయుట ధనహానియు బెర
చెలులరతంబేరతంబు ♦ సిద్ధము జగతిన్॥

ఆహా? యింతకుమున్ను నేఁజేసిన యోచన యిదియే? యిప్పటికి జ్ఞప్తికి వచ్చినది.

(అనుబంధము 21)

చ॥ ఎటుతుణమోర్తు నీవిరహ ♦ మేకరణింభరియింతునయ్యో మీదటమటుమాయదైవమిటు ♦ దాకొని సేయుటెరుంగనైతి బో
కుటిలుఁడు మన్మథుండు మదిఁ ♦ గొంకక కూ్రరత సేయబూనె న
క్కట! చిరుతెమ్మెరల్ చిరుత ♦ గండ్లుగఁ బైబడఁజొచ్చెనెట్లకో?
(మన్మథునవలోకించి)

కం॥ పగతుడనేఁ బాంథులకును
బగతుఁడనే దమ్ములకును ♦ బాదోథులకున్
బగతుఁడనిలజక్కవలకు
బగతుఁడనేసోదరికిని ♦ బగతుఁడ మరుఁడా!

చెట్టా! నేనే యింతగట్టివాఁడను. యిట్టి దిట్టడనగు నన్బట్టుకొని బట్టుగల బాణములఁ బరపుటపరువని యెంచితివా? పంచసాయకా!

(అనుబంధము 22)

ఉ॥ తామరసాలయాత్మజుడఁ ♦ దామరసాలయకేను దమ్ముఁడన్
మామను నీకుగాదె? యభి ♦ మానమొకింతయు నాటకన్మదిన్
దామసమూని నిర్భయతఁ ♦ దామరశాస్త్ర చయంబుచేతనే
దామరతంపరంబుగనె ♦ దంబగులందగ వేృయఁబూనితే॥

గీ॥ కీరమాయిట్లుగేరుట ♦ కూ్రరవృత్తి
ఝుమ్మటంచును నాతల ♦ దిమ్ముబట్ట
దొమ్మిగారేగి మీదు గా ♦ నమ్ముసేయు
తిమ్మగాదది తేటకు ♦ లమ్ములార!

కం॥ రోలంబరాజ సంపఁగి
మాలికలకు నోడిపోయి ♦ మరణముపాలై
మూలుగుచు మానితోర్రల
నోలంబుండి మరివచ్చు ♦ టొప్పునె ఘనమె?

కం॥ చిగురె విలుకాడునాకికఁ
బగమైనను శుకపికాళి ♦ పలుకుట తగునె
పగతులచేఁజుట్టములును
బగవారను మాటలిల న బద్ధంబగునె?

హా! లోకమోహన మనోహరరూపిణీ! మహిళామణీ!
(అనిమూర్ఛబోవును.) (అవనికజారును.)

———:o:———

5671
5671

(తృతీయరంగము తారమందిరము.)

——:o:——

[ప్రవేశము: తార, మదనసాయక]

తార—మదనసాయకా!

మద—ఏమి.

తార—నీకుఁ దెలియనిదేమున్నది? అయినను సిగ్గువిడచియుగ్గడించెద.

మద—ఏమది? కానిమ్ము,

(అనుబంధము 23)

తార-సీ॥ కొమ్మనామనవి గై ♦ కొమ్మ నామదికేమి
యోచన యొక్కింత ♦ దోచదమ్మ
కమ్మవిల్తుఁడు బూవు ♦ టమ్ములురమ్మున
ముమ్మరంబుగనొవ్వ ♦ గ్రొమ్మెనమ్మ
కోయిలల్ గుమిగూడి ♦ గూడి కోయనికూత
లను మరిగూయజొ ♦ చ్చెనుగదమ్మ
శుకములుచెలరేగి ♦ వికటధ్వనులు చేసి
చకచకలాడించ ♦ సాగెనమ్మ
గీ॥ తుమ్మెదలు దొమ్మిగాఁ దల ♦ దిమ్మబట్ట
మూగిగానమ్ముసేయగాఁ ♦ బూనెనమ్మ
అంచితంబుగ నుదిఁబరి ♦ కించి చూడ
నావిధాత్రుని దయ దూర ♦ మాయెనమ్మ.

మదనసాయకా! నాముద్దులమూటను నిద్దురలోనైనను గద్దరించి యెరుంగను? అట్టి సుందరాంగుని పొందుబాసి నేనెంతదనుక బ్రతికియుందును?

మద—(స్వ) ఓసివగలాడీ! యెంతదానవే నీవు? (ప్ర)తారా! మగనిదిగనాడిన మగువలు తగులుకొన్న మగనినైనఁ దిరుగపగ జేసికొనక వగలబోగలి వానిదగిలి యుండుట యొక్కవసంగతి యేగదా?

తార—చెలీ! నీవిట్లెక్కసమాడకున్న నింకొక్కటి దెల్పెదను.

మద—అమ్మా! నేనిపుడేమియంటిని? చంద్రునివదలదగదంటిఁగాని...

తార— (అనుబంధము 24)

సీ॥ ఓరమణీమణి! యురుతరంబైనట్టి
యారుచిరాస్యునొ ♦ య్యారమేమొ
నాకొరకిలఁబుట్టి ♦ నాడని దెలియక
వాని కౌఁగిలి బాసి ♦ వంతబడితి
వాని భుజంబులు ♦ వాని మొగంబును
వాని యురంబును ♦ వాని చూపు
వాని మధ్యమమును ♦ వాని చెక్కులిజిగి
వాని చాతుర్యంబు ♦ వగనయారె!
గీ॥ మానినీరత్నములుగని ♦ మారుబారి
కోర్వలేక భ్రమోన్మోద ♦ మొందియతని
పైనిప్రక్కనుబడి దగు ♦ బంధనముల
నయముగాఁదేల కుందురే? ♦ సమ్మదిని॥

అట్టి పుణ్యపురుషుని పొందువిడిచి గాని వాని మరచిగాని నేనెట్లు బ్రతుకఁగలను?

మద—తారా! పురుషులొకరికొకరు పరస్త్రీ పరపురుషుల నంటదగదని పెద్దలు చెప్పుట విని యెఱుంగవా?

తార—ఎఱిగిననేమి?

మద—ఎఱిఁగియే కాబోలును. అట్టి నీతులనెల్లఁ బాతిపెట్టి పాపకృత్యమునకు గట్టిగా నొడిగట్టుటొక దిట్టతనమని యెంచినది. తెలిసినవారెట్టి పనులనైనఁ జేయసమర్థులే?

తార—(నవ్వుచు) సఖి! ఈలోకంబునఁ గొందరబలులు తమ సతులం దృప్తిఁ జెందింపఁ నేరక పరపురుషులు తమ సతులనంటుదురను తుంటరి బుద్ధిబూని పరస్త్రీల పొందుకంటె పాపమొండు గలదా? అని "తాటాకులలో" వ్రాసిరి. గావున అట్టి

యాకుల పాటుఁగని మనమిష్టం డాకులపాటు బడనేల? నని నా యభిప్రాయము.

మద—శాబాసు! యెల్లరకు శ్రవణానందమగు సంగతియిది యేసుమీ? యింక నిటువంటి వేమైన గలవేని వెల్లడించినాయుల్లమానంద మంద జేయుమని కోరుచుంటిని.

తార—

ఉ॥ కాంతరో! వానిపైభ్రమ జో ♦ కాటముగా నెటదాతునే? బళా!
కంతు దిరస్కరించు నిజ ♦ కాంతుఁడు చేరినపాన్పుమీాద నా
వంతయసేపు నొత్తిగిల ♦ నట్టి శరీర మదేల ప్రాయమున్
బంతుగనుండియేల ? నౌకా ♦ పాపఁపుదైవము బాపెనక్కటా!

బలేబలే యబ్బలుపోటరి జిగిబిగి కౌఁగిలి వదలిన నాబ్రతుకొక బ్రతుకా? మదనసాయకా! నీవు బాగుగ యోచింపుము.

(అని నిట్టూర్పు విడుచుచున్నది.)

మద—తారా! వేసటఁబడకు. కొంచెమోర్చితివేని నీమనోరథ మీాడేరకపోదు.

తార—ఈడేరిన ట్లేయున్నది. ఇసీ! నాకుదగిన రూపవంతునితో సుఖంచ నోమనియీాపాపపుజన్మమేల? ఈసౌందర్యమేల? ఈవయసేల?

మద—అమ్మా! విచారపడకు.

తార—సఖి! నాకేమి విచారము? ఒకటియేగదా!

మద—ఒకటి యేమిటి?

తార—

సీ॥ సొగసుగానికి దృష్టి ♦ సోకునంచనివాని
రంగును గనుల ♦ జూడంగనైతి
గబ్బిగుబ్బలుగ్రమ్మఁ ♦ గందునంచనివాని
నునుమేను గౌఁగిట - నునుపనైతి
జిలిబిలియమృతంబు ♦ దొలుకునంచని వాని
చక్కని కెమ్మోవి ♦ నొక్కనైతి

చెలువంబు చెమటచేఁ ♦ జిలుకు నంచని వానిఁ
గలయుచోఁ గసిదీర ♦ మెలఁగనైతి
గీ॥ నట్టి యావన్నెకానితో ♦ నణఁగి పెనఁగి
కదిసితనివారఁ బిగ్గన ♦ గౌఁగిలించి
పెదవినొక్కుచు రతికేళి ♦ బెనఁగలేక
బేలనైపోతి నీరీతి ♦ లోలనేత్రి!

మగువా! పగవాఁడగు మగఁడు వెగటులేని వగలఁదగిలి పొగలు మమ్మునగలుపగలుజేసి దిగులు దగిలించెను. ఇంతకెక్కుడు విచారమేమియున్నది?

మద—నావంటి చెలియనీకుగల్గ దిగులు పడవలసిన పనిలేదు. ఎట్లనైన నాచంద్రుు నీకౌఁగిట నలంకరించునట్లు జేసెదగాని యూరడిల్లు మూరడిల్లుము.

తార—సఖి! నాశక్తికొలఁది దగుప్రయత్నముచేసి చందురుని యిందు దెచ్చినీడెందమానందమంద జేయుదాననని యభయహస్తమిమ్ము.

మద—అట్లనే యిచ్చెదను. (అని చేతిలో చేయివేయును.) తారా! నేనిదే పోయివచ్చెదను.

తార—అరచేతనైకుంఠము జూపినట్లు మాట చెప్పి పోవుచుంటివి. తిరుగనీవు వచ్చెడిదనుక నుయ్యాలలూగు నాప్రాణములు నిల్చుటెట్లనో, యెట్లనైనను బలాత్కరించి నిల్పుకొనియెద.

మద—(చిరునవ్వుతో) ఇప్పుడేఁ పోయివచ్చెద. నాకేమి పారితోషికము?

తార—సర్వము నీదియే పోయిరమ్ము. (అందరునిష్క్రమింతురు)

(అవనికజారును)

———:o:———

(తృతీయరంగము ఉద్యానవనము-)

———:o:———

[ప్రవేశము:చంద్రుఁడు]

చంద్రు—(స్వ)

సీ॥ సకలసంపదల కా ♦ స్పదమైనయట్టి వ
సంతకాలము వేళ ♦ సంతసముగ
పికమిథునంబులు ♦ ప్రియముతోరతికేళి
గొంకకఁ గులుకుచు ♦ కోయటంచు
కుత్తుకకుత్తుక ♦ నొత్తిగిలఁగజేసి
కౌఁగిలింతలను సు ♦ ఖముగ మెలఁగు
చుండె, బో, గన్నులఁ ♦ బండువుగానాయె
నక్కటా! తలనంపు ♦ లాయెనాకు
గీ॥ ప్రాకనాధారమిసుమంత ♦ లేక నేలఁ
బడినతీవియ చందానఁ ♦ బడఁతిలేని
కాలమున నెన్నిసుఖముల ♦ గల్గెనేని
ఇలను పురుషుల కాబ్రతు ♦ కేలనొక్కొ ॥

(అని ఱిచ్చవడును)

[ప్రవేశము:మదనసాయక]

మద—ఆహా! యేమియీవింత. తారాసతి చంద్రునియందు బద్ధానురాగయైయుండినట్లీచంద్రుఁడును తారయందుబద్ధానురాగుఁడై యీపొదరింటఁబడి మరిమరి పరితపించుచుండెను. ఈసమయమందు నేనాతని చెంతజేరి తారాసతి తనపై మోహంబుచే నన్నపానీయాదుల విసర్జించి తుదకు ప్రాణపరిత్యాగము జేసికొన దలచి యున్నదని విన్నవించ నావెనువెంటనే యాచంద్రుఁ డచ్చటికే తెంచి యామందగామినికోరిక తొందరగా దీర్చ ప్రయత్నముఁ జేయఁగలడు. వెదకబోయిన తీగపదములకు దగులుకొన్నట్లీతఁడిచ్చోట గనుపించుట నేను జేసికొన్న

పుణ్యముగాబోలు. (యోచించి) కాదుకాదు మాతారాపతి జేసికొన్న పుణ్యమేయగును. ఇందుకు సందియములేదు. (చంద్రుని సమీపించి) చంద్రా! చంద్రా! పలుకవేమి?

చంద్రు—
ఉ॥ ఎవ్వరి చిన్నదానవే? మృగేక్షణ!

మద— నేనే?

చంద్రు— శబాసునేననా,
యెవ్వతెవంటిని?

మద— అగ్గురునియింటికి స్నేహితురాలను!

చంద్రు— అగ్గురుం
డెవ్వడె? యింతియెవ్వరె?

మద— బళే! దగునవ్విటకత్తె గాదొకో

చంద్రు— యవ్విటకత్తెయెవ్వతె?

మద— యొయ్యారియ తార? యటంచునెంచుమీ?

చంద్రు—ఆహా! తారాసతీ! (అనిమదనసాయకనుగదియగమికించును)

మద—చంద్రా! నేను తారనుగాను? మదనసాయకను నన్నదియ నే
తెంచదవేమి? యటుంగుము? (వెనుకకు నెట్టును)

చంద్రు—నీవా? నేనుతారయనుకొని భ్రమపడితిని.

మద-చంద్రా! ఆకాంతామణియగు తారాసతి యచ్చట నీకంటె నెక్కుడుగా కంతుదురంత సంతాపానలంబున కోర్వలేకక్షణంబొక యుగాంతరంబుగాఁ జింతించుచున్నది. నీవిపు డాలలనామణి మనోరథమీడేర్చు తలంపు గలదేని గ్రక్కున గదలిరమ్ము.

చంద్రు—(స్వ) ఆహా! నాతపఃఫలంబుచే నాకోరిక లీడేరు సమయము సంఘటిల్లినది. (ప్ర)

కం॥ పంకజదళనేత్రిరో నే
సంకేతితమైనపొదకు ♦ జయ్యనవత్తుఁ
గొంకక నాసీమకు నా

సాంకపగంధిని బిరానఁ ♦ జనుదెమ్మనుమీ॥

మద—చంద్రా! నీ చెప్పినది పొరబాటుగావింటి. నింకొకమాఱు చెప్పుము!

చంద్రు—నీకు తెలియనిదేమియున్నది. నేజెప్పనక్కర లేదు.

మద—అటులైన మున్ను మీరు నియమించుకొన్న యేలకి తీగలచే నల్లిబిల్లిగా బెనంగుఁబొన్నపొద కవ్వన్నెలాడిని గ్రన్ననవచ్చు పన్నుగడ బన్నెదను. నీవును సత్వరంబుగా నచ్చటికిరమ్ము.

చంద్రు—మదనసాయకా! పొమ్ము. నీప్రయత్నము జూచుకొమ్ము.

(నిష్క్రమించును) (అవనికజారును)

——:o:——

(పంచమరంగము తారమందిరము.)

——:o:——

తార—(స్వ) నా నెచ్చెలి యింకను రాదయ్యె? తాఁబోయిన కార్య మేమయ్యెనోగదా?

[ప్రవేశము మదనసాయక]

తార—నెచ్చెలీ! వచ్చితివా?

మద—నేనువచ్చుటయేగాక చంద్రునిగూడ దెచ్చితిని.

తార—ఏడీ! నావలవులదొర.

మద—ఇచ్చటికే దెచ్చితిననుకొంటివాయేమి?

తార—మరియింకెచ్చటికి వచ్చునట్లు జేసితివి?

మద—ఎచ్చటికా? అచ్చటికే?

తార—చెలీ! యెకసక్కెమాడకు. నిజముచెపుమా వేడెద.

మద—చల్లకువచ్చి ముంతదాచనేల? నతండు తొల్లిమీరు నియమించుకొన్నఘుమ్ముఘుమ్మని సౌరభమ్ము గ్రముకొను పూపొదకు జేరెదనని జెప్పిపంపెను. నీవును అచ్చటికే విచ్చేసితివేని నీముచ్చిరితనము దీర్పనోడంబడు నిందుకు సందియంబు జరుగదు.

తార—(సంతోషముతో) ప్రియసఖీ! నీవంటి నెచ్చెలిగల్గ నాకేమి

కొరంత? నీజేసిన యుపకారమునకు బ్రత్యుపకారమేమి జేయగలను?

మద—ఏమిలేదు. నన్నుమరవ కుండుటయేచాలును.

తార—నేను బ్రతికియున్నంతదనుక నీచేసిన మేలుమరపునకురానేరదు.

మద—యీమాట లెంతవరకు?

తార—నీవును నేనును ఉండువరకు.

మద—నిజముగానా?

తార—అబద్ధమా? అదికల్ల.

మద—అటులైనసరే! నేను పథపరిశ్రమదీర్చుకొని వచ్చెదను నాకు శెలవొసంగుము.

తార-మంచిదిపోయిరమ్ము. (ఇరువురునిష్క్రమింతురు.అవనికజారును)

(షష్ఠమరంగము:ఉద్యానవనమునందు పొదరిల్లు.)

[ప్రవేశము:తారా చంద్రులు.]

(అనుబంధము 25.)

చంద్రు-సీ. తార దాపరమేల ♦ మారుబారికిఁ జిఞ
మోరువలేని నన్ ♦ జేరరమ్ము
జేరవచ్చియు తమి ♦ దీర బారటుసాచి
గారవంబుగ బిగి ♦ కౌఁగిలిమ్ము
బిగి కౌఁగలియొసంగి ♦ పెక్కుభంగుల బ్రేమ
ముడిబడఁగమ్మని ♦ ముద్దులిమ్ము
ముద్దిడియున్మాద ♦ మును జెందియున్నన
న్నధరామృతము కొంచె ♦ మానసిమ్ము
గీ॥ అధరపానంబుజేసిన ♦ యవలసరస
మొప్పఁజన్గవగోరుల ♦ నుంచనిమ్ము
గోరులుంచినపిమ్మట ♦ మారుకేళి
దేలఁగానిమ్ము నను గడ ♦ దేర్చుసుమ్ము.

తార—మనోహరా! మూఁడుకాళ్ళ ముసలాతఁడు నిన్ను పొమ్మన్నం

తనేనన్నువిడనాడి పోవుటకు నీమానసంబెటుల నొప్పినది ? ఇది న్యాయమని తలంచితివా ?

చంద్రు—మనమవలంభించిన కార్యమతిదూష్యమగు కతంబున నింక గొంతదనుక నుండ వెల్లడీయగుననిఁ గురునాజ్ఞ దాటక గుట్టుగా బోయినాఁడను. ఇదియొక తప్పగునా? ఐనను యిప్పుడు మిగిలినదేమి ? నీకు నాయందెక్కుడు మక్కువగలదేని లజ్జాభిమానంబులు విడచి నావెంటరమ్ము. నానిజాంగణమునకుఁ బోవుదము.

తార—వచ్చెద ప్రియా ముందు నిన్నొకసారి గాఢాలింగనంబొనరింప వలయునని త్వరపడుచున్న యీమేని బులుపును దీర్చినన్ను ధ్ధరింపుము. (అని కౌఁగిట జేర్చుకొని) చంద్రా ! నీవునన్నెచ్చటికి దోడుకొని పోవదలంచితివి ?

చంద్రు—బ్రహ్మపంపున విశ్వకర్మచే నిర్మితంబైన మా ప్రతిష్ఠాన పట్టణంబుకు దోడికొని పోఁదలంచితి ? నచ్చటికి నావెంట వచ్చెదవా ?

తార—రాకనేమి నీపొందుబాసి యొక్కక్షణకాలమైన యోర్చియుండజాలని నన్ను విడచిపోవుట నీకు దగునుగాని నాకు దగునా ?

చంద్రు—అట్లైన పోవుదమురమ్ము.

తార-చిత్తము. (యిద్వరు నిష్క్రమింతురుఅవనిక జారును)

చతుర్థాంకము సంపూర్ణము.

తారాచంద్రీయము

పంచమాంకము.

[ప్రథమరంగము బృహస్పతియిల్లు]

[ప్రవేశము:బృహస్పతి, వికటచతురుఁడు.]

బృహ- గీ॥ వికటచతురుఁడ నాముద్దు ♦ వెలదియెందు
బోయెనో! ఇంతదనుక రా ♦ దాయెమరల
నిలయమున బరిపరి విధం ♦ బులను జూచి
నాడ, నిమిషము మరువదు ♦ నన్నుతార ॥

శిష్యా ! మనతారాసతి యెందుబోయినదో ?

విక-ఇరుగుపొరుగిండ్ల కేమైన బనిఁజేయించుకొన బోయినదేమో?

బృహ—భ్రష్టా ! చెడ్డకూతలు గూసెదవేమి ?

విక-అయ్యా ! చెడ్డా పడ్డా ననకుంటే మీదానిఁ జూచుకొనరాదా?

బృహ-ఛీ. ఛీ. మాదేమిటిరా ?

విక-మీ రెరుంగరాయేమి? దివ్యజ్ఞానమని.

బృహ-నిజమేరా ! (ఆకాశము దెసఁజూచి)ఓరీ మనతారచంద్రునితో బోయినదిగదా ?

విక-(గుండెలుకొట్టుకొనుచు) అయ్యో ! అయ్యో ! మనయమ్మనుచంద్రుఁడు దీసికొని పోయెనా ? యెంతపని యెంతపని.

బృహ--వాఁడు కాసంతయైన లజ్యములేక యింతపని జేసిపోయెనే? నేనేమిసేయుదు?

విక--గురువరా! యొకమనవి

గీ॥ ప్రేమగల శిష్యుఁడతఁడని ♦ పెద్దఁజేసి
నీకుమారుని గాంజూడు ♦ నెలఁతయనఁగ
తన కుమారునిగా జూచి ♦ తగులుకొనియె
నిన్నిటికి మీరుజెప్పిన ♦ వన్ని జరిపె॥

అయ్యా! 'మనయమ్మగారి తప్పేమిగలదు? మొదటనుండియు తుదవరకు దమ్ముగట్టఁద్రాళ్ళు తామే దెచ్చుకొంటిరి.

బృహ--ఓరీ! నేనాతారాసతిని యిట్లుజేయుమని చెప్పితినా? నారాయణ! నారాయణ! నేనిక జంధ్యాలుద్రెంచుకొని సన్యాసినయ్యెద. (అని జంద్యములు ద్రెంచ యత్నించును)

విక---(తొందరగా) అయ్యా! బృహస్పతులవారు మీరింతపనిచేయవలదు. నామనవి వినుఁడు. (అని చేతులుబట్టుకొనును)

బృహ--ఓరీ! నీవటుండుము.

విక-నామాటవినుఁడు. మీరీపని జేయకండి. మనము గుంటపాళెము పోదము రండు.

బృహ--ఎందుకు?

విక--ఎందుకా? అందుకే!

బృహ--చెప్పుమురా?

విక---ఏమేని చెప్పుదు. (నవ్వుచు) మంచిపడుచును దెచ్చుకొనుటకు.

బృహ--ఓరి పరమద్రోహీ! దుర్భాషలాడెదవేమి!

విక-సరిసరి. యివి దుర్భాషలా? నాదేమిపోయినది లెండి.

బృహ-ఓరీ! నేనీ జనులలో శిరమెత్తుకొని దిరుగుటెట్లు?

విక--ఎందుచేత?

బృహ--ఇందుచేతనే.

విక--అటులైన శిరస్సు బరువెక్కెనేని దాని యొకచోటబెట్టి తిరుగ వచ్చునుగదా?

బృహ-ఓరీ! నీవిట్లుప్రేలక నామాటవిని పరుగు పరుగున ప్రతిష్టాన పట్ట

ణము ప్రవేశించి చంద్రునకు దగుమాటలుచెప్పి తారను దెచ్చి నాస్వాధీనము జేయుము.

విక--మీకేమి కుదురుగా గూర్చుండువారు. మాటలెన్నైనను జెప్ప గలరు. మీరు గురువులని మీమాట జవదాటక నేనా చంద్రునికడకు బోయితినేని నన్నుబట్టి తన్నించకవదలివేయుట కంత వెఱ్ఱివాఁడా?

బృహ--వాఁడంత క్రూరకృత్యముఁ జేయఁదలంచడు. నామాటవిని పోయిరమ్ము.

విక--అయ్యా!

గీ॥ ప్రాణముండిన నెటులైన ♦ బ్రతుకవచ్చు
నీదుతావున విద్య మా ♦ నెదనుగాని
పలక పుస్తకములనిమ్ము ♦ ప్రాభవముగ
నస్మదీయగృహంబున ♦ కరుగువాఁడ॥

బృహ-ఓరీ! నీవు చంద్రుని చెంతజేరుటకంత కష్టమయ్యెనేని యింకొక్కటి దెల్పెద.

విక-ఏమది(స్వ) ఆయ్యో! గ్రహచారమా! నన్నేమి జేయఁదలఁచితివి?

బృహ-మన మిఱువురము నాసురపతికడకరిగి యీసంగతి విశదబఱచితిమేని మనకార్యమాతనిచేఁ జక్కఁబడును. ఇంతమాత్రమునకే నీవు చదువును చాలించుకొననేల? నావెంటరమ్ము,

విక-ఆ. యిదినాయిష్టమేయగును. పోదము రండు.

(ఇద్దరు నిష్క్రమింతురు.) (అవనికజారును.)

:0:

(ద్వితీయరంగము. ఇంద్రుని సభాస్థానము)

[ప్రవేశము: చంద్రుఁడు, ఉపేంద్రుఁడు, దిక్పాలకులు నారదుఁడు.]

ఇంద్రు--దిక్పాలకులారా! మీకెల్లరకు మున్ను నాచేనియమింపబడిన కార్యములెల్ల ధర్మాధర్మ విచారణఁజేయుచు నపరిమితానందంబుతో నెరవేర్చుచుంటిరా?

దిక్పా—(లేచినిలచి) భవదీయశాసనంబుదాటకజరుపుచున్నవారము.
ఇంద్రు—ఉపేంద్రా! బృందారక బృందం బపరిమితానందంబుగా సత్క
ర్మ లొనర్చుచు సక్కగా నున్నవారలే?
ఉపే—తమకరుణగల్గ నేమికొరంత సంఘటిల్లును.

[ప్రవేశము:అప్సరసలు.] (అనుబంధము 26)

అప్సరసలు- వనమయూరవృత్తులు.

ఇమ్ముగను గప్పుర వి ♦ డెమ్ముమరియిమ్మా ♦ నెమ్మొగము
ముద్దులిడ ♦ నెయ్యముగ రమ్మా, రొమ్మునను రొమ్మునిడి ♦ గుమ్ము
దయసుమ్మా ♦ సమ్మతిగ నమ్మితి వి ♦ షమ్ము విరజిమ్మా.
2 మక్కువయదాయమరి ♦ మంచిపనియానా ♦ శక్కురురితి యే
లబిగి ♦ కౌగిలి బిరాన౯ జొక్కముగ నిచ్చిరతి ♦ సూటిగొను లేన౯
న్నెక్కుడుగఁ జూచినటు ♦ లెంతు మరియాద౯.

మత్తకోకిలావృత్తము.

కూరిరులు బుద్ధినిబూని నాపయి ♦ కోరచూపు లికేలరా
భూరికాఁక్షఁకోర్కెమామరి ♦ పొంగెడా మరియాదరా
ఓరి నామొరనాలకించి పు ♦ రోసరిల్లిని హర్షమిం
పార నన్నని పూర్వముంబలె నైననుండిన మేలురా

ఇంద్రు-ఉపేంద్రా! ఇయ్యప్సరసల యాటపాటలభినయంబుల కానం
ద మందితిని. నీకవీరిఁ దగినరీతిఁ గారవించి పంపుము.
ఉపే—చిత్తము. కాంతలారా! యీవస్త్రాభరణాదులందుకొనిపొండు
అప్స—చిత్తము. దేవనాథా మాకు శెలవా?
ఇంద్రు-మంచిది పొంగు. (నిష్క్రమింతురు.)

(ప్రవేశము:బృహస్పతి, వికటచతురుఁడు)

ఇంద్రు—(లేచి)సురాచార్యా! వందనములు.
బృహ—జయమగుగాక!
దేవ—ఆచార్యా! నమస్కారములు.
బృహ—మీకెల్లరకు శుభమగుగాక,

ఇంద్రు—ఆచార్యా! యీపీఠంబుపై వసించి యీయర్ఘ్యపాద్యాది
విధులఁ బరిగ్రహించుడు.
బృహ-(తలవాంచి కూర్చుని మెల్లగా) గ్రహించినట్లే.
ఇంద్రు— గీ॥ సరసగుణసాంద్ర ♦ శిరము వంచంగనేల?
సేమమేమీకు మోమిటు ♦ చిన్నబోవు
హేతువెద్ది! యొః వచియింపు డేనుగల్గి
యుండ నిటు వంతనొందంగ ♦ నొల్లదనఘ॥
బృహ-సీ॥ వినమింక దేవేంద్ర! ♦ వీను లింపొందఁగాఁ
జెప్పగూడనిమాటఁ ♦ జెప్పవలసె
నైన దెల్పెద నత్రి ♦ యాత్మజుండైనట్టి
భానునిజోడు ♦ సద్భక్తిఁజేరి
వేదశాస్త్రములన్ని ♦ విపులంబుగా నేర్చి
నాదు భార్యను బట్టి ♦ నాడుగాక
కాసంత భయమంద ♦ కనుమచ్చు గనుపించి
నాసతీమణిపైని ♦ యాసజేసి
గీ॥ యేనుగృహమున లేకుండు ♦ టెరిఁగి యెరిఁగి
తారనాతడు గొనిపోయెఁ ♦ దగుదునంచు
నన్నుజూడదు గదనాకు ♦ నాటనుండి
హర్షముడిగెను బరవశ ♦ మయ్యెమనము॥
మత్తకోకిల (అనుబంధము 27)
మోసమయ్యెగదయ్య వాసవ ♦ ముక్కునూపిరి గల్గగా
నీసరిన్మరి నావెతల్ వచి ♦ యింప శక్యమొకోబళా!
ఇంద్రు-ఓసమంజసచిత్త మిమ్మిపు ♦ డొందినట్టి విపత్తులం
భాసురంబుగఁ దీర్చెద౯ బరి ♦ పాలనంబొగిజేసెద౯
బృహ-భాసురాంగియు తార నన్నెడ ♦ బాసిపోవుటచే ధర౯
నాసమానులలోనఁ గౌరవ నాశమయ్యెగదాగన౯.
ఇంద్రు-ఆసరోజభవుండు వ్రాసిన ♦ యట్టివ్రాత దొరంగునా

కాసుగామిము గన్నులంగనఁ ♦ గా వశంబె బుధోత్తమా!
బృహ-కండక్రొవ్వువహించి చంద్రుఁడు ♦ గండుమీరి మనోభ్రమన్
పుండరీకదళాక్షి తారను ♦ బొందుమీరఁగఁ జేకొనెన్
ఇంద్రు-చెండివేసెద నాశశాంకు గృ ♦ శింపఁ జేసెద ధీరతన్
గండుమీరి మహోగ్రకోపము ♦ గ్రమ్మఁ దారను దెచ్చెదన్
బృహ-కూళనై దొలి చేయుపాపము ♦ కూడివచ్చిన దక్కటా!
ఓలి నియ్యలనుండి యెవ్వరి ♦ నుద్ధరించెద నేనిటా!
ఇంద్రు-మేలు గీడు నొకానొకష్టు ని ♦ మేషమాత్రములోపలన్
గాలకర్మవశంబునన్మరి ♦ కంటగించునె వారినిన్.

హరిహరీ! యెంతపని. యెంతమోసము. ఎంతదుండగము.

బృహ- గీ॥ కారణంబేమొకోగాని ♦ తార యింత
దనుక నిటువంటి కార్యముల్ ♦ దలఁపదైన
గాకమానవు కాగల ♦ కార్యములిలఁ
గాలగతి నెట్టజాలిన ♦ ఘనులు గలరె?

ఇంద్రు-గురువరా! మీరిట్టి స్వల్పకార్యమునకు వ్యాకులపడఁదగదు. నేనిపు డొక దూతనుఁబంపి మీ నారీమణిని యిచ్చుటకి వచ్చునట్లు జేసెద. చింతపడకుము.

బృహ-నిర్జరేంద్రా! గోటనోపనికి గొడ్డలియేల? నీ యిష్టముగురీతిఁ జేయగడంగుము. నీవంటి శిష్యుఁడుగల్గ నాకిసుమంతయైన కొరంత రానేరదుగదా?

నార-(స్వ) ఈ స్వర్గంబునం దీపురందరు డొనర్చిన యజ్ఞసంతర్పణములందు గొంతుమట్టుకు పంచభక్ష్యాన్నములు తనివిదీర భుజించినను క్షుద్బాధదీరకున్నది. (యోచించి) దీనికంతగా యోచించవలసిన పనిలేదు. నేనిప్పుడే ప్రతిష్ఠానపట్టణంబునకే తెంచి యింద్రుడన్న వాక్యంబులెల్ల నాచంద్రునకుఁదెల్పి కలహమును బెంచి యందుచేఁ గడుపు నిండించుకొని కలహభోజనుఁ డను సార్థకనామమును నిల్పుకొని తృప్తిబొందెద. (ప్ర) గురువరా!

సురవరుని కరుణారసముజెందిన నీకేమికొరంత? ఇమ్మహాత్ముఁడు నీకోర్కె నెరవేర్చకపోడు. దేవేంద్రా!
గీ॥ సురసపరేణ్య నీవు ♦ గురునిపై నొక్కింత
కనికరంబుబూని ♦ కమలముఖిని
తెచ్చి సురగురునకు ♦ నిచ్చి సత్కీర్తిని
బొందు మిందుతోడఁ ♦ బోరియైన.

ఇంద్రు—నారదా! ఈ స్వల్పకార్యమునకై సంగరము సేయవలెనా? ముందు సేవకుని బంపి చంద్రుని యభిప్రాయంబెల్ల నెరింగి తదుపరి తగిన యత్నముజేసి సాధించెదను.

నార—మంచిది. యట్లనే గానిమ్ము.

ఇంద్రు—చిత్తము. అనుగ్రహముంచుడు.

నార—అంతయు దైవానుగ్రహమేగదా! శలవా? (నారదుఁడు నిష్క్రమించును.)

ఇంద్రు—(సేవకునిఁజూచి)
సీ॥ వినవోయి సేవకా! ♦ వేడుకదనరంగ
వినుపింతుఁ జెందొవ ♦ విందుపురము
జేరి, యాచందురు ♦ జేరి యిట్లను మీవు
చారు చరిత్ర యా ♦ చార్యసతిని
చేపట్టవలవదీ ♦ చెడుబుద్ధులేల నీ
పాపమునకు నొడి ♦ బట్టితీవు
నవలాలపై వ్యస ♦ నము గొప్పదనుమాట
నవివేకమానసు ♦ లనఁగ వినవె
గీ॥ మేము మీతలిదండ్రుల ♦ మేలిగాంచి
నీదుతప్పుల నెంచకుం ♦ డితిమి ముందు
జూచి యిగ్గురు శరణంబు ♦ జొచ్చి వేడ్క
జంచలాక్షిని యిచ్చుట ♦ మంచిబుద్ధి.

ఇట్లుగా నేజెప్పిపంపితినని చంద్రునకుఁ జెప్పి మన గురుసతిని

దోడ్కొనిరమ్ము.
శేవ- చిత్తము. పోయివచ్చెద. (నిష్క్రమించును.)
ఇంద్రు—గురువర్యా! గృహంబున కేగుదమురండు.
(అందరు నిష్క్రమింతురు, అవనిక జారును.)
(తృతీయరంగము- ఉద్యానవనము.)
(ప్రవేశము: తార చంద్రులు)
తార—(ఆశ్చర్యముతో)

విద్యున్మాలావృత్తము.

ఈ యుద్యానం ♦ బెంతో హృద్యం
బై యొప్పారెన్ ♦ సాళిం బ్రేమం
గాయం గాయం ♦ గా పైకంబుల్
బాయంజాలన్ ♦ బాతర్లాడన్.

చంద్రు— స్రగ్విణీవృత్తము.

భావినీరత్న మా ♦ భావజాత్మ ప్రియుం
డౌ వసంతుండు హర్షాంబుధిన్మగ్నతన్
తీవిదానుండఁగా ♦ డీకొనెన్ జూడఁగన్
భావమందారయం ♦ బాటిలెన్ హర్షమున్.

తార— క్రౌంచపదము.

ఈ వనవృక్షం ♦ బుల్వరుసన్నా
కిపుడతిహితవుగ ♦ నెరుకపడంగన్
భావమునందుం ♦ బాదుకొనంగన్
బలుముదమొదవగఁ ♦ బలుకుడి వేగన్.

చంద్రు— క్రౌంచపదము.

తీవిని కందోయి న్గ ♦ ను మీవున్
డిగబడకను మ ♦ ది నిలుకడనేర్తున్
గావరమొప్పన్ జైత్రుఁ ♦ డు కొల్వన్
గడకతో బలములు ♦ గదియగఁ దీర్చెన్.

తార— తోటకవృత్తము.

జాలము సేయక ♦ చక్కని శాఖా
జాలము వేరుగఁ ♦ జాటుచు జెప్పన్
గాలము బోయిన ♦ గాలుని రీతిన్
గ్రాలుచు మారుఁడు ♦ గాల్చెడి నన్నున్.

చంద్రు—సఖీ! అటులైన

ధ్రువకోకిలావృత్తము.

మరువకంబులు- చంపకంబులు ♦ మాతులుంగల వంగముల్
కురువకంబులు బొండుమల్లెలు ♦ కోలితాలతమాలముల్
మరియు మన్మథచందనంబులు ♦ మాధవాద్యవనీజముల్
సరససౌరభమై వెలింగె వ ♦ సంతకాలపు వేడుకల్.
గీ॥ పిన్నచివురులు దిను వన ♦ ప్రియములెల్ల
ఫలవితతిమెక్కు శుక శారి ♦ కలు మరెల్లఁ
బరగఁ బూదేనెలాను బం ♦ భరము లెల్ల
గాన మొగిసేయుచుండు ను ♦ ద్యానమందు.

మనోహారీ! యింక జాగొనరింపక నంతిపురంబునకుఁ బోవుదము రమ్ము.
తార—రండు పోదము. (నిష్క్రమింతురు.) [అవనిక జారును.]
(తృతీయ రంగము.)
చంద్రుని దర్బారు- (ప్రవేశము: తారాచంద్రులు)
చంద్రు—ప్రియా! సురాచార్యు డెంతపరితాపమొందుచుండెనో! పాపము. మోసగించితిమిగదా? సఖీ! చూచితివా? లోకము నం దెందరో కామాతురులై లజ్జవీడి 'బంధుమిత్రులాదిగాగల వారి విడనాడి విటులగూడి రచ్చలందు నగుబాట్ల పాలగుట.
తార—ఐననేమి? కానిమ్ము. (ప్రవేశం: శేవకుడు.)
శేవ—రాజా! యెవ్వరో యొక మునిశ్రేష్ఠుడువచ్చి హజారము గాచి యున్నాఁడు, ఏమి శలవు?

చంద్రు—తారా! ఆ వచ్చినవా రెవ్వరో? విమర్శింపవలయు గావున నీవు లోనకుం బొమ్ము. [తార నిష్క్రమించును.] (శేవకుని జూచి) శేవకా! వారి నిచ్చటికి వచ్చునట్లు జేయుము.

శేవ—చిత్తము. (శేవకుడు నిష్క్రమించును.)

(ప్రవేశము: నారదుడు.)

చంద్రు—(ఎదురుగాబోయి) మునిచంద్రమా! వందనములు.

నార—చంద్రా! జయమగుగాక.

చంద్రు—మునికులతిలకా!

కం॥ ఎచ్చోటికి వేంచేయుచు
నిచ్చటి కేతెంచినార ♦ లిప్పుడు మీరల్
విచ్చలవిడి యాకథనము
జెచ్చెర నిట దాయకను ♦ వచింపుడు వేడ్కన్.

నార—నేనిచ్చటికే వచ్చితిని.

చంద్రు—తాపసోత్తము లూరక రారని దలంచెద.

నార-చంద్రా! కం॥ గురుసతిని దెచ్చితీవని
గురుడడిగని స్వర్గమునకు ♦ గుందుచుజనియా
సురపతి కక్కథఁ దెల్పిన
సురవరుడాగ్రహము బూనె ♦ జుమినీపైనన్॥

ఇందుకొరకు నీయభిప్రాయ మెరుంగుటకై విచ్చేసితిని. ఏమనెదవు?

చంద్రు-(స్వ) కటకటా! నాదుష్ప్రవర్తన మిటువంటి మహనీయు లకుఁగూడ నెరుకబడెనుగదా? ఇసీ! పలువురిచే నిందింపఁబడినజన్మ మెత్తియేమి జేయను? దైవకృతముదప్పదు. (ప్ర) మునిచంద్రమా! తరువాత?

నార— గీ॥ అష్టదిక్పాలకులతోడ ♦ నమర నాథుఁ
డాగ్రహంబది నీతోడ ♦ ననియొసర్ప
దలఁచితరలెను గావున ♦ దమకకుండ
సంగరముసేయ నీకు మేల్ ♦ సంఘటిల్లు॥

చంద్రు-చిత్తమట్లనే యొనర్చెదనుగాని-

గీ॥ చూడనాకొక ప్రేముడి ♦ చుట్టమైన
లేడు నేనొంటిరిగను జే ♦ జేలబంట్ల
ప్రధనమందునఁబడఁగూల్చు ♦ పక్కియెట్లో?
దోచకున్నది దీనికి ♦ యోచనేమి?

నార-ఎవరైనను కార్యాలోచనము ముందే చేయవలయునుగాని పిమ్మట చింతించిన లాభమేమి గలదు, ఐనను

గీ॥ భయముజెందంగవలవదు ♦ బ్రహ్మయిడిన
గాండివముబూని సురలసం ♦ గరమునందు
భంగపరచి యశంబు ని ♦ ల్వంగజేయఁ
బూనితో మేలు చేకూరు ♦ పోశశాంక!॥

ఎట్లంటివేని

ఉ॥ ఏనమరావతిన్వెడలి ♦ యేగుతరిన్ భృగుగాంచియిక్కథన్
జానుగదెల్పినీకు డగు ♦ సంగరవీరుల దైత్యులం బ్రతి
పాన పురీవరంబునకు ♦ సైన్యముతో నరుదెంచునట్లు స
న్మానము జేసితిన్ సుర స ♦ మాజముతో జయమందుమీ వనిన్॥

సరసిజారీ! సురలవలన నరవీసమంతయైన భయమురానేరదు. కాలహరణంబగుచున్నది. నాకాజ్ఞనొసంగుము. బ్రహ్మలోకమున కేగవలయు.

చంద్రు-చిత్తము. మునీంద్రా! అనుగ్రహముంచుఁడు.

నార-చంద్రా! నీకు సంగరజయమగుగాక. నేబోయివచ్చెద.

చంద్రు-చిత్తము. (నారదుడు నిష్క్రమించును.)

[ప్రవేశము: సేవకుడు]

శేవ-నిశాపతీ! వందనములు.

చంద్రు-ఓరీ! నీవెవ్వండవు?

సేవ-నేనింద్రుని సేవకుడను.

చంద్రు-ఇందేలవచ్చితివి?

సేవ - ఇంద్రుని యాజ్ఞచేత.
చంద్రు - అయ్యింద్రుడెందుకొఱకు నిన్నుబంపెను ?
సేవ—　　　(అనుబంధము 28.)
చ॥ సరసిజవైరి మీకునొక సంగతిదెల్పెద !
చంద్రు -　　　నెద్దియొ జెప్పుమా ?
సేవ - సురపతి యగ్గురూత్తముని ♦ సుందరిదారను దెమ్మటంచుబం ♦ పిరి
చంద్రు -　　　నిను బంపిరా ?
సేవ -　　　నిజము ప్రేమముతో నిటు సేయ రేనియా
　　సురవరుఁడేగుదెంచి నిను సు ♦ క్కఁగఁ జేయుభుజాబలంబునఁ
　　చంద్రా ! యయ్యింద్రుఁడు గురుసతిని సమర్పించిశరణుఁ జొరుట
మేలని శలవిచ్చిరి. యందుల కఖిలసురవరులు హర్షించి నన్నిచ్చటికి
బంపియుండి). మీయభీష్టమెట్లో యట్లానతిండు.
చంద్రు - సుమంతా ! వింటివిగదా ? సేవకుని వాక్యంబులు.
సుమం - చిత్తము.
చంద్రు - సేవకా !

సీ॥ ఓహోహో యింద్రుడెంతో ♦ గృహస్థుండయ్యె
　　　నూహలేల నొకొ బ్రి ♦ త్యాపమందుఁ
గోడియై గడుతమి ♦ కోర్కెనహల్యను
　　　గూడుటకై కూతఁగూయ లేదె
కడమ దిక్పాలుర ♦ కథలేమెఱుంగుదు
　　　నిందుకొఱకు నయ్యు ♦ పేంద్రుడింద్రుఁ
డిందుధరుఁడు కమ ♦ లేక్షణుఁడమరులు
　　　మందలుమందలై ♦ మట్టుమీరి
గీ॥ ఇచ్చటికి వచ్చిరేని మా ♦ యించినోళ్ళు
చిందరగ వందరగ నేను ♦ జేతుగాని
సుందరాంగినియిప్పుడి ♦ చ్చుటయకల్ల
సంధికేనిక జొరనొల్ల ♦ జనుముమళ్ళి.

　　నేనిట్లంటినని నయ్యింద్రునకుఁ జెప్పుముపొమ్ము.
శేవ - చిత్తము. నామనవి నంగీకరింపుడు.
గీ॥ గురునిదారను బొందెడి ♦ కోర్కెమదికి
　　బుట్టుటయచూడగాఁ బిచ్చి పట్టిగాదె ?
　　కాక దగినట్టి వాఁడి ♦ నీకు తగద
　　టనిన, చెవినాటదేమంచి ♦ జనులకెల్ల.
చంద్రు - ఓరీ శేవకా !
గీ॥ పాతకుఁడటంచు జనులు చీ ♦ వాట్లుబెట్ట
　　సురగుకుండాగ్రహంబంది ♦ సొలయదిట్ట
　　సురవరుఁడు సంగరమున నా ♦ శిరముఁగొట్ట
　　నిచ్చకముబట్టి గురుసతి ♦ నిచ్చుటెట్లు॥
　　ఇట్లుగా జెప్పుము పొమ్ము. (సేవకుఁడు నిష్క్రమించును)
(తృతీయరంగము ఇంద్రుని యాస్థానము.)
[ప్రవేశము: ఇంద్రుఁడు, ఉపేంద్రుఁడు, దిక్పాలురు]
శేవ—(ప్రవేశించి) దేవేంద్రా ! వందనములు.
ఇంద్రు - శుభమగుగాక. నిన్నుబంపిన కార్యము సాఫల్యమొనర్చికొని
　　వచ్చితివా ?
శేవ—దేవా !
ఉ॥ ఏమని విన్నవింతు నమ ♦ రేశ్వరకన్నిను గానఁడయ్యెనా
　　తామరసారి ! సౌఖ్యముగ ♦ దారనుగూడి యథేచ్ఛఁబోయినే
　　దామనుమాట దెల్పఁగ మ ♦ దంబున మిమ్ము దృణీకరించెసం
　　గ్రామమునందు నాతని ని ♦ రాకృతి జేయఁగ నెంచుడీరికన్.
　　నిర్జరేంద్రా ! మీమాటనంగీకరించని తామరసారితో మోమా
టము బెట్టుకొనఁదగదు యుద్ధంబునకు సన్నద్ధులుగండు.
ఇంద్రు—(కోపముతో) ఓహోసురలారా ! సరసిజవైరి వచించిన
　　వాక్యంబులెల్ల నీ శేవకునినోట వింటిరిగదా ? వాఁడెంతకైనను
　　సాహసుఁడేయగు.

దేవ—అవును సందియమేమి ?

ఇంద్రు—సభాస్థారులారా !

సీ॥ తటిమితటిమి పాక ♦ దనుజుని శిరమును
దరిఁగినసంగతిఁ ♦ దానెరుఁగడో ?
తరిమి వృత్రుండను ♦ దైతేయుగర్వంబు
రణరంగమున బోరిఁ ♦ గొనుటెరుఁగడో ?
జంభాసురునిబట్టి ♦ సంభ్రమమతితోడ
దంభంబడంచు వి ♦ ధంబెరుఁగడో ?
గట్టిగా గట్ల పె ♦ క్కలనూడఁగొట్టిన
యట్టి పరాక్రమం ♦ బది యెరుఁగడో ?
గీ॥ ఇట్టి వీరుండ నగుచు న ♦ య్యిందుఁబట్టి
మట్టుబెట్టక తారను ♦ మగుడ దోడి
దెచ్చి, గురునకు నీక ని ♦ ద్రించనట్టి
మతము నాయదిగాకున్న ♦ మగతనంబె?

సురలారా! నేను సకలచరాచరంబులు గకవికఁజేయు ప్రక టితబలుఁడనై యుండి యగ్గురుద్రోహియగు సరసిజారిని యింత మాత్రమునకే విడువదలఁతునా ? మీరెల్లరు ముందు సమర గమనోన్ముఖులై చనుడు. నేనిదే వచ్చెద.

దిక్పా—చిత్తము. (దిక్పాలకులు నిష్క్రమింతురు.)

ఇంద్రు—ఉపేంద్రా! నావారణమును కొనివచ్చువట్లాజ్ఞాపింపుము.

ఉపే-శేవకా! దేవేంద్రుని నివారణమునుకొనిరమ్మని యాజ్ఞాపింపుము

శేవ—చిత్తము (శేవకుడు నిష్క్రమించి మరల ప్రవేశించి)

శేవ—దేవనాథా ! నిర్జరులెల్లరుసమరమునకరుగుచుండిరి. మావటీడు
దొరవారికరీంద్రమునుతోడి తెచ్చిద్వారముఁగాచియున్నవాడు.

ఇంద్రు—అటులైన నేనును వెంటనే వెడలుచుంటిని. ఉపేంద్రా! నేను
వచ్చువరకు నీవిస్వర్గమును పరిపాలనజేయుచుండుము.

ఉపే- చిత్తము. (అందరు నిష్క్రమింతురు.) [అవనిక జారును]

(పంచమరంగము. చంద్రుని యాస్థానము.)

(ప్రవేశము. చంద్రుఁడు, సేవకుడు.)

శేవ—దేవా! దేవేంద్రుండు బృందారకబృందంబు గూర్చుకొని సమ
రంబు సల్ప వచ్చియున్నాడు.

చంద్రు—దేవేంద్రుడు యుద్ధము సేయఁదలంచి వచ్చియుండెనా?

శేవ—చిత్తము.

చంద్రు—రానిమ్ము. వాని కండక్రొవ్వడంచెదను, సేవకా! మన
సైన్యంబులనెల్ల సమరసన్నిద్ధులగమ్మని యాజ్ఞాపింపుము.

శేవ—చిత్తము. నిదో పోయివచ్చెద. (అని నిష్క్రమించి, మరల
ప్రవేశించి) దేవా! మన సైన్యంబెల్ల సంగరంబునకు కాలు
ద్రవ్వు సమయంబున కొందరు రాక్షసులు మనకు సహాయులైరి.
తమ రథసారథియు, శస్త్రాస్త్రసమేతంబుగా రథమాయత్తపరచి
కొని సింహద్వారము గాచియున్నవాఁడు.

చంద్రు—మంచిది. నేనిపుడే బయనమై వచ్చెదను. (అందరు నిష్క్రమింతురు.) [అవనిక జారును.]

షష్ఠమరంగము. యుద్ధభూమి.

(ప్రవేశము: ఇంద్రుడు, బృహస్పతి.)

ఇంద్రు—(చూచి) గురువరా! చంద్రుడసురవిసరంబులఁగూర్చుకొని
వచ్చుచున్నాడు. ఈదైత్యేంద్రు లీతనికి సహాయముగావచ్చిన
కారణంబేలనో యోచించుడు.

బృహ—(యోచించి) రాక్షసులు. తమంతటతామేవచ్చినవారుగారు.

ఇంద్రు—ఎవ్వనిప్రేరేపణచే వచ్చియుండిరి ?

బృహ— సుగంధివృత్తము.
పోరుకూడి తిండిపోతు ♦ ప్రొద్దువోక శుక్రునిఁ
జేరి యీసవిస్తరంబు ♦ జెప్పినంత నాతఁడుఁ
వీరవర్యులైన దైత్య ♦ వీరులన్ముదంబునన్
బోరుగెల్వ బ్రొద్దుజోదు ♦ పొత్తుగోరి పంపెబో.

ఇంద్రా! శుక్రుని ప్రేరేపణచే జంద్రునకు సహాయంబుగా వృ
ష పర్వుండు మొదలగు దైత్యులు వచ్చినారు.

ఇంద్రు—మంచిది రానిమ్ము. వీరినెల్లరంబట్టిమట్టుబెట్టెద నీవ జూడుము

(తెరలో రాక్షసులు.)

చం॥ మనమునసుంతలజ్జ యను ♦ మానము బూనక యుద్ధభూమిక
య్యనిమిషులందరుం గొలువ ♦ నత్యధికుండ నటంచువచ్చితౌ
పనిగొనిజూడు నిన్నుసుర ♦ పంక్తిఁగలంచెద ముద్ధతింబెనం
గొన రణరంగమం దసుర ♦ కోటిని గెల్వగ నీకు శక్యమే?

ఇంద్రు—

ఉ॥ మాటలువేయునేల? క్షణ ♦ మాత్రములో మిమునెల్ల నామదిం
బాటిలునట్టి కోప దహ ♦ నంబున కర్పణజేసి లోకముల్
మేటియటంచు బేర్కొన న ♦ మేయగుణుండగు నగ్గురూత్తముం
బోటినివేగ దోడుకొని ♦ పోయి సమర్పణజేతు వేడుకన్.

రాక్ష-(తెరలో) కం॥ ఔరా! దేవకులాధమ
భీరుల కొందరిని జేర్చి ♦ పేర్చితికామ
ద్వీరభటుల దెగటార్చెడి
వీరుఁడవా? జూపునీదు ♦ విక్రమమెల్లన్॥

ఇంద్రు—కం॥ ఇదొవచ్చుచుంటి రణమునఁ
గదలకమాతోడఁ బోరఁ ♦ గలవిక్రిములం
మదమడగఁజేతు మీకు వ
రదుఁడుబితామహుఁడు ♦ నడ్డురాన్వీడమిమ్మున్.

(తెరలో పెద్దకలకల)

అక్కటా మమ్ముబట్టి పడగొట్టి దేవతలు నిర్భీతలయి పోవు
చుండిరి. చంద్రా దీనులమైన మమ్మురక్షించసత్వరంబుగారమ్మురమ్ము

[ప్రవేశము: చంద్రుఁడు రోషముతో]

చంద్రు-ఓరీదేవాధమా! నిలునిలు పారిపోకుము నీపీచమడంచెద.

ఇంద్రు—చంద్రా! ఎచ్చటికేగెదవు? నిలు నిలు.

చంద్రు—ఎచ్చటికా? ఇచ్చటికే వచ్చుచుంటిని.

ఇంద్రు—ఎందుకొరకు?

చంద్రు—నీపొట్టక్రొవ్వు మట్టుబెట్టుటకు.

ఇంద్రు—దుర్మతీ! ధర్మదూరుడవై బృహస్పతి దార యగు తారతో మారుకేళి దేలిన నిన్నీధారుణింగల సూరిజనులు దేరిజూడ ఘోరాజియందు నీపేరు మాపి నీరూపు నీరుజేసెద. జూడుము.

చంద్రు—క్రూరహృదయా! యీ గభీర భాషణంబులతో నేమి ప్రయోజనము. నీవు ఘోరాజియందు గదలక నిలిచితివేని నీబీరంబెల్ల నీటిపాలుజేసెద. నిక నాతో మార్కొని జయించి పొమ్ము.

ఇంద్రు—నీవననెంత. నీబలమననెంత. నిమిషమంతలో నంతకుని మందిరంబునకంపెద. (కోపంబుతో)

ఉ॥ ఒరి శశాంక నీభుజబలోన్నతి మాపెద సంగరస్థలిన్

చంద్రు— మేరయిదేరకారుల నిమే♦షములో బొలియింతుజూడరా

ఇంద్రు— శూరుడటంచు నం జగము♦స్తోత్రముసేయు టెరుంగవేర

చంద్రు— నీశూరత స్రుక్కజేతు నిదొ♦జూడర నాశరవారిధారలన్

ఇంద్రు— గీ॥ కావరమున గన్ను♦గానక మత్ప్రభా
వంబు దెలియలేక ♦ వదరెదవుర

చంద్రు— కండక్రొవ్వుబట్టి ♦ గౌతమపత్నిని
బొందితౌర! తుచ్ఛ♦ బుద్ధిబూని.

ఇంద్రు—కలుషమునకు భీతిల్లని మీబోంట్ల కెట్టికార్యంబులైన నలక్ష్యంబుగానే యుండు. ఐనను, నిన్ను బోరాటమందు బొరిగొని గురుసతిని త్వరితగతి దోడుకొనిపోదుముగాని యూరకపోదుమా? నిశాచరాధమా!

చంద్రు—శచీనాథా! యనాథా! నీవాడినది నిజమే. కొక్కొరకో యని చక్కగా గోడకూతగూసి దొంగవై యహల్యాంగనతో

ప్రసంగము జేయుచు సంగమము జేయుట యనుకొంటివి కా
బోలు. ఈ సంగరంబున నాదగుసాయకంబులచే నీచతురంగ
బలంబుల భంగపెట్టితి. నది గనుంగొనియైన పొంగుదొరంగి
నగరిం గనుగొనబోక నన్గదశి పోరి జయంబార్జించదలంచియె
వచ్చితివా? చోరా!

ఇంద్రు—నీచా! లోకపిశాచా! నీవిట్లమితముగా ప్రేలుటేల? నీచరా
చరంబు లదర నా నారాచంబులచే నీభుజబలపరాక్రమప్రకరం
బును స్రుక్కజేయకున్న నేను స్వర్గాధ్యక్షుండనా?

(ఇంద్ర, చంద్రులు యుద్ధము సేయుదురు.)

చంద్రు—ఇంద్రా! మధ్యందినమార్తాండుభాతి మండుచుండు శరకాం
డంబులు మెండుగా నచ్చుచుండె. వీటిందప్పించుకొనిపొమ్ము.

(ప్రవేశము: బ్రహ్మ.)

బ్రహ్మ—(తనలో)

కం॥ దీప్తాస్త్రాగ్ని ప్రళయము
ప్రాప్తంబై ప్రజ్వరిల్లెఁ బ్రచురముగా దా
రాప్తునకు నింద్రునకు సం
ప్రాప్తించిన కయ్యముడిపి ప్రమద మొనర్తున్.

ఇంద్రు—(చూచి) పితామహా! వందనములు.

బ్రహ్మ—దేవనాధా! శుభమగుగాక.

చంద్రు-పుండరీకాసనా కేల్మోగిడ్చెద.

బ్రహ్మ-శశాంకా! జయమగుగాక.

గీ॥ చంద్ర యింద్రుపైని ♦ చలమేల సురగురు
సతిని దోసమనక ♦ సమ్మతిగను
బట్టదగునె జరిగి ♦ నట్టిపనికి వోచ
నేల? దార నొసగు ♦ మీ గురునకు.

చంద్రు-పరమేష్ఠీ! యీసురవరులు నాకు గరములుగట్టిరేని సుర
గురుని విరిబోడిని దిరుగ నొసంగువాడను.

బ్రహ్మ- గీ॥ ఓయి చంద్ర రాజ ♦ సూయయాగంబు నీ
చేయునటుల జేతు ♦ జెన్నుమీర
నప్పుడప్పనంబు ♦ లమరులు నీకిత్తు
రిప్పు డీగురునకు ♦ నింతినొసగు.

చంద్రు-చిత్తము. అలాగే సమర్పించెదను. (సేవకుని జూచి) సేవకా!
యిచ్చటికా తారాసతిని కుమారునితో దోడ్కొనిరమ్ము.

(సేవకుడు నిష్క్రమించును.)

(ప్రవేశము: తార పుత్రునెత్తుకొని)

తార- లోకేశా! వందనములు.

బ్రహ్మ-కళ్యాణీ! కళ్యాణమగుగాక.

గీ॥ తార యీసుతుండు ♦ తారాపతికొ లేక
సురగురునకొ దెల్పు ♦ సుచిరముగ
రిత్త కలహమేల ♦ నిత్తరి బిత్తరి
సంశయింపదగదు ♦ జన్మవిధము॥

తార—(తనలో) ఆహా! బ్రహ్మదేవుఁడెంత నిర్దయాళుడు. నన్నిందరి
లో బట్టుకొని నిజము చెప్పుమని యడిగెగదా? సిగ్గు నోరెత్త
నీయకున్నది. నేనేమని దెల్పుదును. తగువారలెద్దియైనను ద
మకు దెలిసియు దెలియనివారివలె నడిగిరేని నిజముదెల్ప కుం
డుటమర్యాదగాదు. సురజ్యేష్ఠా!

(అనుబంధము 29)

సీ॥ అక్కటా నన్నిటు ల ♦ గడుసేయుట న్యాయ
మగుజుమీ నీ ♦ కిదేతగు విధాత
ప్రాకృతుల్ గారు స ♦ ర్వజ్ఞులు మీరలి
ట్లికసక్కెమాడిన ♦ నేమి జెపుదు
కోడెపాయపుదాని ♦ కీడుగానిముసలి
వాఁడికి చేడెగానేడు జేసి

తయ్యెయో దెల్పెద ♦ మనమదిలో దెంపు
సిగ్గుబొడముచుండె ♦ నగ్గలముగ

గీ॥ నిచటగలవారలికథ ♦ లెల్ల వినఁగఁ
గేలిసేయుదురైన ♦ నాకేలసిగ్గు ?
కాముకులకెల్ల జ్ఞానము ♦ గల్గకుండ
జేసితిరి సిగ్గువిడిచి మీరు ♦ చెప్పనేల ?

కమలాసనా ! యీసుకుమారుండు నన్నేలు కమలజారికి గల్గిన వాడని మీరెఱుంగరా ? నన్నిట్లు గేలిసేయదలంచి యడుగుచుంటిరి గాని (సిగ్గుచే తలవంచును.)

బ్రహ్మ—(సంతోషించి) తారా ! నీవు నిజమాడితివి. అందునకు చాల సంతసించితిని. నీకు శుభమగుగాక (చంద్రుని జూచి) సరసిజారీ ! యివ్విరిబోడిని యగ్గురునకు సమర్పించుము. ఈ బుధుఁడు నీకు గల్గినకతంబున నీతని జేకొనిపొమ్ము.

చంద్రు-చిత్తము (అని బుధునెత్తుకొని) కనకగర్భా ! శెలవొసంగుడు.

బ్రహ్మ-మంచిది పోయిరమ్ము. (చంద్రుడు నిష్క్రమించును.)
తారా ! యీగురునితో నీగృహంబునకేగి సకల సౌఖ్యము లనుభవింపుము.

తార-చిత్తము. పోయివచ్చెదను. అనుగ్రహించుము.

బ్రహ్మ—గురువరా ! మీవిరిబోడితో గలసి సుఖముగా భవనంబున కరుగుము. సందియమందకుము. సర్వమెరింగిన మీకు నేజెప్పఁ బనిలేదు. స్వీకరించి జనుడు.

బృహ-చిత్తము. అట్లనే పోయెదము. (యిద్దరు నిష్క్రమింతురు)

ఇంద్రు—శతధృతీ ! మాకు శెలవొసంగుము.

బ్రహ్మ—మీకు శుభమగుగాక. (అందరు నిష్క్రమింతురు.)
(అవనిక జారును.)

గద్య॥ ఇది గూడూరి కులాంబుధిజనిత బోధాయనసూత్ర
భారద్వాజసగోత్ర మల్లయాఖ్యపుత్ర వేంకటశివా
భిధ విరచితంబగు తారాచంద్ర విలాసము
పంచమాంకము
సంపూర్ణము.

ఫలస్తుతి.

సీ॥ కామాతురుండయి ♦ కమలారిగురుదారఁ
బొందిలోకులచేత ♦ నిందబడుట
గాక పాపముమూటఁ ♦ గట్టుకొనియెగాదె
గావున పరకాంతఁ ♦ గలియగోరఁ
దగదు పూరుషులిల ♦ దారాసతిని బ్రహ్మ
సురవరేణ్యుండాది సురలువినఁగ
నిజము జెప్పుమటన్న ♦ గజిబిజియైసిగ్గు
బొడమ సిరమువాంచి ♦ పొగిలిపిదప

తే॥ సత్యమాడుటచే బృహ ♦ స్పతియు దిరుగ
దారనింటికిగొనిపోయెఁ ♦ దరణులెల్ల
రిట్టినీచపు పని గోడి ♦ గట్టిరేని
గౌరవమడఁగు ! నరకంబు ! ♦ కారణంబు !

తారాచంద్రీయము

అనుబంధము.

బృహ- 1. జంఝూటి రాగం—ఆదితాళం.

గొంటుతనం బేలర ♦ గురువటంచు నెఱుఁగర
తుంటరి నీనికుల నఘ ♦ గంటజేతుఁజూడర ॥ గొం ॥
భయముభక్తి రెండువిడువ ♦ బాడియౌనె దుర్మతి
రయముగా నీమేనురక్త ♦ మయముగానొనరింతురా॥గొం॥
మాటిమాటికెదురుబల్కు ♦ మతము నెఱడుదెల్పరా
పాటిగాఁబలుగాకి దాడ ♦ పండ్లనూఁడగొడుదురా ॥గొం॥

అత్రి- 2. ధన్యాసిరాగం—ఆదితాళం.

మాతనయా మే ♦ మీతరిదెల్పెడి ♦ నీతులవినర బ్రి ♦ ఖ్యాతి మనంబున ॥ మా ॥

సౌమ్ములలోన ని ♦ జమ్మగ విద్యాధ ♦ నమ్ముతోసరి ది ♦ మ్మహి లేదుర ॥ మా ॥

గనబసిండికి జెఱ ♦ కునకు వాసన చిత్ర ♦ మునకు ప్రాణము పోల్కి ♦ మనకది వన్నెదెచ్చు ॥ మా ॥

శివితోడుతనీవా ♦ దేవాదిదేవుని సేవించురీతీ గురుని ♦ సేవించి విద్యగాంచు ॥ మా ॥

సేవ- 3. నాటకరంజి—ఆదితాళం.

వినుడిదెల్పెద ♦ నతి ♦ వేడ్కమీరఁగ ♦ అనిమిషాధిపుండు బంపె ♦ నయ్యారయముగా ॥ వి ॥

జన్నమొక్కటి సేయ ♦ నెన్నిబుద్ధిని ♦ నన్ను మిమ్ముదోడితె ♦ మ్మన్నవచ్చితి ॥ వి ॥

సరసమొప్పగ ♦ సుర ♦ వరునియాజ్ఞను ♦ గరిమ దొరగనట్టి మీరు ♦ త్వరగరండిక ॥ విను ॥

తార- 4. జంఝూటి—రూపకం.

ఇంటనొంటినుండజాల మీ ♦ వెంటనంటివచ్చెద ♦ గెంటరాని తనుకమునను ♦ కంటగించె నొచ్చెద ॥ ఇం ॥

గొంటుతనము బూని నాదు ♦ జంటబాయ సిద్ధమా ♦ తొంటి ప్రేమలెల్లను నడు ♦ గంటఁజేయ న్యాయమా ॥ ఇం ॥

మిమ్ముబాసిన క్షణమునకు నా ♦ మేనఁ బ్రాణములుండునే ♦ ముమ్మరమైనట్టి బలు మో ♦ హమ్మునా పైగ్రమ్మెనే ॥ ఇం ॥

పరిపరి విధములను జూడ ♦ బ్రహ్మదేవుడిప్పుడు ♦ స్థిరముగ నెడ బాపె మనలఁ ♦ గరుణారసహీనుఁడు ॥ ఇం ॥

బృహ- 5. నాటకరంజి—ఆదితాళం.

ఇంతీ! చింతించనేలనే ♦ మనయింటియందునే ♦ నిందుని నుంచెద ॥ నింతీ ॥

సురనాథుడాయఁజేరి ♦ భా ♦ సురవైభవమును ♦ జూచి వత్తు నిపు ॥ డింతీ ॥

జన్నమునందు నింద్రుఁడు వే ♦ డ్కన్నాకిడు మణుఁలన్నే దెచ్చెద॥

అరమరలేక మీదట యు ♦ క్కటి వేల్పు ముద్దు ♦ మరదిని బ్రోవవె ॥ యిం ॥

బృహ- 6. హిం॥ తోడిరాగం—జల్వా.

సెలవొసగి నన్బంపవే ♦ చెలియరో వేవేగమే ♦ బిలువగనంపె న ♦ వ్విబుధనాయకుఁడు ♦ నిలుచుట బాడియౌనె వో ♦ నీరదనీలవేణి ॥ సె॥

ముల్లోకములనుదాఁగడు ♦ చల్లని చూపు ల్వెద ♦ జల్లి ♦ బ్రోచు దేవ ♦ వల్లభునుల్లము ♦ పల్లవమందునుగ నే ♦ మెల్లగనటకేగగ॥ సె ॥

అతిధియభ్యాగతుల ♦ పూజ ♦ హితమతి ♦ నొనరించవే ♦ కుతుకముతో శిష్య ♦ తతిని బ్రోవుమతి ♦ వెతలిక జాలించవే ♦ నీమతి గ్నినే మరకవే ॥ సె ॥

కరకరిలేకమరి ♦ శ్రీ ♦ కాంతుని సరదీతరి ♦తరుణిరోసీయాజ్ఞ దాటఁగజాలని ♦ సరసుఁడు బహువెరవరి వాని♦మరువక వేనేర్వరి ॥సె॥

తార — 7. రాగం—ఆదితాళం

ముచ్చటలాడవదేర ♦ ప్రేమ ♦ ముప్పిరిగొనెగదచాల♦చంద్ర! ముచ్చట పచ్చవిల్తుడెద ♦ హెచ్చు బాణములఁ గ్రుచ్చసాగెనిదో జ్జుణ వలపుహెచ్చె గదర నీతోడు ♦ చంద్ర ॥ ము ॥

ఒంటిగ నబ్బితివార మోవి జంటితేనె లివిగోర ♦ పంటనొక్కనను ♦ తుంటరి మరుఁడను ♦ గంటిపోవుగద నేడు లే కుంటె బ్రాణములతోడు ♦ చంద్ర ॥ ము ॥

ఊరికేగె సురగురుఁడు యిపు డొప్పఁగ రాడా ఘనుఁడు♦తారుణ్యమిదివి ♦ ధాత్రుని దయమన ♦ పైరంజిలెఁ చెంతజేరు మదికోరిక నెల్లను దీరు చంద్ర ॥ము॥

మోహ — 8. రాగం జుల్వ.

శిరమునంటుచుండె శశికి ♦ చెలువుమెరయుఁగా ♦ కరము సంపంగితైలమునను కరముల బంగరుగాజులు కంకణములు ఘలుఘల్లన॥శిర

నలుగుబెట్టుచున్నది ♦ చిరునగవుమోముతో ♦ నలరుకమ్మలు మృదుకపోల ములపై తళ తళయను కాం తుల దళ్కుల నొలుకుచుండ ॥ నలు ॥

వీకను బన్నీటనునభి ♦ షేకమొనరిచి ♦యేకతముగ నెరికురుల దడి నెల్లనొత్తిమెల్లనార్చి చల్లగఁజిక్కెల్ల దీర్చి ॥వీకను॥

తిరమగు గస్తూరిదెచ్చి ♦ తిలకముదిద్ది ♦ వరభూషణములను బెట్టి యరమరవిడి విరిజాజులు విరులశిగకు♦సరిదిజుట్టి ॥తిరమగు॥

సొగసుగుల్కునట్టిపనులు ♦ సుదతిజేసెను ♦జగదీశ్వరుఁడై నధవళ సరసిజలోచను మరదికి సరభసముగ సరసంబుగ ॥శిర॥

తార — 9. రాగం జుల్వ.

కందుకక్రీడను ♦ పొందుమీరనాడను మనము॥కం॥

క్రందుగన రామంబున ♦ కందముగాను ♦ డెందము లానంద

మంద ♦ తొందరగాజని॥ (బంతులాడుచున్నారు.)

రాసకేళులాడెద ♦ రాజా! నిన్ను గూడెదనిక ॥రా॥

భాసురముగ నీతోనిట ♦ గాసంతైన ♦ ఈసరినే ♦ సరసంబును వీసర బోనీకను మరి ॥రా॥ (రాసక్రీడ లాడుదురు)

నేశుజోడువాయక ♦ నెమ్మినుందు నాయక ॥నే॥

ప్రోడతనము వెలయఁగనులఁ ♦ జూడుమీడుగ ♦ గూఢమణి యాటఁ ని ♦ గూఢముగా నాడెదభళీ॥నే॥ (పిల్లియాటనాడవలెను)

విరివి నామొరలనువిను ♦ మరయులోక త్రయమును ♦ పరగ బ్రోచుచుండెడి శ్రీ ♦ హరి దయచేత ♦ సురగురుఁడా సురపతికడ ♦ కరిగెఁగదా ♦ సరభసముగ ॥ విరి ॥

చంద్రు — రాగం—ఆది.

వనము సౌందర్యము ♦ వర్ణించనేరము ♦ ఘన సౌరభము ♦ గల్గి ♦ విలసిల్లె నుప ॥వన॥

సకలకాలముల ♦ వికసించు బూవుల ♦ ప్రకటితమగుఫల భరితమైనది బళా ॥ నను ॥

శుకపికాలాపము ♦ చూడ వినచోద్యము చకితమెరుంగని వ♦సంతుని మహిమముప ॥వన॥

తార — 11. దర్బారురాగము—అట.

నమ్మితిరానామే♦నమ్మితిరానీకు కమ్మవిల్తునికేళి గలయరసామి॥

మానర వగలిక ♦ నానరమోవి నీ ♦ దానరనీపద ♦ మానర బోవ్రిర ॥ న ॥

రారాపాన్పుకు ♦ రాపులింకేలర ♦ మేరానేనీ సా ♦ మ్మేరా యేలర ॥న॥

యేలర చలమిక ♦ జాలురయేచుట ♦ బేలనురా న ♦ న్నీడుట తగదుర ॥న॥

తార — 12. కేదార రాగం—అటతాళం.

సరసిజారి! సరసముమీరి ♦ విరివిలుతుగ్రిడల బెనంగుము

డుకలరఁగ నేఁడునాతో ॥

చంద్రు- సరసిజాక్షి! పరపురుషుఁజేరి ♦ విరహవేదన కోర్వలేనని విర్ర వీగెడు వెఱ్ఱిరీతుగ॥

తార- గురుఁడుమున్ను ♦ గొప్పగనిన్ను ♦ కరము ప్రియునిగ నెన్ను మని యన గాను నీవది ♦ వినగలేదె॥

చంద్రు-హరిహరీ యే ♦ మందు గురుండు ♦ సరసమతి నిల్లెంచి యనె నా సంతసంబుగ సంశయించక॥

తార- 13. హిం॥ తోడి—చాపు తాళం.

చాలుపోచాలునీతు ♦ లేల దెల్పెదవుర ॥చాలు॥

ఏలర చలమేలర న ♦ న్నేలరతి దేలర ♦ బలె ॥చా॥

సురుచిరంబుగ గన్న సుతయని యనక ♦ నిరతము వాణిని గూడడె నీపితామహుఁడుగాడె॥ మును పరాశరముని యో ♦ జనగంధిని గలయఁ గను చేరముజేసి వెలి బె ♦ ట్టినవారలు గలరెధర॥చాలు॥

కులము లోపల వన్నె ♦ కొలది తరిగెనా ? అల మేనరిక చుట్టరికం బా విశ్వామిత్రునకు॥చా॥

ఇంద్రుఁడొప్పుగ న హల్య నేలినాడనుకొని ♦ సాంద్రముగా సురలువాని ♦ స్వారాజ్యమేల నీరైరె ॥ చాలు ॥

అరమరలేలమరి విరి పానుపుజేరి తరి మరుమురమున స రాసరి గరకరినన్ను బెనఁగుమిక ॥ చాలు ॥

తార- ఫీలు—ఆట.

వలపునిలుపఁగఁజాల ♦ నలుకలేమిటికి నా ♦ తళుకు చెక్కుల ముద్దులిడుకోర సామి ॥వలపు॥

మొలకనవ్వులముద్దు గులుకుచు నాతోడ ♦ బలుకవదేలర ? పగతురాలనుగాను ॥వలపు॥

నిలువదు నామది ♦ నీతులింకేలర ? అలనీబావబృందఁ ♦ గలసి సుఖింపడె ॥వలపు॥

ఫర త్రివిష్టపముల బాలించు హరిమఱది ♦ కరుణనేమరి యింత కనరు జూపెదవేర ॥వలపు॥

తార- 15. బేహాగ్—ఆది.

మారా నీబారికోర్వలేరా శ్రీకు మారానారీమణులనేచ న్యాయమటర ♦ శ్రీకుమారా ♦ శరణు శరణనివేడితిర నాపై గరుణచేశరపరం ♦ పరలఁబరపకు శ్రీకు మారా॥

నీసాయకములకునోడి పాక శాసనుకోడిమకూతఁ గూసెదర॥శ్రీకు॥

ఆమాయదారి దైవమ్ము కూడ నీమాయచేత నన్నేమిసేయునో ॥శ్రీకుమారా॥

చంద్రు- 16. హిం॥కాఫీ—ఆది.

తలుపుదీయవె తార ♦ తడవేల గుణనిధార ॥త॥

తలుపుదీసినను దయజూచి బ్రోవకున్న ♦ నిలిచి మాటాడజాలనే నిముషమైననే ॥తలుపు॥

తార- తలుపుదీయనుపోర ♦ తడవీడ జేయకుర ॥తలుపు॥

తలుపుదీసినను నే ♦ నిలుజొరనిచ్చిన ♦ అవికులవేణులందరు హాస్యమాడుదురు॥

చంద్రు-ఈలాగు రిత్తగాఁ గాలముగడపిన ♦ నేలాగు దాళగలను యికమీదనేను ॥తలుపు॥

తార- చాలుచాలుర నీ ♦ సరసము దెలసెనిట్టి ♦ యాలోచన లింకేలర యాడిక లేపదరా ॥తలపు॥

చంద్రు— అక్కటా నీవేనఁటా జిక్కులువెట్టిన నెక్కటివాడనౌదునే పెక్కులేలనే॥

తార- చక్కగానీవిటు ♦ లెక్కుడుగావెకసక్కెములాడగూడునే నక్కరగలనే తలుపుదీసితిగదరా తగలరాకురా॥

చంద్రు- 17. హిం॥ తోడి—జుల్వారాగం.

తాళగజాలగదే వో తలిరుబోడినీకు దండముబెట్టెద॥తా

నీలవేణిరో నీ వీలానేరములఁ ♦ జాలనెన్ననేరి ♦ పాలౌదునక్కటా ॥తా॥

జీవము నిలువదు ॥తా॥

జాలమేలనే నీమేలైన మోవిని ♦ గ్రోలనిచ్చినా ♦ కోరికలీడేర్చు ॥తా

ధీరతతో హెచ్చరా హెచ్చరిగనిల్చి వి♦స్తారమా మరునితో భో
రవశమె మరి॥తా॥

బృహ- 18. హిందూ॥ తోడి—ఆదితాళం.

ఓసీ! సాహసీ ♦ నను ♦ మోసబుచ్చితివ హోసీ ॥ ఓ ॥

వాసవాది సుర వర్యులలో నా వాసివన్నె పరిహాసమా
యెనిక ॥నో॥

నాతీ! దుర్మతీ నీ నీతి వినయములు నిజమని నమ్మితి ॥ ఓసీ

పాతకి! క్షితిపై ధాత నినుఁగులట జాతిజేసెనా పాతకినేర్పరి ॥యో

బోటి! నీసాటియగు బోటులెల్లఁబతి మాటదాటుదురె? ॥బోటీ॥

ధాటిగ శ్రీహరి తప్పెటింగి మీ లాటి బోటులను ♦ తాటయొ
లువడే ॥ యోసీ ॥

చంద్రు- ఆనందభైరవిరాగం—చాపుతాళం.

ఎనలేనితరి ముద్దుగుమ్మా పటి కనునార్చిన పసిడిబొమ్మ ॥యె॥

ఘనముగ మరుకేళినేలు దానికనుగవదమ్ములఁగనుగొన్న జాలునె॥

సరసిజాక్షి పుష్పశరము మంచి ♦ సరసమా ! తొలుకారు
మెరుము దిరముగ దుమ్మెద చయము పోల్కిఁ దెరలు తెగబారెడు
కురుల సముదయము ॥ నెన ॥

పలుకు పలుకుకు తేనెలొల్కు వహవ్వా కులుకొక కోటి
వరాలు రాజిల్కు అల మాయదారి దైవముకు కరుణగలుగునో గలు
గదో కఠినచిత్తునకు నెనలేని॥

చంద్రు- 20 బారువ—ఆది.

పున్నమచందురుబోలెడి నెమ్మోము కన్నులనే జూచుటెన్నడో॥

క్రన్ననానఖాగ్రముల తోడఁ దానిచన్నులపైనాటు టెన్నడో॥

మధురసంబు లొల్కు సుదతి కెమ్మోవిని ముదముతో
నేనానుటెన్నడో ॥

పదపడి వక్షము వక్షము నందున ♦ గదిసి కౌగిట జేర్చు ♦ టెన్నడో వా
పనివడి చౌశీతి ♦ బంధనములతోడ ♦ ఘనరకులను దేల్చు ♦ టెన్నడో ॥

దనరగ నాపాలి ♦ దైవము మమ్మల గనుఁగొను ♦ తెలి
యింకెన్నడో॥

చంద్రు— 21 హిం॥ తోడి—ఆది.

ఎటులోర్తునేయిక ♦ కుటిలకుంతలినే ♦ మటుమాయదారి దైవ
మిటు సేయుటెఱుఁగ ॥ మె ॥

చెఱకువిలుకాడు ♦ చుఱచుఱలాడు ♦ చిఱుతపయ్యెదనేడు చిఱు
తగండ్లయ్యె జూడు ॥ మె ॥

ఆరూఢిగా మాయ ♦ దారి దేవునియుల్ల ♦ మేరీతిగలదో మళ్ళీ
నెల్లకోరిక లొల్లో నెటు॥

చంద్రు— 22. ఫీలు—ఆది.

చెల్లెలిపట్టి వెయ్యుల్లముజల్లుమన ♦ ఫుల్లాంభోజా ♦ స్త్రంబుల నెద నేసెదు॥

మామనటంచు వే ♦ మాకుదలంచక యేమిరా యిపుడునా ♦
తో మార్కొనియెదు॥

అదను గనుంగొని యెదురిక లేదని ♦ యదరిపడెదుమది ♦ బెద
రును దిగవిడి॥

తార— 23. కాఫీ—జుల్వ.

కొమ్మా యేమిసేతునే ♦ ముద్దుగుమ్మా యేమిసేతునే ॥కొ॥

కమ్మవిల్తుడు బా♦ణమ్ములురమ్మున ♦ ముమ్మరమ్ముగను ♦ గ్రమ్మెను
గ్రమ్మగ ॥కొ॥

కోయిలలు గుమి ♦ గూడిగూడిమరి ♦ కోయనికూతలఁగూయ
సాగగనో ॥కొ॥

తుమ్మెదలు తల ♦ దిమ్మని యనఁగానమ్మ జేయుచుండె ♦ దొ
మ్మిగానిట మూగి ॥కొ॥

ఇమ్మహిపాల్ జేయ ♦ నెమ్మినవ్విధిదయ నెమ్మదిజూడ ♦ దూ
మ్మయ్యె నయ్యారె ॥ కొ ॥

తార— 24. ఫీలు—ఆట.

కాంతామణివినవే ♦ సంతోషమతిని ♦ సుంత్రైనదాచక సూచన జేసెద ॥౧॥

చిత్తజాకారుఁడు♦జేరినపాన్పుననొత్తిగిలనియీ♦యొడలిక నేలనే॥౨॥

రమణునితోఁగూడి ♦ రతికేళిదేలని రమణిరో యీపరు♦వమగు ప్రాయిమదేల ॥ ౩ ॥

భూరిగనామాయ ♦ దారిదైవమునకు కారుణ్యముఃరాని కారణమేమొకొ । ౪ ॥

చంద్రు— 25. ఫీలు—ఆది.

చేరరావే ♦ శృంగారవతితార ననుచేర

మారునిబారికి ♦ యోరువలేనే ॥ననుజేర॥

బారసాచి తమి ♦ దీరగనాకిట గారవముగ బిగి♦ కౌగిలిచ్చుటకు విరహంబను తాప ♦ జ్వరమున దగిలితి నిరవుగానీయధరా ♦ మృత మను మందిడ ॥ జేర ॥

పరిపరివిధములఁ ♦ బరితపించెనే మది♦కరుణ యుంచవె ము♦ప్పరి గొనెగా భ్రమ॥

26 అనుబంధము.

కొమ్మానమ్మితిగదె సుమ్మా ♦ న్యాయమ్మా విడ॥కొ ॥

సమ్మతిగ రొమ్మునందు రొమ్మునుంచి గ్రుమ్మిదయచే ॥కొ॥

ఇమ్ముగ గపురవిడెమ్ము నాకునిష్టమ్మటంటిబో సుమ్మా యిటు రమ్మా దోషమ్మా ♦ నెమ్మోము ముద్దులిడుకొమ్మా ♦ నెమ్మోమునందు ప్రాణమ్ములుండవిక ॥ గొమ్మా ॥

బృహ— 27. రాగం—ఆది.

మోసమాయెనోయివాసవా ♦ యింతలోనెంతో ॥మో॥

ఈసరిఁబొసఁగిన నావెత ♦ లేమని తెలియబల్కుదు ॥మో॥

భాసురాంగితార నన్నెడ ♦ బాసిపోయినందులకు నాసరివారలీ ధరలో ♦ గాసుగా గన్నులగనరె ॥ మో॥

కండకొవ్వుబట్టి మెండు ♦ గండుమీఱి చంద్రుఁడు నా యండ

తె.సా.౨॥ వా.గ్రం-౭ 5641

జాక్షి తారను తన దండ జేర్చుకొనియుండె ॥మో॥

తిరముగ నీలోకమందుఁ ♦ బరిభవమయ్యె నీబ్రతుకు బరమేశ్వరుని కరుణారస ♦ మిరవుగా నెట్లుండునోగద ॥మో॥

శేవ— 28. నాటకరంజి। జుల్వ.

సరసిజారి నిన్నుజేరి ♦ చక్కఁగ నిట్లనుమనె హరి ॥స॥

గురుశతియాతారను మిము ♦ గొని రమ్మనిపంచను మరి ।స।

ఆపద్ధతి జేయవేని ♦ నీపట్టణమునకాతఁడు చేపట్టసమూనివచ్చు నీపుట్టిముంచి హెచ్చు । స ।

మోమాటములేదుసుమీ ♦ నామాటల నాలించుమి కామినిపై భ్రమమానుమి ♦ గ్రక్కున బోదమురమ్మి ॥సర॥

తార— 29. హిం। తోడి—ఆది.

అకటానన్నిటు ♦ ల గడుసేయ న్యాయ ♦ మగునానీకుతగునా ప్రకటితమతివి స ♦ ర్వజ్ఞుఁడవైన నీ ♦ వెకసెక్కమాడిన నేమని దెల్పుదు ॥న॥

కోడెప్రాయపుదాని కీడుగానిముసలి ♦ వాడికిసతినిగా నేడుజేసి యింకా ॥ న ॥

తెలుపుదుననమది ♦ దెంపుసిగ్గుగల్గె ♦ దెలుపక దీరదీ ♦కలవారి లోపలఁనక్కటా న ♦ న్నిటు లగడుసేయ న్యాయమగునా నీకుతగునా ॥న॥

సంపూర్ణము.

పురూరవ.

ఇదిముద్దులొల్కు పద్యగద్యములతోను పార్సి కర్నాటక మట్లననుసరించినపాటలతోను మనోహరమగు శైలిలోరచియించిననాటకము ఇందు పురూరవునిసత్యము జయప్రదపాతివ్రత్యము. సత్యవంతధర్మశీలుర ధైర్యము. వర్ణనాతీతము. నవకోటినారాయణసెట్టి చరితము మిగులదుఃఖమునుగల్గించును. ఇది 16పానుల గ్లేజుపేపరుమీఁదరాయల్ సైజున ముద్రించినారము వెల కాపి రు 1—4—0.

Acc. No.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	12	మాకోసగు	మాకొసగు
1	27	తాద్యుడా	తాధ్యుడా
4	6	నింపెంద	నింపొంద
4	9	సత్కీ	సత్కీర్తి
4	19	కలితోక్వ	కవితోజ్వ
4	19	నిధిజయగు	నిధియగు
4	22	వధిల్ల	వర్ధిల్ల
	30	జారబడి	జొరబడి

ఇవి మొదటి నాల్గు పేజీలలోని గల లోపములు. దయతో చదువరులు దిద్దుకొన ప్రార్థించెద.

1	9	సకలకాళా	సకలకళా
2	13	మల్లయ	మల్లయ్య
5	9	గొంటి	గొంటు
	12	జొరాకాట	జొకాట
8	17	పురంవిరా	పురందరా
9	16	స్కంద్రే	స్కందే
10	2	మృత్యజీవు	మృతజీవు
	8	నమ్మదగిన	నమ్మదగని
12	11	గొంటెతనము	గొంటుతనము
14	20	సంపదలం	సంపదదలం
15	25	జల్ల	జల్లి
16	19	మోహామునన్నిట్లి	మోహామునన్నిట్లు
	26	దలపుచుండు	దలపుచుందు
20	3	గద్దయ	గద్దియ
	4	చున్నద	చున్నది
23	20	ఉద్యానవనము	ఉద్యానము
24	18	కేశరము	కేసరము
	20	నిష్వనమునెంతో	నివ్వనములెంతో
25	4	వచోరరచనం	వచోరచనం
	8	బోవుదమా	బోదుమా
28	10	నిజుమ్మ	నిజమ్మ
29	1	మన్నముక్	మన్ననముక్
	4	మనవిని	మనవివిని
	6	వింతయే	వితయే

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
32	7	గౌతమి	గౌతమ
	26	రత్నంబు	రతంబు
33	16	వలపులునిలుప	వలపునిలుప
34	21	జొనా	జొగా
35	1	నేనిమి	నేనేమి
38	8	రొందర	తొందరగా
39	2	దలిన	దగిలిన
	6	రేనిపొందు	లేనిపొందు
		పొగల	తొగల
	17	లన్బి	లన్ని
	25	ఠోర	కఠోర
42	20	రొటునుండ	రొటులనుండ
46	4	నేనే	నేను
48	19	వల	వల
	21	నీను	నీరు
49	14	జొశీతి	జొసీతి
50	10	మనుసూర్యో	మనుజ్ఞానసూర్యోదయం
51	15	తిమ్మ	టిమ్మ
		తేట	తేటి
	20	చిగురె	చిగురు
53	13	భ్రమోన్మోద	భ్రమోన్మాద
	15	నమ్మదిని	నమ్మిమదిని
	18	పురుషు	స్త్రీ పురుషులు
57	1	తారాపతి	తారాసతి
64	14	క్రూరులుబుద్ధి	క్రూరబుద్ధి
	15	కోత్కమా	కోత్తమా
	16	రోసరిల్లి	డోసరిల్ల
65	8	వినమింక	వినుమింక
67	3	సురసవరేణ్య	సురవరేణ్య
71	15	పాన	స్థాన
72	5	నెద్దిరొజెప్పు	నెద్దొజెప్పు
	12	బంపియుండు	బంపియుండిరి
	16	ఓహోహో	ఓహోహో
73	24	సన్నిద్ధులు	సన్నదులు

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
74	21	నివారణ	వారణ
75	24	పోరుకూడి	పోరుకూటి
76	15	పేర్చితికా	పేర్చితివా
79	12	సుచిరముగ	సురుచిరముగ
80	6	సిగ్గువిడిచి	సిగ్గువిడి
82	4	నిఘల	నిక్కుల
	12	సరిది	సరిగలది
83	26	మతిగ్ని	మతినగ్ని
84	16	కమ్ములు	కమ్మలు
86	1	డుకలర	వేడుకలర
	3	వీగడు	వీగెదు
	1)	సేలరతి	సేలరతతి
		మేనరిక	మేనక
89	2	రకుల	రతుల
	11	లోల్లో	లోల్ల

నాటకములు.

సంపూర్ణరామాయణము	కో॥ న॥	రు	1—4—0.
సంపూర్ణమహాభారతం			1—4—0.
సంపూర్ణ ఉత్తర రామాయణం			1—0—0.
సతీతులసీ			1—0—0.
ద్రౌపది వస్త్రాపహరణం			1—0—0.
భగవద్గీత పద్యకావ్యము	తా॥ ల॥		1—0—0.
సుందరాకాండ			1—0—0
చింతామణి	రా॥ నా॥		1—0—0.
కాంతామతి	గూ॥ కో॥		0—12—0
హరిశ్చంద్ర	బ॥ ల॥		1—0—0
సత్రాజితీయము			0—14—0.

వలయువారు.—

ఆలపాటి రాజారావు,
బుక్ సెల్లర్,
తెనాలి. (గుంటూరుజిల్లా.)
అని వ్రాయవలెను.

5671

5671

END OF
TITLE